ఆదివారం
13•10•2019
కరీంనగర్
• వెల. రూ. 8
• సంపుటి 9 • సంచిక 108
• పేజీలు : 14 + 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE







# బస్సులన్నీ నడపాలి

## మూడురోజుల్లో వందశాతం నడిచితీరాలి

అవసరమైన సిబ్బందిని వెంటనే నియమించాలి • సెల్ఫ్ డిస్మిస్ అయినవారిని తిరిగి తీసుకునే ప్రసక్తేలేదు

యూనియన్ నేతలవల్లే కార్మికుల ఉద్యోగాలు పోయాయి • విధులకు హాజరైనవారికి సెప్టెంబర్ నెల జీతం

ప్రతిపక్షాలు గోతికాడి నక్కలు • రాజకీయమే వారి ప్రయోజనం • డిపోలవద్ద అరాచకంచేస్తే కఠినచర్యలే

ఆర్టీసీ సమ్మె పరిస్థితిపై సమీక్షలో సీఎం కేసీఆర్ • బస్టాండుల వద్ద భారీబందోబస్తు ఏర్పాటుచేయాలని డీజీపీకి ఆదేశం

విద్యార్థుల సౌకర్యం కోసం 19 వరకు సెలవుల పొడిగింపు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

మూడు రోజుల్లో వందకు వందశాతం ఆర్టీసీ బస్సులు నడిచితీరాలని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లుచేయాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అధికారులను ఆదేశించారు. చట్టవిరుద్ధంగా జరుగుతున్న సమ్మెను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ గుర్తించదని, సమ్మె చేస్తున్నవారితో చర్చలు కూడా జరుపదని స్పష్టంచేశారు. తమంతట తాముగా అనధికారికంగా విధులకు గైర్హాజరైనవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకొనే ప్రసక్తేలేదని ప్రకటించారు. సమ్మెలో పాల్గొనకుండా విధులు నిర్వర్తిస్తున్నవారికి సెప్టెంబర్ నెల జీతాలు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. 50% ఆర్టీసీ సొంత బస్సులు నడిపించడానికి అవసరమైన సిబ్బందిని వెంటనే నియమించాలని, 30% బస్సులను అద్దె ప్రాతిపదికన నడిపించాలన్నారు. 20% ప్రైవేటు బస్సులకు స్టేజ్ క్యారేజీలుగా రూట్ పర్మిట్లు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బస్సులు వందశాతం పునరుద్ధరించటానికి మరికొన్ని రోజులు పట్టే అవకాశం ఉండటంతో విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు దసరా సెలవులను ఈ నెల 19 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ సమ్మెవల్ల ఉత్పన్నమైన పరిస్థితులపై సీఎం కేసీఆర్ శనివారం ప్రగతిభవన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం ఆదేశాలు, సూచనలు.. ఆయన మాటల్లోనే..

**సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలి**

'ఆర్టీసీలో వందకు వందశాతం బస్సులను పునరుద్ధరించాలి. ఇందుకోసం అవసరమైన సిబ్బందిని వెంటనే తీసుకోవాలి. రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్లు, రిటైర్డ్ పోలీస్ డ్రైవర్లను ఉపయోగించుకోవాలి. బస్సులు, భారీ వాహనాలు నడిపిన అనుభవం కలిగినవారిని పనిలోకి తీసుకోవాలి. అధికారులు రేయింబవళ్లు పనిచేసి, మూడురోజుల్లో వందకు వందశాతం బస్సులు నడిచేలా చూడాలి. ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించిన ప్రకారం ఆర్టీసీలో 50% (5,200) సంస్థ సొంత బస్సులు నడుపాలి. 30% (3,100) అద్దె బస్సులు

మిగతా 2వ పేజీలో



ఆర్టీసీ సమ్మె పరిస్థితులపై శనివారం ప్రగతిభవన్‌లో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

# గల్ఫ్‌నుంచి తిరిగొచ్చేయండి

మన దగ్గరే ఉపాధి లభిస్తుంది

గల్ఫ్‌లోని తెలంగాణవాసులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు

త్వరలో గల్ఫ్‌కు పయనం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పొట్టకూటికోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన తెలంగాణ బిడ్డలు రాష్ట్రానికి తిరిగి వచ్చేయాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు శనివారం పిలుపునిచ్చారు. తెలంగాణ బిడ్డలతో మాట్లాడటానికి త్వరలోనే తాను గల్ఫ్ దేశాలకు వెళ్లనున్నట్లు తెలిపారు. కుటుంబాలను పోషించుకోవడానికి గల్ఫ్ దేశాలకు వెళ్లినవారు వివిధ పనులు చేసుకొంటూ ఇబ్బందులు పడుతున్నారని.. తెలంగాణ రాష్ట్రంలోనే వారు చేసుకొనేందుకు

మిగతా 2వ పేజీలో

# హైదరాబాద్‌లో నేషనల్ డిజైన్ సెంటర్



శనివారం హెచ్‌ఐసీసీలో వరల్డ్ డిజైన్ అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఏర్పాటుచేస్తాం

అంతర్జాతీయస్థాయి సేవలందించేలా తీర్చిదిద్దుతాం

వరల్డ్ డిజైన్ అసెంబ్లీ సదస్సులో మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దేశంలోనే తొలి జాతీయ డిజైన్ సెంటర్(ఎన్డీసీ)ను హైదరాబాద్‌లో ఏర్పాటుచేసేందుకు కృషి చేస్తున్నామని, దీనికోసం కేంద్రంతో కలిసి పనిచేస్తున్నామని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. శనివారం హెచ్‌ఐసీసీలో వరల్డ్ డిజైన్ అసెంబ్లీకి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. దేశీయ, అంతర్జాతీయసంస్థలకు సేవలను అందించేలా హైదరాబాద్‌లో

మిగతా 3వ పేజీలో








తమిళనాడు కోవలంలోని తాజ్ ఫిషర్‌మెన్ కోవ్ హోటల్‌లో భారత్, చైనా ప్రధానులు మోదీ, జిన్‌పింగ్

# వాణిజ్యానికి కొత్త వ్యవస్థ

- భారత్–చైనా మధ్య వ్యాపార భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యం
- చైనాలోని వివిధ రంగాల్లోకి భారత పెట్టుబడులు
- సరిహద్దు విభేదాల పరిష్కారానికి చొరవ 5
- మోదీ–జిన్‌పింగ్ శిఖరాగ్ర సమావేశంలో కీలక నిర్ణయాలు

# కొత్తగా 31 గురుకులాలు

కసరత్తు ప్రారంభించిన పాఠశాల విద్యాశాఖ

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన అధికారులు 2

**చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.)**

| | | | |
|---|---|---|---|
| ఫారం ధర | 80.00 | రిటైల్ లైవ్ | 102.00 |
| డ్రెస్డ్ | 148.00 | స్కిన్‌లెస్ | 168.00 |

**గుడ్ల ధరలు (వందకు) (రూ.)**

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 411.00 | రంగారెడ్డి | 411.00 |
| మెదక్ | 411.00 | కరీంనగర్ | 414.00 |
| వరంగల్ | 414.00 | చిల్లర ధర | 4.70 |






epaper.ntnews.com

## పసుపులేటి మృతి పట్ల సీఎం కేసీఆర్ సంతాపం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ప్రముఖ కవి, నాటక ప్రయోక్త, సినీ విమర్శకుడు పసుపులేటి పూర్ణచందర్‌రావు మృతిపట్ల ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సంతాపం వ్యక్తంచేశారు. కవిగా, సినిమా, నాటక, సాంస్కృతిక విమర్శకుడిగా సాహితీరంగానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని సీఎం పేర్కొన్నారు. పసుపులేటి కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## 19 వరకు విద్యాసంస్థలకు సెలవులు

ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని అన్నిరకాల విద్యాసంస్థలకు దసరా సెలవులను ప్రభుత్వం పొడిగించింది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ జూనియర్ కాలేజీలు, డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, లా, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ కాలేజీలతోపాటు యూనివర్సిటీ కళాశాలలకు ఈ నెల 19 వరకు సెలవులను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు రెండో శనివారాల్లో తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. మెడికల్ కాలేజీలకు సెలవులు వర్తించవని ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి జారీచేసిన ఉత్తర్వుల్లో స్పష్టంచేశారు. ప్రభుత్వం పొడిగించిన సెలవురోజుల్లో తరగతులు నిర్వహించవద్దని, ఉత్తర్వులు ఉల్లంఘించే కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇంటర్ బోర్డు కార్యదర్శి సయ్యద్ ఒమర్ జలీల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## త్వరలో మరో 31 గురుకులాలు

- కసరత్తు ప్రారంభించిన పాఠశాల విద్యాశాఖ
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన అధికారులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో తెలంగాణ గురుకుల విద్యాసంస్థల సొసైటీ (టీఆర్‌ఈఐఎస్) ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాలయాలు ప్రగతిపథంలో దూసుకుపోతున్నాయి. వీటిలో ఉత్తమ ఫలితాలు నమోదవుతుండటంతో విద్యార్థుల నుంచి డిమాండ్ పెరుగుతున్నది. ఈ క్రమంలో కొత్తగా 31 గురుకుల విద్యాలయాలను ఏర్పాటుచేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకొన్నట్టు సమాచారం. అందుకు ఆ శాఖ అధికారులు ఇప్పటికే కసరత్తును ప్రారంభించారు. 2019-20 విద్యా సంవత్సరానికి రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ అంశాన్ని ప్రస్తావించారు. నాణ్యమైన విద్యావిధానం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రోజురోజుకు తెలంగాణ గురుకుల విద్యాలయాలకు ఆదరణ పెరుగుతున్నది. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి వస్తున్న విజ్ఞప్తులు, గురుకులాల్లో ప్రవేశాల కోసం వస్తున్న దరఖాస్తులను దృష్టిలో పెట్టుకుని విద్యాశాఖ ఈ మేరకు ప్రతిపాదనలు తయారుచేసినట్టు తెలిసింది. కొత్త విద్యాలయాల ఏర్పాటు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ టీ విజయ్‌కుమార్ తెలిపారు. నాణ్యమైన విద్యకు చిరునామాకు గురుకులాలు నిలుస్తుండటంతో ఈ నిర్ణయం అనివార్యమైందని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న గురుకుల విద్యాలయాల్లోని పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో గురుకులాలు 98.57 శాతం ఉత్తీర్ణతతో మిగతా విద్యాసంస్థల కంటే ముందంజలో ఉన్నాయి. 20 గురుకులాల్లో 100 శాతం ఫలితాలు సాధించారు. గురుకుల జూనియర్ కాలేజీల్లో చదివినవారిలో తొమ్మిది మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. ఐఐటీ-జేఈఈ, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికోసం ప్రత్యేక శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్నారు.



# బస్సులన్నీ నడపాలి

మొదటిపేజీ తరువాయి...

నడుపాలి. ఇందులో ఇప్పటికే 21% ఉన్నాయి. మరో 9% బస్సులకోసం వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలి. 20% (2,100) ప్రైవేటు బస్సులకు స్టేజ్ క్యారేజీలుగా రూట్ పర్మిషన్లు ఇవ్వాలి. దీనికోసం అవసరమైన కసరత్తు చేయాలి.

### యూనియన్ నాయకుల వల్లే ఉద్యోగాలు పోయాయి

యూనియన్ నాయకుల పిచ్చి మాటలు నమ్మి.. కార్మికులు అనధికారికంగా గైర్హాజరై తమంతట తామే ఉద్యోగాలు వదులుకున్నారు. అంతేతప్ప ఎవరినీ ఎవరూ డిస్మిస్ చేయలేదు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సూపర్‌వైజర్లను కూడా సమ్మెలోకి లాగారు. యూనియన్ నాయకులు అత్యంత బాధ్యతారహితంగా వ్యవహరించి 48వేల మంది ఉద్యోగాలు పోయేలాచేశారు. విధులకు హాజరుకానివారిని తిరిగి తీసుకొనే అవకాశమే లేదు. వారితో చర్చలు జరిపే ప్రసక్తే లేదు. ఆ ప్రశ్నే ఉత్పన్నం కాదు. పండుగ సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేసి, ఆర్టీసీని నష్టపరిచిన కార్మికులను క్షమించేది లేదు. వారు చేస్తున్నది సమ్మె కానేకాదు. అది చట్టవిరుద్ధమైన.. ప్రజలకు అసౌకర్యం కల్పించే చర్య మాత్రమే. ఈ విషయంలో ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుంది. విధులకు హాజరైన ఉద్యోగులు, కార్మికుల సెప్టెంబర్ నెల జీతం వెంటనే విడుదల చేస్తాం.

### ప్రతిపక్షాలు గోతికాడి నక్కలు

అర్థరహిత డిమాండ్లతో, చట్టవిరుద్ధంగా కార్మికులు చేస్తున్న సమ్మెకు రాష్ట్రంలో కొన్ని రాజకీయపక్షాలు మద్దతు ఇవ్వటం అనైతికం. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, న్యాయసమ్మతం కాని కోర్కెలతో సమ్మెచేసేవారికి మద్దతిచ్చే రాజకీయపక్షాలకు ప్రజల మద్దతులేదు. అసలు రాష్ట్రంలో సరైన ప్రతిపక్షమే లేదు. రాష్ట్రంలో పరిస్థితి నాదాన్ దుష్మన్ అనేవిధంగా ఉన్నది. రాజకీయ ప్రయోజనం కోసం గోతికాడి నక్కల్లా ఎదురుచూస్తున్నాయి. వారి ఆశ ఫలించదు. సమ్మెకు మద్దతు ఇస్తున్న పార్టీలకు ప్రజల నుంచి ఛీత్కారం తప్పదు. గతంలో అనేక విషయాల్లో తప్పుడు వైఖరి అవలంబించడం వల్లే వారు ప్రజల మద్దతు కోల్పోయారు. ఆర్టీసీ విషయంలో కూడా అలాగే జరుగుతుంది. ఇక్కడ ఆర్టీసీ కార్మికులు కోరుతున్న డిమాండ్లలో వేటిని కూడా ఆయా రాజకీయపార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలుచేయడం లేదు. ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారు.



ఆర్టీసీ సమ్మెపై శనివారం ప్రగతిభవన్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే బాల్క సుమన్, అధికారులు సునీల్‌శర్మ, నర్సింగ్‌రావు, సందీప్‌కుమార్ సుల్తానియా తదితరులు

### అరాచకాలను సహించం

'ఉద్యమాన్ని మరింత ఉధృతంచేస్తామని యూనియన్లుగా చెప్పుకునేవారు ప్రకటిస్తున్నారు. ఉధృతంచేసినా, పిల్లిమొగ్గలువేసినా ప్రభుత్వం చలించదు. బెదిరింపులకు భయపడదు. బస్సులు నడిపి, ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంది. బస్సులను ఆపి, బస్టాండ్లు, బస్‌డిపోల వద్ద అరాచకం చేద్దామని చూస్తే సహించేది లేదు. గూండాగిరీ నడువదు. ఇప్పటివరకు ప్రభుత్వం కాస్త ఉదాసీనంగా ఉన్నది. ఇకపై కఠినంగా వ్యవహరిస్తుంది. బస్టాండ్లు, బస్‌డిపోల వద్ద ఎవరు బస్సులను ఆపినా, విధ్వంసం సృష్టించినా కఠినచర్యలు తీసుకుంటుంది.'

### కేంద్రం విధానాలకు విరుద్ధంగా స్థానిక బీజేపీ మాటలు

బీజేపీ నాయకులు ఇక్కడ బాగా మాట్లాడుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. ఇండియన్ రైల్వేస్‌ను ప్రైవేటీకరిస్తున్నది. ఎయిర్‌లైన్స్‌ను ప్రైవేటీకరించింది. చివరికి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను కూడా ప్రైవేటీకరించింది. వివిధ ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడులు ఉపసంహరించుకోవడం ద్వారా నిధులు సమకూర్చుకుంటామని కేంద్రం బడ్జెట్‌లోనే చెప్పింది. అక్కడ వారి ప్రభుత్వం ఇలా చేస్తుంటే, ఇక్కడి ఆ పార్టీ నాయకులు మాత్రం అందుకు విరుద్ధంగా మాట్లాడుతున్నారు.

### 19 వరకు దసరా సెలవులు

మూడు నాలుగురోజుల్లోనే వందకు వంద శాతం ఆర్టీసీ బస్సులు నడుస్తాయి. అప్పటివరకు విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల సెలవులను ఈ నెల 19 వరకు పొడిగిస్తున్నాం. సిలబస్ నష్టపోకుండా భవిష్యత్తులో రెండో శనివారం విద్యాసంస్థలు నడుపాలి. అవసరమైతే ఇతర సెలవులు తగ్గించుకోవాలి. 21 నుంచి అన్ని బస్సులు అందుబాటులోకి వస్తాయి. బస్‌పాస్ విషయంలో ఒక్క విద్యార్థి కూడా బాధపడొద్దు. బస్‌పాసులున్న విద్యార్థులు యథావిధిగా తమ విద్యాసంస్థలకు వెళ్లవచ్చు.

### బస్టాండుల వద్ద భారీ బందోబస్తు

సమీక్ష సమావేశం నుంచే ముఖ్యమంత్రి కేసీఆర్ డీజీపీ మహేందర్‌రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. 'ప్రతి ఆర్టీసీ డిపో, బస్టాండ్ల వద్ద పోలీసు బందోబస్తును పెంచండి. అన్నిచోట్ల సీసీ కెమెరాలు పెట్టండి. మహిళా పోలీసులను కూడా బందోబస్తు కోసం వినియోగించండి. నిఘా పోలీసులనూ ఉపయోగించండి. ప్రజలను ఇబ్బందులకు గురిచేసేవారిని, బస్సులను ఆపేవారిని, ఇతర చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడేవారిని గుర్తించి, కేసులు పెట్టి, కోర్టుకు పంపాలి. ఉద్యమంపేరిట విధ్వంసం చేస్తే ఉపేక్షించాల్సిన అవసరం లేదు.' అని చెప్పారు. ఈ సమీక్షాసమావేశంలో మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే బాల్క సుమన్, సీనియర్ అధికారులు సునీల్‌శర్మ, నర్సింగ్‌రావు, సందీప్ సుల్తానియా, రవాణాశాఖ జాయింట్ కమిషనర్లు పాండురంగనాయక్, సీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## దుష్ప్రచారం తగదు

- సమస్యల పరిష్కారానికే సీఎం కేసీఆర్‌ను కలిశాం
- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ స్పష్టీకరణ



ఉద్యోగుల జేఏసీ నేతలు రవీందర్‌రెడ్డి, మమత

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ, టీఎన్జీవో, టీజీవో సంఘాలపై కొంతమంది ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ వీ మమత ఆవేదన వ్యక్తంచేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసమే సీఎం కేసీఆర్‌ను కలిశామని స్పష్టంచేశారు. ఏదైనా సమస్య పరిష్కారం కోసం ముఖ్యమంత్రిని కలిస్తే ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టినట్టు ఎలా అవుతుందని వారు ప్రశ్నించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు కూడా ఏదో ఒక రూపంలో సీఎంతో జరిగే చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జేఏసీ తరఫున ఒక ప్రకటన విడుదల చేశారు. గత ఏడాది ఉద్యోగుల జేఏసీతో నిర్వహించిన సమావేశంలో, గత అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన హామీలను అమలుచేయాలని సీఎం కేసీఆర్‌ను కలిసి కోరామని వారు తెలిపారు. కొన్ని సంఘాలు, వాటి రాజకీయ పార్టీల నేతలు ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ, టీఎన్జీవో, టీజీవో ప్రతిష్ఠను దెబ్బతీయాలని కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల పేరిట సోషల్‌మీడియాలో ఇష్టారీతిన కామెంట్లు పెడుతున్నారని మండిపడ్డారు. ఉద్యోగులు, టీచర్లు, కార్మికుల మధ్య అగాధాన్ని సృష్టించేలా వ్యాఖ్యలు చేయడం సమంజసంకాదని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఇచ్చిన తర్వాతే ఆర్టీసీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వంలో పీఆర్సీ ఇచ్చారని, అందరికంటే ఎక్కువగా ఆర్టీసీ ఉద్యోగులకు 44 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారని గుర్తుచేశారు.

### బెదిరింపులకు పాల్పడితే నష్టమే

ఇక ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలకు.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఎలాంటి సంబంధంలేదని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ మమత స్పష్టంచేశారు. అయినప్పటికీ తోటి కార్మికులుగా రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా సకలజనుల సమ్మెలో పనిచేశామని, అదే స్ఫూర్తితో ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కావాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఆర్టీసీని ప్రజలకు సేవలందించే ఒక రవాణా సంస్థగా పరిగణిస్తున్నామని, అందుకే ప్రభుత్వంతో జరిగే చర్చల్లో ఉద్యోగుల సమస్యలతోపాటు ఆర్టీసీ సమస్యలపై కూడా చర్చిస్తామని ప్రకటించారు. ఉద్యమంలో ఉద్యోగసంఘాల మద్దతు కోరడంలో తప్పులేదని కానీ, బెదిరింపులకు పాల్పడితే అది నష్టపరుస్తుందని హెచ్చరించారు. టీఎన్జీవో, టీజీవోల పట్ల కొన్ని సంఘాలు అవలంబిస్తున్న వైఖరినే.. ఆయా సంఘాల పట్ల తామూ అవలంబిస్తామని స్పష్టంచేశారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆరేండ్లుగా అనేక సమస్యలను పరిష్కరించిందని, ఈ విషయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, ఆందోళన చెందవద్దని రవీందర్‌రెడ్డి, మమత భరోసా ఇచ్చారు.

# ఆర్టీసీని విలీనం చేస్తామనలేదు

- సీఎం కేసీఆర్ హయాంలోనే మంచిరోజులు
- ప్రతిపక్షాలది బాధ్యతారాహిత్యం
- రవాణా మంత్రి పువ్వాడ ఫైర్
- 44% ఫిట్‌మెంట్ ఘనత సీఎందే
- నీచరాజకీయాలతో కార్మికులను రెచ్చగొడుతున్న విపక్షాలు
- విరుచుకుపడ్డ మంత్రులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు హయాంలోనే ఆర్టీసీ కార్మికులకు మంచిరోజులు వచ్చాయని.. కార్మికులకు 44% ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత సీఎందేనని మంత్రులు పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతలు నీచరాజకీయాలకు పాల్పడుతున్నారని, కార్మికులను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకొంటున్నారని విరుచుకుపడ్డారు. శనివారం రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తోపాటు మంత్రులు మహమూద్‌అలీ, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్ వేర్వేరుగా నిర్వహించిన మీడియా సమావేశాల్లో ఆర్టీసీ సమ్మె వ్యవహారంలో విపక్షాలు వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఎండగట్టారు. ఖైరతాబాద్‌లోని ట్రాన్స్‌పోర్ట్‌భవన్‌లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేస్తామని టీఆర్‌ఎస్ ఎప్పుడూ చెప్పలేదని స్పష్టంచేశారు. పండుగపూట ప్రజలకు అసౌకర్యం కలిగించాలనే ఉద్దేశంతోనే కార్మికసంఘాల నేతలు సమ్మెకు దిగారని తెలిపారు. అయినప్పటికీ ఏ ఒక్కరికీ రవాణా ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేయడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె చట్టవిరుద్ధమని, సంప్రదింపులు జరుగుతుండగానే.. చర్చల నుంచి కార్మిక సంఘాల నాయకులు వెళ్లిపోయారని గుర్తుచేశారు. సమ్మె విషయంలో ప్రభుత్వ విధానాన్ని నాలుగో తేదీనాడే స్పష్టంచేశామని పేర్కొన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా కార్మిక సంఘాలు వ్యవహరిస్తున్నాయని, టికెటింగ్ ఉద్యోగులను కూడా సమ్మెకు తీసుకెళ్లారని చెప్పారు. విభజన సమయంలో రాష్ట్రంలో 71 లక్షల వాహనాలు ఉండేవని, ఇప్పుడు 1.20 కోట్లు అయ్యాయని, రవాణా కోసం ప్రజలు వినియోగించే వాహనాలు పెరిగాయని.. వాటికి తగ్గట్టుగా ఆర్టీసీ మారాల్సి ఉన్నదని అభిప్రాయపడ్డారు. సమ్మె నేపథ్యంలో రోజుకు సగటున 7,358 వాహనాలను నడుపుతున్నామని తెలిపారు. తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్లతో నడుస్తున్న ఆర్టీసీ సర్వీసులతోపాటు వివిధ ప్రైవేట్ వాహనాల్లో అధిక చార్జీలు వసూలుచేస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రతిడిపోలో ఆర్‌ఎం కింద పోలీస్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. త్వరలోనే టికెట్లు ఇస్తామని, బస్సుల్లో అన్ని పాస్‌లు చెల్లుబాటు అయ్యేలా ఆదేశాలిచ్చామని పేర్కొన్నారు. కార్మిక సంఘాలను అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని.. ప్రజలకు ఇబ్బందులను కల్పించే చర్యలను విపక్షాలు సమర్థిస్తున్నాయని మండిపడ్డారు. గతంలో అసంబద్ధమైన ఆరోపణలు చేసినందుకు ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధిచెప్పారని ఎద్దేవాచేశారు. రవాణాశాఖ మంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలో రూ.13 కోట్ల అప్పుల్లో ఉన్న ఆర్టీసీని రూ.14 కోట్ల లాభాల్లోకి తీసుకొచ్చారని, స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువగా ఆర్టీసీ కార్మికులను చూసుకొన్నారని తెలిపారు. 44 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడమే కాకుండా గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.3,303 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారని వివరించారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ఆర్టీసీ ఆస్తుల విలువ రూ.4,416 కోట్లని, విపక్షాలు రూ.లక్ష కోట్లని చెప్పటం సరికాదన్నారు. ఆర్టీసీని ప్రైవేటీకరిస్తున్నారని బీజేపీ మాట్లాడటం హాస్యాస్పదమని, ఘనచరిత్ర ఉన్న రైల్వేను ప్రైవేటీకరణ చేస్తున్న చరిత్ర బీజేపీకి ఉన్నదని పేర్కొన్నారు. సమ్మె నేపథ్యంలో పాఠశాలలు ప్రారంభమైతే స్కూలు బస్సులను ప్రజారవాణాకోసం తీసుకోబోమని ఆర్టీసీ ఎండీ సునీల్‌శర్మ తెలిపారు. ఆర్టీసీలో చాలా బస్సులున్నాయని, వాటిని నడిపించేందుకు అన్నివిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నామని పేర్కొన్నారు.



ట్రాన్స్‌పోర్ట్‌భవన్‌లో మాట్లాడుతున్న రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్. చిత్రంలో ఆర్టీసీ ఎండీ సునీల్ శర్మ, రవాణాశాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా





శనివారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్‌అలీ. చిత్రంలో ఎమ్మెల్సీలు శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎస్ ప్రభాకర్ ఉన్నారు.

### ఆర్టీసీని ఆదుకొన్న ఘనత సీఎం కేసీఆర్‌దే

హోంమంత్రి మహమూద్ అలీ

ఆర్టీసీ ఉద్యోగులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా 44 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని హోంమంత్రి మహమూద్‌అలీ అన్నారు. శనివారం తెలంగాణభవన్‌లో మండలి విప్ ఎమ్మెస్ ప్రభాకర్, ఎమ్మెల్సీ ఎం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. ఆర్టీసీని ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకున్నదని చెప్పారు. దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా సమ్మె చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ప్రతిపక్షపార్టీలు ప్రతిఅంశాన్ని రాజకీయంచేయాలని చూస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. సంస్కరణలతో ఆర్టీసీకి మంచి చేయాలనే సీఎం ప్రయత్నిస్తున్నారని.. ప్రతిపక్షాల రాజకీయాలను ఆర్టీసీ కార్మికులు, ప్రజలు అర్థంచేసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

### ముహూర్తం



సూర్యోదయం: 6.09 గంటలకు



సూర్యాస్తమయం: 5.52 గంటలకు

వికారినామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం, పూర్ణిమ అర్ధరాత్రి తర్వాత 2.37 వరకు, తదుపరి పాడ్యమి, నక్షత్రం: ఉత్తరాభాద్ర ఉదయం 7.52 వరకు, తదుపరి రేవతి, అమృతఘడియలు: లేవు, రాహుకాలం: సాయంత్రం 4.24 నుంచి 5.52 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 4.18 నుంచి 5.05 వరకు, వర్జ్యం: రాత్రి 9.06 నుంచి 10.51 వరకు.

## గల్ఫ్‌నుంచి తిరిగొచ్చేయండి

మొదటిపేజీ తరువాయి...

పనులున్నందున తిరిగి రావాలని కోరారు. 'ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుంచి ప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి పనులు వెతుక్కొంటూ.. గల్ఫ్ దేశాలకు పోయారు. అక్కడ దొరికిన పనిచేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. ఇంతాచేస్తే వారికి దొరికే జీతం కూడా తక్కువే. తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి గతంలో లాగా లేదు. ఇక్కడే చేసుకోవడానికి చాలా పని ఉన్నది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో అనేక నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇక్కడ పనికి మనుషులు దొరుకక వేరే ప్రాంతాల నుంచి రప్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ బిడ్డలు పనికోసం వేరేచోటుకు వెళ్తే.. తెలంగాణలో పనికోసం వేరే ప్రాంతాల నుంచి వస్తున్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలి. ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు వెళ్లేవారిని వెనుకకు రప్పించాలని ప్రభుత్వం భావిస్తున్నది. వారికి న్యాక్‌లో తగిన శిక్షణ ఇస్తాం. రియల్ ఎస్టేట్ వ్యాపారులతోనూ, బిల్డర్లతోనూ సంప్రదించి నిర్మాణ రంగంలో పని కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే విషయాన్ని గల్ఫ్‌లో ఉన్న తెలంగాణ బిడ్డలకు స్వయంగా చెప్పడానికి నేనే అక్కడికి వెళ్తాను' అని సీఎం కేసీఆర్ ప్రకటించారు.

### కేరళకు అధికారుల బృందం

ఎన్నారై విధానం అధ్యయనం చేయడంకోసం ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, సీఎంవో ముఖ్య కార్యదర్శి నర్సింగ్‌రావు, జీఏడీ ముఖ్య కార్యదర్శి అధర్‌సిన్హాతో కూడిన బృందం ఆదివారం కేరళలో పర్యటించనున్నది. గల్ఫ్ దేశాల్లో పనికి పోయిన వారు ఎక్కువగా నివసించే ప్రాంతాలకు చెందిన ఎమ్మెల్యేలతో త్వరలోనే సీఎం సమావేశం కానున్నారు.

### లోకం పోకడ





సార్, మీతో ఒక్క సెల్ఫీ తీసుకొని ఫేస్‌బుక్‌లో మీకు ట్యాగ్ చేస్తా.. ఎన్ని లైకులు వస్తాయో చూద్దాం!

### విపక్షనేతలు రెచ్చగొడుతున్నారు

కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే కార్మికులు, ఉద్యోగుల శ్రేయస్సుకోసం సీఎం కేసీఆర్ అనేక చర్యలు చేపట్టారని కార్మికశాఖ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి చెప్పారు. శనివారం మేడ్చల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్మికులను విపక్ష నేతలు రెచ్చగొట్టి సమ్మెచేయిస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని కార్మికులు సమ్మెకు దిగి, పోషించే సంస్థను నష్టాల్లోకి తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. అన్నివర్గాల శ్రేయస్సే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని.. సమస్యను పరిష్కరించేవరకు ప్రజలు సహకరించాలని కోరారు.

### మీ పాలిత రాష్ట్రాల్లో విలీనం చేయండి: మంత్రి తలసాని



ఆర్టీసీపై కాంగ్రెస్, బీజేపీ ద్వంద విధానాలతో వ్యవహరిస్తున్నాయని, దమ్ముంటే ఆ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేయాలని మత్స్య,పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సవాల్ విసిరారు. కేంద్రంలో, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒకరకంగా వ్యవహరిస్తూ.. తెలంగాణలో అందుకు విరుద్ధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. శనివారం టీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం రైల్వేను, ఎయిరిండియాను ప్రైవేటుపరంచేయడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ఆర్టీసీని ప్రైవేటీకరిస్తే, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని రద్దుచేసిందని గుర్తుచేశారు. సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ప్రైవేటీకరిస్తామనలేదు: మంత్రి సత్యవతి రాథోడ్



**మఠంపల్లి:** ఆర్టీసీ కార్మికులు ఇబ్బంది పడకూడదని సీఎం కేసీఆర్ అన్ని చర్యలు తీసుకొంటున్నారని గిరిజన, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. ఆర్టీసీని ప్రైవేటుపరంచేస్తామని సీఎం ఎన్నడూ అనలేదన్నారు. శనివారం సూర్యాపేటజిల్లా మఠంపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆర్టీసీకి ఏటా రూ.1500 కోట్ల మేర నష్టం తీసుకొస్తున్న వారు.. ఇవాళ సమ్మెచేస్తున్న నాయకులేనని మండిపడ్డారు. ఆర్టీసీ నడుపుతున్న బస్సులకు ప్రతి కిలోమీటర్‌కు రూ.12.75 నష్టం వస్తుంటే కిరాయి బస్సులకు కిలోమీటర్‌కు 75 పైసల నష్టం వస్తున్నదని చెప్పారు. కార్మిక సంఘాల నాయకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం సమ్మె చేస్తున్నారని మంత్రి రాథోడ్ విమర్శించారు.

### ప్రతిపక్షాలవి నీచ రాజకీయాలు

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



ఆర్టీసీ సమ్మెపై ప్రతిపక్షాలు నీచరాజకీయాలు చేస్తున్నాయని రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆర్టీసీలో సంస్కరణలు తీసుకొవచ్చి మంచి చేసేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయాలు తీసుకుంటున్నారని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఆర్టీసీ నష్టాల్లో ఉన్న ఈ పరిస్థితుల్లో కార్మికులు గొంతెమ్మ కోరికలతో సమ్మె చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీలు కార్మికులను రెచ్చగొట్టి నష్టం చేస్తున్నాయని విమర్శించారు.

### లాసెట్ కౌన్సెలింగ్ ఒకరోజు పొడిగింపు

ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** లాసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్‌ను ఒకరోజు పొడిగించినట్టు ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13తో (ఆదివారం) కౌన్సెలింగ్ పూర్తికావాల్సి ఉండ గా.. ఈ నెల 14వరకు పొడిగిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ, వరంగల్‌లోని కాకతీయ వర్సిటీల్లో కౌన్సెలింగ్ కొనసాగుతున్నది.

epaper.ntnews.com

# కథ..సముద్రపు అల

## సమాజ రుగ్మతలు కథల్లో ప్రతిఫలించాలి: ప్రముఖ నవలారచయిత అంపశయ్య నవీన్

## ముల్కనూరు గ్రంథాలయ అభివృద్ధికి కృషి: రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు

- ఘనంగా ముల్కనూరు ప్రజా గ్రంథాలయం, నమస్తే తెలంగాణ కథల పోటీల బహుమతుల ప్రదానోత్సవం



ప్రథమ బహుమతి పొందిన కథకుడు పెద్దింటి అశోక్‌మార్‌ను సన్మానిస్తున్న రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, 'నమస్తే తెలంగాణ' ఎడిటర్ కట్టా శేఖర్‌రెడ్డి, సాహితీవేత్త అంపశయ్య నవీన్. చిత్రంలో ముల్కనూరు గ్రంథాలయ నిర్వాహకుడు వేముల శ్రీనివాసులు, ఎమ్మెల్యే ఒడితెల సతీశ్‌కుమార్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, మాజీ వీసీ కే సీతారామారావు, వరంగల్ అర్బన్ జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, ఎంపీపీ అనిత, సర్పంచ్ కొమురయ్య, జెడ్పీటీసీ వంగ రవి, నమస్తే తెలంగాణ ఫీచర్స్ ఎడిటర్ నగేశ్ బీరెడ్డి తదితరులు ఉన్నారు.

**వరంగల్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** నవల సముద్రమైతే.. కథ సముద్రపు అల వంటిదని ప్రఖ్యాత నవలారచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ అన్నారు. సమాజంలో పఠనాసక్తి తగ్గిపోతున్న ఈ రోజుల్లో రచనావ్యాసంగంపై అంతగా దృష్టి సారించలేని వాతావరణంలో కథల పోటీలు నిర్వహించడమే కాకుండా.. ఉత్తమ కథను ఎంపిక చేసి రూ.50 వేల నగదు బహుమతి ఇవ్వడం అపూర్వమని పేర్కొన్నారు. ముల్కనూరు ప్రజా గ్రంథాలయం, 'నమస్తే తెలంగాణ' సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీల బహుమతుల ప్రదానోత్సవం శనివారం వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో జరిగింది. ఈ సమావేశంలో నవీన్ మాట్లాడుతూ వర్ధమాన కథారచయితలు కథాంశాలను జాగ్రత్తగా ఎంపికచేసుకోవాలని.. సమాజ రుగ్మతలను పాఠకుల్లో చదివే ఆసక్తి పెంచేలా రచనలు చేయాలని సూచించారు. కథారచనలో శిల్పరీతులను పాటించడం అవసరమని అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిథిగా వచ్చిన రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి బడి విద్యాలయమైతే, గుడి గ్రంథాలయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలు, కులాల సంప్రదాయాలను గౌరవిస్తూ సామరస్యపూర్వక, శాంతికాముక విధానాన్ని అనుసరిస్తున్నారని పేర్కొన్నారు. శాంతియుత వాతావరణంలో సమాజం పురోగమించాలని సూచించారు. ముల్కనూరు ప్రజాగ్రంథాలయానికి తన ఎంపీ నియోజకవర్గ అభివృద్ధి నిధులనుంచి రూ.25 లక్షలు ఇస్తున్నట్టు ప్రకటించారు. శాంతియుత విజ్ఞానం అందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఎలాంటి విద్వేషాలు లేకుండా పచ్చని పంటలతో రాష్ట్రం కళకళలాడాలని సీఎం కేసీఆర్ ఆశిస్తున్నారని చెప్పారు. ప్రజా గ్రంథాలయానికి నిధులను సమకూర్చడంతోపాటు గ్రంథాలయం హాలులో ఆడియోవిజువల్ వ్యవస్థ ఏర్పాటుకు, ఆధునిక హంగులతో డిజిటలైజేషన్ చేసేందుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని లక్ష్మీకాంతారావు హామీ ఇచ్చారు.

**గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు: అయాచితం శ్రీధర్**

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని రాష్ట్ర గ్రంథాలయాభివృద్ధి సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్ పేర్కొన్నారు. సాహిత్యకారులు, పరిశోధకులు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులు, పోటీ పరీక్షలకు వెళ్లే అభ్యర్థులకు గ్రంథాలయాలు ఉపయోగపడేలా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ పుస్తకప్రియుడు కావడంతో గ్రంథాలయాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నామని చెప్పారు. నమస్తే తెలంగాణ, ముల్కనూరు ప్రజాగ్రంథాలయం సంయుక్తంగా కథల పోటీలు నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కే సీతారామారావు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రంథాలయాలు డిజిటలైజ్ కావాలని సూచించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో కవులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తల రచనలు స్ఫూర్తిగా తీసుకొని యువతరం ఎదుగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజపు భావోద్వేగం, సంఘర్షణ, జీవనవిధానం వివిధ సాహిత్య రూపాల్లో ఇంకా ఊహించినంతగా రాలేదని నమస్తే తెలంగాణ ఎడిటర్ కట్టా శేఖర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ సమాజ జీవితాన్ని ప్రతిబింబించే సాహిత్యం మరింత చిక్కగా, వాస్తవానికి దగ్గరగా రావాలన్నారు. తెలంగాణ సమాజం గొప్ప భావోద్వేగం నుంచి, పోరాట పరిస్థితుల నుంచి బయటపడి, ఇప్పుడిప్పుడే తనను తాను రూపొందించుకుంటున్నదని.. ఈ పరిణామం అంతా ఒకే పార్శ్వంలో కాకుండా విభిన్నకోణాల్లో ఆవిష్కరించాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. తెలంగాణ సమాజ చిత్రణను కొంతవరకైనా అద్దంపట్టే రీతిలో రచనలు చేయాలనే ప్రయత్నంలో భాగంగానే ముల్కనూరు ప్రజాగ్రంథాలయం, నమస్తే తెలంగాణ సంయుక్తంగా కథల పోటీ నిర్వహించామని, భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తితో నవలా పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారు. పుస్తకపఠనం తగ్గిపోతున్న దశలో ముల్కనూరు ప్రజాగ్రంథాలయం గొప్పగా నిర్వహించడం మిగతావాళ్లకు స్ఫూర్తినిస్తుందని ఆయన ప్రశంసించారు. అనంతరం కథల పోటీలో బహుమతులు గెలుచుకున్న కథకులకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జెడ్పీ చైర్మన్ జీ సుధీర్‌కుమార్, ఎంపీపీ జక్కుల అనితారమేశ్, జెడ్పీటీసీ వంగ రవి, సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ముల్కనూరు గ్రంథాలయ నిర్వాహకుడు, జాయింట్ ఐజీ (స్టాంపులు రిజిస్ట్రేషన్లు) వేముల శ్రీనివాసులు, కిషన్, గొల్లపల్లి లక్ష్మయ్య, ఎదులాపురం తిరుపతి, తాళ్ల వీరేశం, పల్లా ప్రమోద్‌రెడ్డి, ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### కథకులకు బహుమతుల ప్రదానం

**ప్రథమ** బహుమతి గెలుచుకున్న 'విత్తనం' కథకుడు పెద్దింటి అశోక్‌కుమార్‌ను రూ.50వేల చెక్కు, ప్రశంసాపత్రం, శాలువాతో సత్కరించారు. ద్వితీయ బహుమతి పొందిన 'హరామ్' కథకుడు హుమాయూన్ సంఘీర్‌కు రూ.25వేల చెక్కు, 'ఒట్టిపోయిన అడవి' కథకుడు శిరంశెట్టి కాంతారావుకు రూ.25వేల చెక్కు, తృతీయ బహుమతి పొందిన కథకులు పుట్టగంటి గోపీకృష్ణ (బేబక్క), ఎగుర్ల గణేశ్ (అమ్మ పండుగ), రామాచంద్రమౌళి (సిద్ధయ్య మఠం) ని సన్మానించారు. కథల పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ప్రముఖ రచయిత పెనుగొండ విశ్వేశ్వర్, నమస్తే తెలంగాణ ఫీచర్స్ ఎడిటర్ నగేశ్ బీరెడ్డి సహా పలువురిని సత్కరించారు.

# 50%పైగా ఓట్లు టీఆర్‌ఎస్‌కే

- ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని ఉధృతం చేయండి
- ప్రజల నుంచి అనుకూల స్పందన వస్తున్నది
- హుజూర్‌నగర్ ఉపఎన్నికపై టెలికాన్ఫరెన్స్‌లో టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో టీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం బ్రహ్మాండంగా సాగుతున్నదని, ప్రజల నుంచి స్పందన పార్టీకి అనుకూలంగా ఉన్నదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు చెప్పారు. పార్టీ నిర్వహించిన అంతర్గత సర్వేలో కాంగ్రెస్ కన్నా టీఆర్‌ఎస్ చాలా ముందున్నదని తెలిపారు. హుజూర్‌నగర్ ఉపఎన్నికల ప్రచారంపై పార్టీ ఉపఎన్నికల ఇంచార్జీలతోపాటు పలువురు సీనియర్ నేతలతో కేటీఆర్ శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారం తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 50శాతం ఓట్లు టీఆర్‌ఎస్ పార్టీకే వస్తాయని తమ అంతర్గత సర్వే తెలిపిందన్నారు. ప్రస్తుతం ప్రచారం సంతృప్తిగా ఉన్నదని, రానున్న వారం రోజుల్లో మరింత ప్రణాళికాబద్ధంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కేటీఆర్ సూచించారు. గత ఎన్నికల్లోనూ కారు గుర్తును పోలిన ట్రక్కు గుర్తు వల్ల టీఆర్‌ఎస్ ఓడిపోయిందని, ఈసారి కూడా అలాంటి కొన్ని వాహనాలకు సంబంధించిన గుర్తులు ఉన్నాయని, కారు గుర్తును ప్రజల్లోకి తీసుకుపోయేందుకు డమ్మీ ఈవీఎంలను ఉపయోగించుకోవాలని చెప్పారు. ఇప్పటికే టీఆర్‌ఎస్‌కు వివిధ సామాజికవర్గాల నుంచి మద్దతు అద్భుతంగా వస్తున్నదని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలకు ఏం చెప్పాలో కాంగ్రెస్‌కు తెలియడంలేదని, టీఆర్‌ఎస్ గెలిస్తే హుజూర్‌నగర్‌కు లాభమని, కారు గుర్తుకు ఓటు వేస్తే నియోజకవర్గం అభివృద్ధి బాట పడుతుందంటూ తాము చేస్తున్న ప్రచారానికి ప్రజలు మద్దతు ఇస్తున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. అందుకే తాజాగా కేంద్ర ప్రభుత్వ నిధులతో హుజూర్‌నగర్‌ను అభివృద్ధి చేస్తామంటూ ఉత్తమ్ మాట్లాడుతున్నారని, కానీ కేంద్ర, రాష్ట్రాల్లో ఎక్కడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేదన్న విషయాన్ని ఆయన మర్చిపోయారని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే హుజూర్‌నగర్ అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. ఈ ఉప ఎన్నికలతో బీజేపీ బలం ఎంతో తేలిపోతుందని, ఇన్నాళ్లూ వారు చెప్తున్న మాటలు, వట్టి మూటలని తేలిపోతుందని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి డిపాజిట్ దక్కితే అదే వారికి గొప్ప ఉపశమనమని చెప్పారు. తమకు ఎలాగూ ప్రజల్లో బలం లేదని తెలుసుకున్న బీజేపీ.. కాంగ్రెస్‌తో కలిసి పరోక్షంగా పనిచేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీల దొంగచాటు బంధాన్ని ఎండగట్టాలని పార్టీ ఇంచార్జీలకు సూచించారు.



ఉపఎన్నికల ప్రచార రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి. చిత్రంలో అభ్యర్థి సైదిరెడ్డి, ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, చిరుమర్తి కూడా ఉన్నారు.



టీఆర్‌ఎస్ అభ్యర్థి సైదిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్. చిత్రంలో ఎమ్మెల్యే హరిప్రియనాయక్ కూడా ఉన్నారు.

# ఉత్తమ్ వల్లే వెనుకబాటు

హుజూర్‌నగర్ ఎన్నికల ప్రచారంలో మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్

**హుజూర్‌నగర్, నమస్తే తెలంగాణ/హుజూర్‌నగర్ రూరల్/నేరేడుచర్ల:** హుజూర్‌నగర్ వెనుకబాటుకు పదేండ్లు ప్రజాప్రతినిధిగా ఉన్న ఉత్తమ్ కుమార్‌రెడ్డే కారణమని విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఇక్కడి ప్రజలు ఉత్తమ్ ఇంటి ముందు ధర్నా చెయ్యాలని చెప్పారు. శనివారం హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారంలో ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ.. హుజూర్‌నగర్ వెనుకబడ్డది అనే హక్కు ఉత్తమ్‌కు లేదన్నారు. 2014కు ముందు, తర్వాత రాష్ట్రంలో ఏమి జరిగిందనేది ప్రజలు ఆలోచించుకోవాలని సూచించారు. హుజూర్‌నగర్ వెనుకబడలేదని, మనమే వెనుకబడేసుకున్నామన్నారు. రాష్ట్రమంతా ఒక వైపు వెళ్తుంటే హుజూర్‌నగర్ మరో దారిలో నడుస్తున్నదని చెప్పారు. ఎన్నో ఏండ్లుగా ఇక్కడ ప్రజాప్రతినిధిగా ఉన్న ఉత్తమ్ మాటలు చూస్తుంటే దొంగే దొంగ.. దొంగ అని అరిచినట్టు ఉన్నదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే కాకుండానే సైదిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి రూ.కోట్లు తెచ్చారని చెప్పారు. కత్తి ఒకరికి ఇచ్చి యుద్ధం మరొకరిని చేయమంటే సాధ్యం కాదని, అందుకే నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి సైదిరెడ్డిని అసెంబ్లీకి పంపించాలని కోరారు. రోడ్‌షోలో ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, అభ్యర్థి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడంతోపాటు అడుగకముందే వరాలిచ్చే దేవుడని స్త్రీ, శిశు సంక్షేమశాఖల మంత్రి సత్యవతి రాథోడ్ చెప్పారు. నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల, బూర్గులతండాలో, మఠంపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియతో కలిసి ప్రచారం నిర్వహించారు.

# హైదరాబాద్‌లో నేషనల్ డిజైన్ సెంటర్

మొదటిపేజీ తరువాయి...

ఏర్పాటుచేయబోయే నేషనల్ డిజైన్ సెంటర్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. తద్వారా దేశ డిజైనర్లకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. డిజైన్ రంగంలో సరికొత్త పోకడలను ఆవిష్కరించడంతోపాటు మార్కెటింగ్ చేసేందుకు డిజైన్ సెంటర్ ప్రయత్నిస్తుందని చెప్పారు. తద్వారా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, స్టార్టప్‌లకు ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపారు. ఈ రంగానికి సంబంధించిన పరిశోధన జరిపేందుకు, పోటీతత్వాన్ని పెంపొందించేందుకు కృషిచేస్తామని అన్నారు. ప్రస్తుతం ఈ రంగం ఆరంభదశలోనే ఉన్నదని, అవగాహనను పెంచడంతోపాటు పూర్తిస్థాయి నిపుణులను ప్రోత్సహించేలా జాతీయ డిజైన్ సెంటర్ ఉంటుందని వివరించారు. దేశంలో డిజైనింగ్ ఎడ్యుకేషన్‌లో నాణ్యత పెంపొందించేందుకు సైతం ఇది దోహదపడుతుందని చెప్పారు.

**డిజైన్ పరిశ్రమ విలువ రూ.19 వేల కోట్లు**

డిజైన్లకు ఉన్న విలువను పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకోకుండా సంప్రదాయ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు అంతర్గత సిబ్బందిపైనే ఆధారపడుతున్నారని మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు. విదేశీ డిజైన్లను తమకు అనుకూలంగా మార్చుకోవడంపైనే దృష్టి సారిస్తున్నారని చెప్పారు. 2020 నాటికి దేశంలో డిజైన్ పరిశ్రమ విలువ దాదాపు రూ.19 వేల కోట్లకు చేరుకుంటుందన్న సీఐఐ అంచనాల్ని ఈ సందర్భంగా మంత్రి ప్రస్తావించారు. కాగా, ఇందులో ఏటా పది నుంచి పదిహేను శాతమే మనం వినియోగించుకుంటామని వెల్లడించారు. బహుళజాతి సంస్థలు దేశంలో విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నాయని, స్థానిక మార్కెట్లకు ఉపయోగపడే తాజా ఆవిష్కరణలపై దృష్టి సారిస్తున్నాయని వివరించారు. అంతర్జాతీయ సదస్సును నిర్వహించడానికి హైదరాబాద్‌ను ఎంచుకున్న వరల్డ్ డిజైన్ ఆర్గనైజేషన్ ప్రతినిధులకు మంత్రి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. డిజైన్ కమ్యూనిటీయేకాకుండా విద్యార్థులు, ప్రతినిధుల నుంచి ఈ సదస్సుకు మంచి ఆదరణ లభించిందని చెప్పారు. వ్యాపారాలను మెరుగుపరిచేందుకు, విస్తరణకు వినూత్న డిజైన్లు తోడ్పడతాయని విశ్లేషించారు.




హెచ్‌ఐసీసీలో జరిగిన వరల్డ్ డిజైన్ అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలకశాఖ మంత్రి కే తారకరామారావు. చిత్రంలో ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్ కూడా ఉన్నారు.

### ఆధునిక ఆవిష్కరణలకు ప్రాధాన్యం

**ప్రపంచవ్యాప్తంగా** అభివృద్ధి చెందిన డిజైన్ పరిశ్రమకు గల ప్రాముఖ్యతను తెలంగాణ ప్రభుత్వం గుర్తించిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. అందుకే, ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నట్టు పేర్కొన్నారు. అందులో భాగంగానే హైదరాబాద్‌లో తొలి వరల్డ్ డిజైన్ అసెంబ్లీని నిర్వహిస్తున్నామని తెలిపారు. టీహబ్, టీ వర్క్స్, ఇమేజ్ టవర్స్ వంటి వాటిని గమనిస్తే.. తెలంగాణ ప్రభుత్వం ఆధునిక ఆవిష్కరణలకు ఇస్తున్న ప్రాధాన్యత తెలుస్తుందని వివరించారు. లూ కేఫే, డైలాగ్ ఇన్ ద డార్క్ వంటి వినూత్న పోకడలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. చేనేత, హస్తకళలకు ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నదని, గద్వాల, గొల్లభామ చీరలు, నిర్మల్ ఫర్నిచర్, పోచంపల్లి చీరలు, చేర్యాల హస్తకళలు, పోచంపల్లి చీరలు తెలంగాణ ప్రత్యేకతను చాటిచెబుతాయని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో పేరున్న ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్స్ ఉన్నాయని చెప్పారు. తెలుగు సినీపరిశ్రమ గణనీయంగా వృద్ధి చెందుతున్నదని, యానిమేషన్ రంగానికి హైదరాబాద్ చిరునామాగా మారిందని.. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన బాహుబలి చిత్రమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.

**ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాం**

వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించేందుకే ఈ కార్యక్రమంలో తిరిగి వినియోగించే ఉత్పత్తులను వాడామని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించామని చెప్పారు. పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడకుండా సదస్సును నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. కార్యక్రమ ఎజెండాను తెలియజేసేందుకు కాగితాల బదులు మొబైల్‌ఫోన్ల ద్వారా సమాచారాన్ని అందజేశామని తెలిపారు. అంతకుముందు అక్కడ ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఒక్కో స్టాల్ వద్దకు వెళ్లి ప్రత్యేకతలను తెలుసుకున్నారు. డిజైనింగ్ రంగంలో హైదరాబాద్ ప్రత్యేకతలు, హైదరాబాద్ చారిత్రక అంశాలతో రూపొందించిన కాఫీటేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రవాణశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఐటీ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్, ఆశిష్, శ్రీనిశ్రీనివాసన్, నలభై దేశాల నుంచి వచ్చిన అంతర్జాతీయ డిజైన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.9లక్షలు పట్టివేత

**సూర్యాపేట రూరల్:** ఉప ఎన్నికల నేపథ్యంలో శనివారం తనిఖీల్లో మొత్తం రూ.9లక్షలు పట్టుబడ్డాయి. నేరేడుచర్ల చిల్లేపల్లి టోల్‌గేట్ వద్ద తనిఖీల్లో కారులో రూ.2లక్షలు స్వాధీనం చేసుకున్నారు. గరిడేపల్లికి చెందిన వ్యకి నగదుకు సంబంధించి ఆధారాలు చూపకపోవడంతో పోలీసులు సీజ్‌చేశారు. కర్ణాటకకు చెందిన గంగాధర్ కారులో హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తుండగా, సూర్యాపేట టేకుమట్ల వద్ద చెక్‌పోస్టులో తనిఖీచేయగా రూ.7లక్షలు లభించాయి. ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

34th INDIAN ENGINEERING CONGRESS
December 27-29, 2019
Theme: " Societal Engineering- Imperative for Nation Building"
Organized by
IEI, Telangana State Centre, Hyderabad.
Participants: Engineers from all sectors- State and Central Government Public Enterprises, Industries and Services, Academia-Student, Faculty and Management. Research- Scientists and Engineers from all segments of R&D establishments- Defence Aerospace, Industrial R&D Corporate Members of IEI, Technician Student Members of IEI, International Participation, Members from other Engineering Professional Bodies.
All Concerned participants are requested to Registered as Delegate through online www.iec2019hyderabad.in. Contact: Tel: 040-23314969.

SALE NOTICE
M/s SOUTHERN ONLINE BIO TECHNOLOGIES LIMITED (in Liquidation)
# A3, 3rd Floor, Office Block, Samrat Commercial Complex, Saifabad, Hyderabad-500004, TG, India.
E-AUCTION UNDER INSOLVENCY & BANKRUPTCY CODE, 2016
Sale of the Company M/s. Southern Online Bio Technologies Limited (in Liquidation) as a going concern by the Liquidator, Kalpana G, appointed by the Hon'ble National Company Law Tribunal, Hyderabad Bench vide order dated 16th July, 2019.
Interested Applicants may refer to the details of the Auction in COMPLETE E-AUCTION PROCESS DOCUMENT uploaded on website of the Corporate Debtor www.sol.net.in and also E-auction website on www.foreclosureindia.com or www.bankauctions.in
The Sale will be done through the E-Auction platform (With unlimited extension of 10 mins each): www.foreclosureindia.com or www.bankauctions.in

| Description | Manner of Sale | Date and Time of Auction | Reserve Price In Crores | EMD Amount & Documents Submission deadline | Bid Incremental value |
|---|---|---|---|---|---|
| Company as a whole | As going concern | 22nd October, 2019 | 51.70 | 5.17 crs on or before 19th October, 2019 | 0.25 Crs |

Note: EMD can be deposited either by remittance into the account or through Demand Draft.
For detailed terms & conditions of E-Auction sale, refer COMPLETE E-AUCTION PROCESS DOCUMENT available on www.foreclosureindia.com or www.bankauctions.in and www.sol.net.in or email to the Liquidator.
For E-Auction details, contact Mr. Subba Rao, Phone No.8142000061, Email: subbarao@bankauctions.in or Liquidator. Interested bidders are requested to visit the above-mentioned websites and submit a bid.
Kalpana G, Liquidator
M/s. Southern Online Bio Technologies Limited
IBBI Reg. No.: IBBI/IPA-001/IP-P00756/2017-18/11288
Email ID: sbtlip3@gmail.com; kalpanagonugunta1@gmail.com
Contact No.: 91 + 9962568858, 8247501961
Date: 13/10/2019
Place: Hyderabad

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
పత్రికా ప్రకటన
టి.ఎస్.ఆర్టీసీలో బస్సులు నడపడానికి గాను దరఖాస్తులు స్వీకరించి అర్హత కలిగిన అభ్యర్థులను డ్రైవర్, కండక్టర్లుగా ఎంపిక చేసి డ్రైవర్ అభ్యర్థులకు రోజుకు రూ.1500 చొప్పున, కండక్టర్ అభ్యర్థులకు రోజుకు రూ.1000 చొప్పున పారితోషికం సంస్థ అందిస్తోంది. ఇంకా అదనంగా డ్రైవర్, కండక్టర్లను తీసుకోవడానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించడమవుతుంది.
ఈ క్రమంలో రోజు వారీ పారితోషిక పద్ధతిన రిటైర్డ్ ట్రాఫిక్, మెకానికల్ సూపర్‌వైజర్స్‌కు రూ.1500, ఇతర విభాగాల్లో పని చేసేందుకు గాను అంటే మెకానిక్స్, శ్రామిక్స్, ఎలక్ట్రిషన్స్, టైర్ మెకానిక్స్, క్లరికల్ సిబ్బంది మరియు ఇతర ఏ విభాగాలకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులకు గాను రోజుకు రూ.1000 చొప్పున ఇవ్వడం జరుగుతుంది.
అలాగే ఓల్వో / ఏసీ / మల్టీ యాక్సిల్స్ పై అనుభవం ఉన్న డ్రైవర్స్, మెకానిక్స్‌లకు రోజుకు రూ.2000 చొప్పున, ఇతర ప్రభుత్వ శాఖల్లోని డ్రైవర్స్‌కు రోజుకు రూ.1500, ఇతర శాఖలో మెకానిక్స్‌గా గానీ, రవాణాకు సంబంధించిన అనుభవం ఉన్న వారికి రోజుకు రూ.1000 చొప్పున ఇవ్వబడుతుంది. సాఫ్ట్‌వేర్ నిపుణులకు ఐటి ట్రైనర్‌గా రోజుకు రూ.1500 చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ సమీప డిపో మేనేజర్ లేదా మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు, జిల్లా రవాణా అధికారులను సంప్రదించగలరు.
సం/-
మేనేజింగ్ డైరెక్టర్
టి.ఎస్.ఆర్.టి.సి.

# తెలంగాణ సహకారం మరువలేం

## సదస్సు నిర్వహణలో మంత్రి కేటీఆర్‌ది కీలకపాత్ర

## డబ్ల్యూడీవో అధ్యక్షుడు శ్రీని శ్రీనివాసన్ ప్రశంస



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** వరల్డ్ డిజైన్ అసెంబ్లీ విజయవంతంలో తెలంగాణ ప్రభుత్వ సహకారం మరువలేనిదని వరల్డ్ డిజైన్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూడీవో) అధ్యక్షుడు శ్రీని శ్రీనివాసన్ కొనియాడారు. ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కే తారకరామారావు ఎంతగానో సహకరించారని, ఈ సదస్సు నిర్వహించడంలో ఆయన పాత్ర ఎంతో ఉన్నదని చెప్పారు. డబ్ల్యూడీవో నూతన అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా శ్రీనివాసన్ 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. అంతర్జాతీయ సదస్సు జరిగినప్పుడు ప్రభుత్వాలు షరతులు విధిస్తాయని, ఇక్కడ అలాంటిదేమీలేదన్నారు. డిజైనింగ్ రంగంలో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని చెప్పారు. హైదరాబాద్ డిజైన్ వీక్ నిర్వహణ మంచి ఆలోచన అని, కొచ్చి, బెంగళూరు, అహ్మదాబాద్ నగరాల్లో కూడా దీన్ని అమలుచేయాలనే ఆలోచన ఉన్నదని తెలిపారు. అంతర్జాతీయ సదస్సులు దేశంలో నిర్వహించే సందర్భంలో ఇతర దేశాల ప్రతినిధులు ఎప్పటికీ గుర్తుంచుకొనేలా వసతులు, ఏర్పాట్లు చేయడంలో హైదరాబాద్ ముందుందని కితాబిచ్చారు. డబ్ల్యూడీవో సభ్యత్వం పొందడానికి ప్రపంచంలోని పట్టణాలకు అవకాశం కల్పించేందుకు కసరత్తు చేస్తున్నామని.. హైదరాబాద్ తరహా నగరాలు సభ్యత్వం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రెండు దశాబ్దాలుగా వినియోగదారుల ఆలోచనల్లో మార్పులు వచ్చాయని, తదనుగుణంగా మార్కెట్‌లో నిలదొక్కుకోనేందుకు డిజైన్ రంగం తోడ్పడుతుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా డిజైన్ రంగం దోహదం చేస్తుందని పేర్కొన్నారు.

### భారతీయుడికి అధ్యక్ష హోదా

**వరల్డ్** డిజైన్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూడీవో) అధ్యక్షుడిగా శ్రీనిశ్రీనివాసన్ ఎన్నికయ్యారు. శనివారం హెచ్‌ఐసీసీలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. 2021 వరకు అధ్యక్షుడిగా కొనసాగుతారు. తమిళనాడుకు చెందిన శ్రీనివాసన్ లూమియం కంపెనీ సీఈవోగా ఉన్నారు. 2015-2017 వరకు డబ్ల్యూడీవో కోశాధికారిగా వ్యవహరించారు. 2017లో డబ్ల్యూడీవో ఎలక్టెడ్ ప్రెసిడెంట్ అయ్యారు. ఆయనకు భార్య సాన్‌జోస్, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# సబ్సిడీపై ఆసు యంత్రాలు

- హెచ్‌ఐసీసీలో పంపిణీ చేసిన మంత్రి కేటీఆర్
- 50% తానా.. 25% ప్రభుత్వ రాయితీ



హెచ్‌ఐసీసీలో చేనేత కార్మికులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన ఆసు యంత్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో ఆసు యంత్రం సృష్టికర్త పద్మశ్రీ చింతకింది మల్లేశం కూడా ఉన్నారు.

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సబ్సిడీపై చేనేత కార్మికులకు ఆసు యంత్రాలను అందజేసే కార్యక్రమానికి ఐటీ, పరిశ్రమలు, చేనేత, జౌళిశాఖ మంత్రి కే తారకరామారావు శ్రీకారం చుట్టారు. శనివారం హెచ్‌ఐసీసీలో వరల్డ్ డిజైన్ అసెంబ్లీ సదస్సులో పాల్గొన్న ఆయన ప్రారంభసూచకంగా పది మంది చేనేత కార్మికులకు ఆసుయంత్రాలను అందజేశారు. యంత్రాలు అందుకొన్నవారికి, తానా (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) ప్రతినిధులకు ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఒక్కో ఆసు యంత్రానికి రూ.27 వేల వ్యయం అవుతున్నది. ఇందులో 50 శాతం తానా భరిస్తుండగా, 25 శాతం ప్రభుత్వం, మిగిలిన 25 శాతం లబ్ధిదారుడు చెల్లించాలి. ఈ లెక్కన కార్మికుడు రూ.6,750 చెల్లించాలి. వెయ్యిమందికి సబ్సిడీ కింద ఆసు యంత్రాలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం, తానా సంయుక్తంగా ఆసు యంత్రం సృష్టికర్త చింతకింది మల్లేశంతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. జియోట్యాగింగ్ ద్వారా గుర్తించిన చేనేత కార్మికుల్లో వెయ్యిమందికి వీటిని పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్, పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్, తానా అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, ఆసు యంత్రం సృష్టికర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**కార్మికులను ఆదుకోవాలనే ముందుకొచ్చాం**

చేనేత కార్మికుల ఆత్మహత్యలు చూసి చలించిపోయామని, వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో ఆసు యంత్రాలను అందించేందుకు ముందుకొచ్చామని తానా అధ్యక్షుడు తాళ్లూరు జయశేఖర్ పేర్కొన్నారు. వెయ్యి మందికి ఆసు యంత్రాల పంపిణీకి తమ వాటాగా దాదాపుగా రూ.1.4 కోట్లు వ్యయమవుతున్నదని తెలిపారు. అలాగు భారత్ బయోటెక్ సంస్థ పిల్లలకు రూ.ఏడు కోట్ల విలువైన వ్యాక్సిన్లు ఉచితంగా అందించడానికి ముందుకొచ్చిందని తెలిపారు. భవిష్యత్‌లో ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ క్లాసురూంలుగా మార్చాలని ఆలోచిస్తున్నామన్నారు. తానా 42 ఏండ్లుగా సేవా కార్యక్రమాలను చేస్తున్నదని, అమెరికాలోని 10 లక్షల మంది తెలుగువారు ఏటా రెండు మిలియన్ డాలర్లను సేవాకార్యక్రమాలకు వెచ్చిస్తున్నారని తెలిపారు.

### కష్టాలు తగ్గుతాయి

**చేనేత** వృత్తిపైనే ఆధారపడి ఉండి ఇన్నేండ్లు చేతులతో పనిచేయడంతో అనారోగ్యం బారినపడ్డాం. భుజం నొప్పి వచ్చింది. కొంత కాలంపాటు పని బందచేశాం. ఆసు యంత్రం గురించి తెలిసినా పైసలు లేక కొనుక్కోలేదు. తానా, ప్రభుత్వం కలిసి ఆసు యంత్రం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉన్నది. దీంతో మా కష్టాలు తగ్గినట్టే.

–భాగ్యలక్ష్మి, భూదాన్‌పోచంపల్లి

# మహిషో మదనాతురః

విశ్లేషణ



ఎస్వీవీ శ్రీనివాసరావు

**మహిషీ ప్రసవోన్ముఖీ, మహిషో మదనాతురః**
**బర్రె ఈననున్నది.. దున్న మరులుగొన్నది**

పాపం బర్రెకు నెలలు నిండి ప్రసవ వేదనతో అటూ ఇటూ తిరుగుతూ బాధతో యాతన పడుతున్నది. దీని బాధలో ఇదుంటే అదే దొడ్లో కట్టేసిన ఓ దున్న ఈ బర్రెను చూసి మదనతాపంతో తనుగు తెంచుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నది. అవును. ఎవరి బాధ వాళ్లది.

సరిగ్గా రాష్ట్ర రాజకీయాల పరిస్థితీ ఇలాగే ఉంది. తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలనే బాధ టీఆర్‌ఎస్‌దైతే... కేసీఆర్‌ను దింపి అధికారం ఎలా సాధించాలనే తాపత్రయం ప్రతిపక్షాలది. కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల ఫలాలు ప్రజల చేతికందించేందుకు ప్రభుత్వం ప్రసవ వేదన పడుతుంటే.. అడ్డుపుల్లలు వేసి వైఫల్యం ముద్రవేయాలనే తపన ప్రతిపక్షాలది. మంచీచెడు విచక్షణ లేదు. సాధ్యాసాధ్యాల ప్రసక్తి లేదు. రాష్ట్రం ఏమైనా సరే.. అధికార పార్టీని దింపడమే లక్ష్యం. కాంగ్రెస్ బీజేపీ మొదలుకొని వామపక్షాల దాక.. సమైక్యరాష్ట్రంలో మ్యాచ్ ఫిక్సింగులతో చల్లగా బతికిన దుకాణాలు అన్నింటిదీ ఇదే వైఖరి. ఎక్కడ ప్రభుత్వ వ్యతిరేక ఆందోళన జరిగినా ఈ మూక కట్టకట్టుకొని వాలటం. కేసీఆర్ మీద ఆయన కుటుంబం మీద దూషణలతో కడుపులో ఉన్న కసి కక్కేయటం.

ఆనాడు మల్లన్నసాగర్ ఆందోళన.. ఇవాళ ఆర్టీసీ సమ్మె.. అన్నింటా ఇదే వైఖరి.

ఇంతకూ వీళ్లు కోరేదేమిటి? రాష్ట్రం ఎలా ఉండాలనుకుంటున్నారు? ఎవరి చేతుల్లో పెట్టాలనుకుంటున్నారు? ప్రస్తుత ప్రభుత్వం చేసిన నష్టమేమిటి?

మాట్లాడితే అధికారంలోకి వస్తాం అనే కాంగ్రెస్‌కు కాని బీజేపీకి గానీ రాష్ట్రం మీద ఒక విజన్, ఒక ప్రణాళిక ఏదైనా ఉందా? రాష్ట్రం ప్రధాన అవసరాలేమిటి? వాటిని ఎలా సాధించాలనే అవగాహన అయినా ఉందా? కేసీఆర్ లక్ష మాఫీ అంటే మేం రెండు అని ఒకరు.. మేం వస్తే అధికారికంగా సెప్టెంబర్ 17 అని ఇంకొకరు! గాలిమాటలు తప్ప గోదావరినో కృష్ణానదినో తెలంగాణ బీళ్లకు ఎలా మళ్లించాలి? ఏయే జిల్లాల్లో ఎంత నీరు అవసరం? వంటి అంశాలు తెలుసా? నల్లగొండ ఫ్లోరైడ్‌కు కాంగ్రెస్ చెప్పిన పరిష్కారం ఏమిటి? కేసీఆర్ చేస్తున్న పరిష్కారమేమిటి? కనీసం ఆ దరిదాపుల్లోనైనా రాష్ట్రాన్ని అనేక ఏండ్లు పాలించిన కాంగ్రెస్ నాయకులు ఆలోచన చేయగలిగారా? మరి కేసీఆర్‌ను గద్దె దింపి అధికారంలోకి వచ్చి ఏం చేస్తారు? గతంలో మీ పాలనలో ఏం చేశారు?ఏదైనా కొత్తగా చేయ గలిగేది ఉందా?

ఎన్నికలు జరిగి ఏడాది కాలేదు. అపుడే కేసీఆర్ మీద ప్రజలకు విశ్వాసం పోయిందట. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనట. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉత్తమ్ ఉవాచ. అసలు వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ ఉంటదో ఉండదో తెలియదు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడెవరో తెలియని పరిస్థితి. అన్ని రాష్ట్రాల్లో పార్టీ ఖాళీ అవుతుంటే, ఉప ఎన్నిక తర్వాత పదవిలో ఉంటారో ఉండరో తెలియని అధ్యక్షుడు ప్రగల్భాలు పలుకుతున్నారు. ఆరు దశాబ్దాల్లో దేశ రాజకీయాలకు వామపక్షాలు కొన్ని పడికట్టు పదాలు అందించాయి. నియంత,హిట్లర్, కుటుంబ పాలన, వ్యక్తిపూజ, నియంతృత్వం.. వగైరా.. వాటిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వల్లె వేస్తున్నారు. దేశంలో నియంత పాలన ఏ పార్టీ నేత హయాంలో జరిగిందో ఒకసారి తెలుసుకుంటే బాగుండు. పాపం రేవంత్‌రెడ్డికి విద్యుత్‌శాఖ అంపశయ్య మీద ఉన్నట్టు కలవస్తుంది. ఏదైనా జరిగి 24 గంటల కరెంటు భగ్నం కాకపోతుందా? అనే ఆశ. అయితే అది నెరవేరే అవకాశమే కనిపించడం లేదు.కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయినా కాంగ్రెస్ నేతల ఆత్మలు మాత్రం ఇంకా తమ్మిడిహట్టి దగ్గరే తిరుగుతున్నాయి. పొన్నాలకైతే కాళేశ్వరం ఇంజినీరింగ్ తప్పిదంలాగా కనిపిస్తుంది. కాని ఇవాళ ఆ కాళేశ్వరం బ్యారేజీల్లోనే అరువై టీఎంసీల నీరు నిల్వ ఉంది. అదే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగానే వరదకాల్వలో గోదావరి రివర్స్ పంపింగ్ జరిగి శ్రీరాంసాగర్ గేటును తాకుతున్నది. ఇవేవీ గమనించరు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకతకు హద్దే లేదు. వమో వృద్ధులకు మరో జీవితాన్ని ఇచ్చిన పథకం కంటివెలుగు. దానిమీదా మీడియా గాలికథనాలు అసెంబ్లీలో ప్రస్తావించి బురద చల్లాలనే యత్నం. ఇక హుజూర్‌నగర్‌లో గెలిపిస్తే అసెంబ్లీకి వెళ్లి ఏం సాధిస్తారో మరి.

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఉండాలి. అవి నిర్మాణాత్మకంగా పనిచేయాలి. రాజకీయాలు ఎక్కడ చేయాలనే విచక్షణ పాటించాలి. రాష్ట్ర ప్రయోజనాల అంశంలో ఏకోన్ముఖంగా నిలబడాలి. దురదృష్ట వశాత్తూ రాష్ట్రంలోని ప్రతిపక్షాలకు అది కొరవడింది. ఆర్టీసీ సమ్మె విషయంలోనూ కాంగ్రెస్ బీజేపీల వైఖరి ఇలాగే ఉంది. దేశంలో విమాన రవాణా జలరవాణా ప్రజా రవాణా వరకు అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక సంస్థల ఆధ్వర్యంలోనే నడుస్తున్నాయి. తమ రాష్ట్రాల్లో ఎక్కడా విలీనం చేయని పార్టీలు ఇక్కడ మాత్రం విలీనం చేయాలని గొం తెత్తి అరుస్తున్నాయి.

దేశంలో తీవ్ర ఆర్థికమాంద్యం ఉంది. కేంద్రం ఆర్‌బీఐ దగ్గర రిజర్వ్‌లో ఉన్న లక్షకోట్లను లాగేసుకుంటే తప్ప ఆర్థికంగా నిలబడలేని పరిస్థితి. అన్నిరంగాల్లో వేగం మందగించింది. వసూళ్లు పడిపోతున్నా యి. రాష్ట్రంలోనూ ఈ ప్రభావం ఉంది. కేంద్రం నుంచి వచ్చే నిధులు తగ్గిపోయా యి. కేంద్ర పథకాలకు కత్తెర పడుతూ ఆ భారం రాష్ట్రం మోయాల్సిన పరిస్థితి ఉం ది. మాంద్యం నేపథ్యంలో ప్రభుత్వం తన బడ్జెట్‌ను తానే కత్తిరించుకుంది. అనేక శాఖలకు కేటాయింపులు కుదిస్తున్నది. కొత్త పథకాలు వాయిదా వేసుకుంటున్నది. ఆర్థికంగా కటకట ఉందని చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్నదని, రైతుబంధు నిధులు విడుతలుగా ఖాతాల్లో పడుతున్నాయని వార్తలు వస్తున్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితి నెలకొన్న సమయంలో ఆర్టీసీ విలీనం సాధ్యమా? ఒకేసారి యాభైవేల మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చడం, ఆర్టీసీ నష్టాలను తలకెత్తుకోవడం అయ్యేదేనా? ప్రభుత్వంలో విలీనం అంటే బస్సు బొమ్మ తీసి ప్రభుత్వ ముద్ర వేయటం కాదు. ప్రభుత్వ కేడర్‌కు సరిపడా జీతాలు పెంచడం కూడా. ఒక అంచనా ప్రకారం- విలీనం చేయాల్సివస్తే కనీస పక్షం నాలుగు వేల నుంచి గరిష్ఠం ఇరువై వేలకు పైగా జీతాలు పెంచాల్సి వస్తుందని అంటున్నారు. ఈ మాంద్యం సమయంలో ఇలాంటి డిమాండ్ అమలు ఏ ప్రభుత్వానికైనా సాధ్యమేనా అనేది ఈ పార్టీలకే తెలియాలి.

నక్కా నక్కా నీ వైభవం ఎందాక అంటే నాలుగు బొక్కలు కంకేదాక అన్నదట.. గెలుస్తామని గట్టిగా చెప్పే ఒక్క అసెంబ్లీ సీటు కూడా లేని రాష్ట్ర బీజేపీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తుందట. అమిత్ షా ప్లాన్ వేస్తున్నాడట. రంగంలోకి దిగితే అయిపోయినట్టేనట. కేంద్రంలో తమ పార్టీ ప్రభుత్వముందనే అహంకారంతో విర్రవీగుతున్నది. మాటలు కోటలు దాటుతున్నయి. ప్రభుత్వాన్ని కూల్చేస్తామని ఒకరు, కేసీఆర్‌ను జైల్లో పెడుతామని ఇంకొకరు ప్రగల్భాలు పలుకుతున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి మాటలకు హద్దే లేదు. కరెంటు కొనుగోళ్లలో స్కామ్ అంటారు. కాళేశ్వరంలో స్కామ్ అంటారు. ఆ మధ్య జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడి సభలోనైతే ఆయన ఆవేశం హద్దులు దాటేసింది. అయిపోయింది రేపే టీఆర్‌ఎస్ నాయకులు మా పార్టీలో చేరుతున్నారని ఊరించడమే కానీ వాళ్లు చేరిందీ లేదు. ఆఖరుకు అడ్రస్‌లేని నలుగురు నాయకులు పార్టీలో చేరగానే అధికారం వచ్చేసినట్టుగా కలలు గంటున్నారు. వట్టిపోయిన నాలుగు ఆవులు గోశాలలో చేరితే ఒరిగేదేంటి? ఇంకో మోపెడు గడ్డి దండుగ తప్ప! ఇక కేంద్రమంత్రి గారికైతే తెలంగాణ మొత్తం ఐఎస్‌ఐలు తాలిబన్లే కనిపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 20 వేల ఓట్లుకూడా రాని ఆ పార్టీ అధికార వాచాలుని ఆరోపణలకు అంతేలేదు. తెలంగాణ ఉద్యమకారులను టీఆర్‌ఎస్ విస్మరించిందట. ఒక్కరంటే ఒక్కరికి కూడా ఏ పదవీ ఇవ్వలేదట.

పార్టీ జెండా మోసిన వారికి టీఆర్‌ఎస్‌లో చోటే లేదట. మరి రెండు సీట్ల బీజేపీని ఎనభై సీట్లకు తెచ్చిన అద్వానీకి ఇవాళ బీజేపీలో ఉన్న చోటేమిటో. ఏకాత్మతా యాత్ర చేపట్టి ఉగ్రవాదుల హెచ్చరికలు లెక్కచేయకుండా శ్రీనగర్ నడిబొడ్డున జాతీయ జెండా ఎగరేసిన మురళీమనోహర్ జోషి ఎక్కడున్నారో.. రామాలయ వివాదంలో పదవి వదులుకున్న కళ్యాణ్‌సింగ్‌కు పార్టీ ఇచ్చిన గౌరవం ఏమిటో ఆయనే చెప్పాలి. రాష్ట్రంలో తీసుకున్నా ముప్పై ఏండ్లు పార్టీ జెండా మోసిన పాలమూరు నాయకులను పక్కనబెట్టి అర్ధరాత్రి చేరిన అరుణకు తెల్లారి టికెట్ ఇచ్చిన నాయకులు ఎదుటి పార్టీకి సుద్దులు చెప్తున్నారు. సమిష్టి నాయకత్వానికి ప్రతీకగా ఉన్న బీజేపీ ఇవాళ ఇద్దరు వ్యక్తుల సొంత వ్యవహారంగా మారిందని పార్టీ వర్గాలే ఘోషిస్తుంటే.. పార్టీకి ఆక్సిజన్ అందించే నాగపూర్ పెద్దలు కూడా గత ఐదేండ్లలో హిందూ ఎజెండా విస్మరించిన అంశంమీద అసంతృప్తిగా ఉన్నందువల్లనే వారి ఆగ్రహాన్ని చల్లార్చేందుకు చేపట్టిన చర్యలే కాశ్మీర్ తాజా పరిణామాలని ఢిల్లీ మేధావుల్లో చర్చ జరుగుతున్న విషయం ఈయనకు తెలిసి ఉండకపోవచ్చు. పార్టీని ఏక వ్యక్తికేంద్రంగా మార్చడం మీద, పార్టీలో మరెవరినీ ఎదుగకుండా తొక్కేయడం మీద కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. స్మృతి ఇరానీ దేశాన్ని ఉగ్రూతలూగించే ఒక్క ప్రసంగం చేసినందుకు ఆమెను పూర్తిగా పక్కనపెట్టేశారనే వాదనా బీజేపీ వెటరన్స్ నుంచి వినిపిస్తున్నది. బీజేపీ గురివిందలకు ఇది తెలిసినట్టు లేదు.

ఒక్క సీటు గెలుపు లేదా ఓటమి అనేది రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేయలేవు. కానీ ప్రజల కోసం పనిచేసే ఏ ప్రభుత్వానికైనా గెలుపు ఒక టానిక్ లాంటిది. ద్విగుణీకృత ఉత్సాహంతో పనిచేసే ఒక ఉత్ప్రేరకం. రాష్ట్రం ఈ అభివృద్ధి పంథాను ముందుకు తీసుకువెళ్లాలా? లేక అడుగడుగునా అడ్డుపడే శక్తులకు ఊతమివ్వాలా అనేది ఇవాళ హుజూర్‌నగర్ ప్రజల ముందున్న ప్రశ్న.

> ఉపరితల రవాణా నుంచి మొదలుకొని రైల్వేలైనా విమానయానమైనా జలరవాణా అయినా దేశమంతటా ప్రత్యేక సంస్థల నిర్వహణలో నడుస్తున్నాయి. మిగిలిన ప్రభుత్వశాఖల్లా కాకుండా ఇవి సేవలు అందించి ప్రతిఫలం తీసుకుంటాయి. రోజువారీ ఆదాయం, ఖర్చులు ఉంటాయి. ప్రభుత్వశాఖల్లో సేవలన్నీ ఉచితంగా ఉంటాయి. అందుకే ఈ సంస్థలను ప్రత్యేక సంస్థల కిందే ఉంచుతున్నారు. అందుకే దేశంలో అన్ని ప్రజారవాణా వ్యవస్థలను కార్పొరేషన్లుగా ఉంచారు. ఇవే కాదు.. విద్యుత్ సంస్థలు డెయిరీ సంస్థల వంటివి కూడా కార్పొరేషన్లలోనే కొనసాగిస్తున్నారు. అవసరాన్ని బట్టి ప్రభుత్వం వాటికి ఆర్థిక మద్దతు ఇస్తున్నది. గత అరువై ఏండ్లలో దేశాన్ని పాలించిన కాంగ్రెస్ బీజేపీ రెండూ ఈ విధానాన్నే అనుసరించాయి. అవి పాలించే అన్నిరాష్ట్రాల్లో ఇదే విధానం అమలులో ఉన్నది.

# చరిత్ర పునర్మూల్యాంకనం

తెలంగాణం



కోవెల సంతోష్‌కుమార్

చారిత్రక పరిజ్ఞానం అన్నది మనిషి నాగరికతకు, అభివృద్ధికి దోహదం చేస్తుంది. తమ పూర్వచరిత్రను తెలుసుకొన్నప్పుడే మన భవిష్యత్ ప్రస్థానం సుగమమవుతుంది. సాహిత్య చరిత్ర సమగ్రంగా లేకపోతే అనంతమైన సృజన కాలగర్భంలో కలిసిపోతుంది. చరిత్ర ఎప్పుడూ నిష్ఠూరంగానే ఉంటుంది. అన్ని పక్షపాతాలకు అతీతంగా చరిత్రను చరిత్రగానే నిర్మించినప్పుడే అది సార్వకాలీనమవుతుంది. నిలుస్తుంది. తెలుగు సాహిత్య విషయానికి వెళ్తే కందుకూరి వీరేశలింగం పంతులు ఆంధ్ర కవుల చరిత్ర ద్వారా సాహిత్య చరిత్రకు శ్రీకారం చుట్టినప్పటికీ ఆరుద్ర సమగ్రాంధ్ర సాహిత్యంతోనే తెలుగు సాహిత్య చరిత్ర కొంతమేరకు సమగ్రతను సాధించిందనే చెప్పాలి. అది మొదలు తెలుగు సాహిత్య చరిత్రకు సంబంధించి అనేక గ్రంథాలు వచ్చాయి. దాదాపు రెండువేల ఏండ్ల నాటి సుసంపన్నమైన సాహిత్య సృజన జరిగిన తెలంగాణ మొదట్నుంచీ నిరాదరణకు, విద్వేషానికి గురైనది. 'నిజామాంధ్రమున తెనుగు కవులు పూజ్యము' అన్న ఒక్క మాటకే మూడు వందల కవులతో సురవరం ప్రతాపరెడ్డి గోలకొండ కవుల సంచిక వెలువరించారు. గడియారం రామకృష్ణ శర్మ అలంపురంలో తెలంగాణ సాహిత్య వైభవాన్ని భువన విజయాన్ని తలపించేలా నిర్వహించారు. 'తెలుగునకు నిక్కమైన యీ దేశమందు కవి వరేణ్యులు, పండితుల్ గలరు కలరు.. కవులున్నారు.. కవి ప్రకాండులకు సత్కారమ్ము కల్పించ భూధవులున్నారు.. తక్కువ ఏమున్నది మాకు రాష్ట్రమున మాకు తెల్గు నేర్పింతురే.. అని మందడి వెంకటకృష్ణ కవి ఘాటుగా చెప్పాల్సిన పరిస్థితులను ఆంధ్రకవులు, రచయితలు, సాహిత్య చరిత్రకారులు కల్పించారు. చివరకు తెలుగు సాహిత్యమంటే శ్రీశ్రీ, గురజాడ వంటివారు మినహా తెలంగాణలో కవులను గుర్తించే మనసులే లేకుండాపోయాయి. పైగా ఇక్కడ కవిత్వం లేదని ఎస్టాబ్లిష్ చేసే ప్రయత్నం జరిగింది. పోతనను ఒంటిమిట్టవాడని పురాణం హయగ్రీవశాస్త్రి అనే ఓ అజ్ఞాని పలికిన చిలుకపలుకులను నేటికీ వల్లెవేస్తూ కడప జిల్లా చరిత్రలో ప్రచారం చేసుకొంటూనే ఉన్నారు. నన్నయ్యభట్టు (క్రీ.శ.1050) కు వందేండ్లకు ముందే మల్లియరేచన (క్రీ.శ.950) కవిజనాశ్రయం అన్న తొలి ఛందోగ్రంథం రాశారు. 1950 లోనే వావిళ్లవారు దాని మూడో ప్రచురణ వెలువరించినప్పుడు దానికి పీఠిక రాసిన ప్రముఖ విమర్శకుడు నిడుదవోలు వెంకట్రావు విస్పష్టంగా తేల్చిచెప్పినా ఇవాళ్టికి కూడా జీర్ణించుకోలేని వారు ఎందరో ఉన్నారు. అంతకుముందే జినవల్లభుడి కురిక్యాల శాసనంలో తొలి తెలుగు పద్యాలున్నాయి. ఇవాళ తెలుగు ప్రాచీన సాహిత్య హోదా సాధించగలిగిందంటే.. అందుకు పంపడి జినేంద్రపురాణం వంటి రచనలే కదా కారణం. తెలంగాణ వాళ్లు శ్రీశ్రీని, గురజాడను, విశ్వనాథను, చలం.. ఇలా అందరినీ నెత్తిన పెట్టుకొని ఆరాధనీయులను చేశారు కానీ.. తెలంగాణేతరులు పోతనతోపాటు అప్పకవి, సోమనాథుడు, మల్లినాథసూరి.. అందరినీ తమ ప్రాంతాలకు ఎత్తుకుపోదామని చూశారు. మల్లినాథసూరిని ఎక్కడో ఉత్తరాదివారు గుర్తించి పరిశోధనలు చేశారు తప్ప తెలుగు సాహిత్యవేత్తలు.. ఆనాటి ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోలేదు. గురజాడ దిద్దుబాటు కథ రావడానికి పదేండ్లకు ముందు బండారు అచ్చమాంబ కథ రాసిందన్న విషయాన్ని కావాలనే సాహిత్యకారులు విస్మరించారు. గురజాడకు సమకాలంలోనే మాడపాటి హనుమంతరావు కథలు ఆంధ్రభారతి పత్రికలో అచ్చయిన విషయాలను కూడా అదేవిధంగా విస్మరించారు. కేంద్ర, రాష్ట్ర సాహిత్య అకాడమీలు ప్రచురించిన కథా సంకలనాల్లోనూ తెలంగాణ కథకు చోటే కల్పించని దుర్మార్గం మరెక్కడా ఉండదేమో. ఇవన్నీ కూడా తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు మూలాలైనాయి.

ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిన శుభసందర్భంలో తెలంగాణ అస్తిత్వాన్ని నలుదిశలా చాటిచెప్తూ ఘనమైన చరిత్రను సంపూర్ణంగా, సమగ్రంగా నిర్మించే ప్రయత్నాలు వ్యవస్థలు, వ్యక్తులు ఎవరి స్థాయిలో వారు చేస్తున్నారు. చాలా మంది పరిశోధకులు అనేక దిశల్లో ముందుకుసాగుతున్నారు. గత ఆరేండ్లలో అనేక రచనలు ఈ మార్గంలో అచ్చయినాయి. వీటిలో కొన్ని రచనలు పోటీ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని చేసినవి అయితే, మరికొన్ని సైద్ధాంతిక దృక్పథాన్ని ప్రతిఫలింపజేసేవి ఉన్నాయి. కానీ సంపూర్ణంగా, సమగ్రంగా తెలంగాణ సాహిత్య చరిత్రను నిర్మించే ప్రయత్నంలో భాగంగా నీల్‌కమల్ సంస్థ చేపట్టిన 'తెలంగాణ సాహిత్య చరిత్ర' మూడు సంపుటాలలో వెలువరించింది.. తెలంగాణ ఆత్మకథల పరిశోధకుడు, ప్రఖ్యాత తెలుగు సాహిత్య విమర్శకుడు రచయిత డాక్టర్ గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తి సంపాదకత్వంలో వెలువడిన చక్కని సంకలనం ఇది. తెలంగాణ సాహిత్య చరిత్రను సంప్రదాయ సాహిత్యం, వివిధ సాహిత్య ప్రక్రియలు, ఆధునిక సాహిత్యం అన్న మూడు భాగాలుగా విభజించి మూడు సంపుటాల్లో వెలువరించారు. దాదాపు వేయి పుటల సర్వ సమగ్ర తెలంగాణ సాహిత్య చరిత్రను నిర్మించడం అంటే భగీరథ ప్రయత్నమేనని చెప్పాలి. నీల్‌కమల్ సంస్థ అధినేత సురేశ్‌చంద్రశర్మ తెలంగాణాభిమానంతో ఇప్పటికే 'తెలంగాణ వైతాళికులు' పేరుతో తెలంగాణలోని వివిధరంగాల్లో ఉత్కృష్టమైన సేవలందించిన మహానుభావుల జీవిత విశేషాలతో మూడు సంపుటాల్లో ప్రచురించారు. ఆ సంపుటాలకు కూడా బాలశ్రీనివాసమూర్తే సంపాదకత్వ బాధ్యతలను నిర్వర్తించారు. ఈ సంపుటాల్లో తెలంగాణలో ఆవిర్భవించిన అనేక ప్రక్రియా వైవిధ్యాన్ని ఒక్కో వ్యాసరచయిత విపులంగా చర్చించారు. తెలుగు సాహిత్యంలో ఉద్భవించిన ఇరువైకి పైగా ప్రక్రియలు ఇక్కడే పుట్టాయి. ఇక్కడినుంచే దిగువకు ప్రవహించాయి. ఈ అంశాన్ని ఏకపక్షంగా సాహిత్య చరిత్రకారులు విస్మరించారు. ఈ అంశాన్ని సమగ్రంగా ఈ సంపుటాలు మనకు అందిస్తున్నాయి. సంప్రదాయ కవిత్వంలో మన కవులు చేసిన ప్రయోగాలు అన్నీఇన్నీ కావు. పాల్కుర్కి సోమనాథుడు మొదలుపెట్టిన దేశి సాహిత్యం, గేయ సాహిత్యం, ఆధునిక కవిత్వం.. అద్భుతమైన పలుకుబడులతో సహజంగా వచ్చిన అలంకారాలతో కూడిన శబ్ద చిత్రాలు తెలంగాణ సాహిత్యానికి శాశ్వతత్వాన్ని కల్పించాయి. కావ్యాలు, అచ్చతెనుగు కావ్యాలు, చిత్రప్రయోగాలు, శతకాలు, బంధ కవిత్వం, అష్టప్రహరి వంటి ప్రయోగాలు.. ఇట్లా చెప్పుకుంటూ పోతే అనంతమైన సారస్వత సృజన తెలంగాణలో జరిగింది. తెలంగాణ రచయితలు తమ అనుభూతిని, సృజనను వ్యక్తం చేయడానికి ఒక ప్రక్రియకు పరిమితం కాలేదు. ప్రతి రచయితా బహుళ ప్రక్రియల్లో రచనలు చేసినవారే. తమ సృజనశీలతను విస్తృతంగా వ్యాప్తిచేసిన వారే. వీటన్నింటి గురించి కూడా నీల్‌కమల్ వారి తెలంగాణ సాహిత్య చరిత్ర సమగ్రంగా చర్చించింది. తెలుగు సాహిత్యాన్ని అన్నిమార్గాల్లో.. అన్ని వైవిధ్యాలలో సుసంపన్నం చేసిన తెలంగాణ సాహిత్య వైభవాన్ని నీల్‌కమల్ వారు తమ 'తెలంగాణ సాహిత్య చరిత్ర' సంపుటాలతో వెలుగులోకి తీసుకొని రావడం నిస్సందేహంగా అభినందనీయం. ఈ గ్రంథాలకు సంపాదకత్వ బాధ్యతలను సంపూర్ణంగా నెరవేర్చిన బాలశ్రీనివాసమూర్తి కృషి ప్రశంసనీయం.






సుందరమైన మామల్లాపురంలో భారత- చైనా శిఖరాగ్ర సమావేశానికి మద్దతు, ఆతిథ్యం ఇచ్చినందుకు తమిళనాడులోని అన్ని రాజకీయపక్షాలకు, సామాజిక-సాంస్కృతిక సంస్థలకు కృతజ్ఞతలు.

**నరేంద్రమోదీ**



రాఫెల్/రాజ్‌నాథ్/ శస్త్రపూజ అర్థం లేని వివాదం. సాయుధదళాలు ఏటా శస్త్ర పూజ చేస్తాయి. నెహ్రూ, శాస్త్రి, ఇందిరాగాంధీ శస్త్ర పూజ చేస్తున్న సైనికులతో ఉన్న ఫొటోలు నేను చూశాను. మన సంస్కృతి గూగుల్‌తోనో, 2014తోనో మొదలుకాలేదు.

**శేఖర్ గుప్తా**



370 అధికరణం విషయంలో జీ జిన్‌పింగ్ ఇమ్రాన్‌ఖాన్‌కు మద్దతు ఇస్తున్నారు. అందువల్ల మోదీ మామల్లపురంలో జిన్‌పింగ్‌కు సూటిగా చెప్పాలె.
1.పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని చైనా స్వాధీనంలోని 5000 కిలోమీటర్ల భూమిని ఖాళీ చేయాలె.
2. భారత్‌లో 5జీ కోసం హువావేని అనుమతించకూడదు.
మీ 56 అంగుళాల ఛాతిని చూపించండి. లేదా ఏనుగుకు తినే దంతాలు వేరే, పైకి చూపించేవి వేరే అన్నట్టుగా ఉంటుంది.

**కపిల్ సిబల్**



చెన్నై బీచ్‌లో ప్లాస్టిక్ చెత్తను ఏరడం ద్వారా ప్రధాని ప్రతి భారతీయుడికి దృఢమైన సందేశాన్ని ఇచ్చారు. భారతను స్వచ్ఛమైనదిగా, సుందరమైనదిగా చేయడంలో ఆయన కృషిలో భాగస్వాములం అవుదాం. ఇది ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి, పర్యాటకాన్ని వృద్ధి చేయడానికే కాదు, మన గౌరవాన్ని పెంచుకునేందుకు దోహదపడుతుంది.

**సదానంద గౌడ**

# మన పీవీపై నిందలు

సందర్భం



వనం జ్వాలా నరసింహారావు

భారత ప్రభుత్వంలో అత్యంత శక్తివంతమైన, అధికారాల రీత్యా రాష్ట్రపతి స్థానం కంటే బలీయమైన ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన మొదటి దాక్షిణాత్యుడు, ఒకేఒక్క తెలుగువాడు, అందునా తెలంగాణ వాడు, స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు మరణించి 15 ఏండ్లు నిండినాయి. మరణానికి ముందు ప్రధానిగా పదవీ విరమణ చేసిన తర్వాత, సుమారు 8 ఏండ్లు, ఆయనను ఎన్నివిధాల కష్టపెట్టడానికి వీలుందో, అన్నిరకాలుగా ఇబ్బందులకు గురిచేసింది నాటి బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం. ఆ ప్రభుత్వం మారి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వం, ఎన్డీయే కంటే ఎక్కువగా, మరణించిన ఆయన ఆత్మకు క్షోభ కలిగించింది.

యావత్ ప్రపంచం ఎంతో ఉన్నతుడిగా ఇప్పటికీ కీర్తిస్తున్న అసామాన్య రాజనీతి, ఆర్థికవేత్తకు సముచిత స్థానం ఆయన సొంత దేశంలోనే, సొంత రాష్ట్రంలోనే, ఆయన జన్మించిన గడ్డలోనే, దొరుకనందుకు బహుశా అందరి కంటే ఎక్కువగా లోలోన బాధపడిన వ్యక్తి, ఆయన రాజకీయాల్లోకి తెచ్చిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అనవచ్చునేమో! కాకపోతే కేసీఆర్ నాయకత్వంలో, ఆయన ముఖ్యమంత్రిగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, అధికారికంగా ఆయన వర్ధంతి, జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నాం. కాంగ్రెస్ పార్టీ చేయలేని పనిని టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసి చూపెట్టింది.

సరిగ్గా 19 ఏండ్ల కిందట 2000, అక్టోబర్ 13 సోమవారం రోజున ఏ దినపత్రిక చూసినా, ఏ టెలివిజన్ చానల్‌లో వార్తలు విన్నా, కనిపించిందీ, వినిపించిందీ మాజీ ప్రధాని (స్వర్గీయ) పీవీ నరసింహారావుకు విధించిన జైలుశిక్ష గురించిన సమాచారమే. 'చెరసాలకు మాజీ ప్రధాని', 'అవినీతికి అరదండాలు', 'ఆర్థిక సంస్కరణల శిల్పికి మూడేళ్ల జైలు'.. అంటూ ఎవరికి తోచిన రీతిలో వారు శీర్షికలు పెట్టారు. అలాగే, అదే అర్థం వచ్చేరీతిలో పలు ఆంగ్ల, హిందీ దినపత్రికలు కూడా శీర్షికలు పెట్టాయి. చరిత్ర పుటల్లోకి ఎక్కి విశ్వవ్యాప్త మన్ననలు అందుకున్న ఓ మహనీయుడి పరిస్థితి కడు దయనీయంగా మారి, కనీసం పాఠ్యపుస్తకాల్లో కూడా ఆయన పేరుండకూడదని క్షణాల్లో అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటే ఆ పరిస్థితికి జాలిపడాలా? సానుభూతి చూపాలా?.

ఆ తర్వాత ఏమైందన్న సంగతి పక్కనపెడితే, పీవీ నరసింహారావు తప్పు చేశాడా లేదా అన్న విషయం కన్నా, ఆయన చేసినట్లు తీర్పిచ్చిన ఘోర తప్పిదానికి, ఆయనకు విధించిన శిక్ష నుంచి మినహాయింపు కానీ, కనికరాన్ని కానీ, పొందేందుకు అనర్హుడని ఆ శిక్షను విధించిన న్యాయమూర్తి అజిత్ బరిహోక్ భావించారంటే ఆ కేసు పూర్వాపరాలు న్యాయమూర్తిపై తిరుగులేని ప్రభావాన్ని చూపాయనుకోవాలి. గుడ్డిలో మెల్లలా, కనికరాన్ని పొందడానికి కూడా అనర్హుడని భావించదగ్గ పీవీపైన తీర్పిచ్చిన న్యాయమూర్తి అజిత్ బరిహోక్ ఆఖరి క్షణంలో, గింజంత కనికరం చూపించారు. శిక్షను మూడేండ్లకు పరిమితం చేయడంతో పాటు, పీవీని తక్షణం జైళ్లోకి తోసివేయకుండా అవకాశం కల్పించి, బెయిల్ పొంది, హైకోర్టులో అప్పీలు దాఖలు చేసుకునే వీలు, పోనీ, శిక్ష నుంచి తాత్కాలిక మినహాయింపు కలిగించారు! ఆయన సెషన్స్ కోర్టే ఆ బెయిల్‌ను మంజూరుచేసి కొంత ఊరట కలిగించారు.

ఐదేండ్ల పదవీకాలం ముగిశాక పీవీపైన అనేక అవినీతి ఆరోపణలు మోపింది నాటి ఎన్డీయే ప్రభుత్వం. పదవి నుంచి దిగిపోయాక వరుసగా జరిగిన విచారణలు ఆయన్ని అనుక్షణం వెన్నంటాయి. అయితే ఈ ఆరోపణలన్నీ కోర్టుల్లో వీగిపోయాయి. చివరి కేసు ఆయన మరణానికి సరిగ్గా ఏడాది ముందు వీగిపోయింది. జార్ఖండ్ ముక్తి మోర్చా కేసులో, పార్లమెంట్‌లో మెజారిటీ సాధన కోసం జార్ఖండ్ ముక్తి మోర్చా సభ్యులకు లంచాలు ఇచ్చాడనే ఆరోపణ చేశారాయన మీద. ఈ ఆరోపణలను విచారించిన ప్రత్యేక కోర్టు జడ్జి అజిత్ భరిహోక్ పీవీని దోషిగా పేర్కొన్నారు. నేరస్తుడిగా కోర్టుచే నిర్ధారించబడిన తొలి మాజీ ప్రధానిగా పీవీ చరిత్ర పుటల్లోకెక్కారు. అయితే ఢిల్లీ హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. సెయింట్ కిట్స్ ఫోర్జరీ కేసు, లఖుభాయి పాఠక్ కేసుల్లో నూ పీవీ నిర్దోషిగా ఉన్నత న్యాయస్థానాలు తీర్పిచ్చాయి. ఈ మూడూ కాక స్టాక్‌మార్కెట్ కుంభకోణం ఆరోపణలు కూడా నిరాధారాలని తేలింది. అయితే ఆయనకు జరుగాల్సిన అన్యాయం జరిగింది. మచ్చ మిగిలిందా, చెరిగిపోయిందా అనే విషయాన్ని భావితరాల వారికే వదులుదాం.

న్యాయస్థాన పూర్వరంగంలోకి పోతే, 1993, జూలై 28న పీవీ ప్రభుత్వంపై పలు ప్రతిపక్షాలు సమైక్యంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. సీపీఎం ప్రతిపాదించిన ఆ తీర్మానానికి అనుకూలంగా 251 ఓట్లు, వ్యతిరేకంగా 265 ఓట్లు లభించడంతో 14 ఓట్ల స్వల్ప తేడాతో ప్రభుత్వం అవిశ్వాస తీర్మానంపై విజయం సాధించింది. 20 మంది సభ్యులు గల అజిత్ వర్గం జనతాదళ్ పార్టీ నుంచి ఏడుగురు చీలిపోయి, పీవీకి మద్దతివ్వడంతో ప్రభుత్వం నెగ్గింది. దానికి అదనంగా, జార్ఖండ్ ప్రాంతానికి స్వయం నిర్ణయాధికారం కలిగించే దిశగా ప్రభుత్వం చేపట్టనున్న చర్యలకు సంబంధించి, (మరుసటి రోజు) తీర్మానానికి సమాధానం ఇచ్చేటప్పుడు ప్రకటన చేస్తానని, పీవీ హామీ ఇచ్చి జార్ఖండ్ ముక్తి మోర్చాలోని నలుగురు సభ్యుల మద్దతు కూడగట్టుకున్నారు. వీరితో పాటు ఇద్దరు నామినేటెడ్ సభ్యులు, కేరళ కాంగ్రెస్, ఎస్ఎస్‌పీ, ఎంపీఐ, ఇండిపెండెంట్లకు చెందిన ఒక్కొక్కరు కూడా పీవీకి మద్దతు పలికారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆ 25 నెలల కాలంలో ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన మూడో అవిశ్వాస తీర్మానం గండం నుంచి అలా గట్టెక్కింది ప్రభుత్వం.

జేఎంఎం నలుగురు సభ్యులు అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేసినప్పటికీ ఆ రోజున పీవీ ప్రభుత్వం గెలిచేదే. అయితే పర్యవసానం వేరే విధంగా మారిపోయింది. మైనార్టీలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టెక్కించి, రక్షించడానికి జార్ఖండ్ ముక్తి మోర్చాకు ముడుపులు ఇచ్చారన్న అభియోగం ఆయనపై మోపారు. ఆయన వద్ద వారు ముడుపులు తీసుకున్న విషయం రుజువైందని తేల్చి పీవీ శిక్షార్హుడని న్యాయస్థానం తీర్పిచ్చింది. 18 పేజీల తీర్పులో, న్యాయమూర్తి అజిత్ బరిహోక్ కఠిన పదజాలాన్ని వాడి, పీవీ నరసింహారావు చర్య భారత రాజ్యాంగస్ఫూర్తికి వ్యతిరేకమనీ, ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదమనీ పేర్కొన్నారు. నిర్ణయం తీసుకోకపోవడమే సరైన నిర్ణయమని భావించే పీవీ అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గడానికి ముడుపులివ్వాలన్న నిర్ణయం తీసుకున్నదనడంలో వాస్తవం లేదనాలి.

ఐదారు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో శతాబ్దాల అనుభవాన్ని సంపాదించి, పలువురికి పంచిపెట్టిన మేధావి, కాకలుతేరిన కాంగ్రెస్ యోధుడు, ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, చిరునవ్వు వీడని ధీశాలి, ముఖంలో తీర్పు వెలువడిన కొన్ని సెకన్లు మాత్రమే ఆందోళన కనిపించిందనీ, అయితే వెను వెంటనే నిలదొక్కుకొని మామూలుగా మారారనీ, ఆయనను అప్పుడు చూసిన సన్నిహితులు అన్నారు.

పీవీ నేరం చేశారో లేదో తర్వాత వెలువడిన తుదికోర్టు తీర్పులే తేల్చాయి. ఏ ఒక్క దాంట్లో కూడా ఆయనను నేరస్తుడని తేల్చలేదు. అయితే ఆయన చేసిన పొరపాట్లు అనేకం. ఆ పొరపాట్ల మూలాలనే రాజకీయంగా ఆయన సహచరులు, సన్నిహితులు, ఆయను హిమాలయాలపై ఉన్న ములగ చెట్టు ఎక్కించి ఏనాడో శిక్ష విధించారు. ఆలోచనల్లో, అమలులో విజ్ఞాన సర్వస్వంగా పేర్కొనబడే వ్యక్తి, అపర చాణక్యుడిగా అందరూ స్తుతించిన వ్యక్తి, ఆర్థిక సంస్కరణల రూపకర్తగా పతిపక్షాలతో సహా ఖండ-ఖండాంతర ఆర్థిక నిపుణుల నుంచి ప్రశంసలు అందుకున్న వ్యక్తిచేసిన పెద్ద పొరపాటు బహుశా కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవాన్ని, నెహ్రూ కుటుంబేతర వ్యక్తిగా ఐదేండ్ల పాటు కలిగించడం, విశ్వాస ఘాతకులకు వందేండ్ల చరిత్రను అంకితం చేయడమే.

తొలి దక్షిణాది వ్యక్తిగా ప్రధాని పీఠాన్ని అందుకొని, అందులో ఐదేండ్ల పాటు కొనసాగడం ఎంతోమందికి నచ్చలేదు. నెహ్రూ కుటుంబానికి చెందని వాడు, దక్షిణాది వాడు, ముఖ్యమంత్రిగా కూడా పూర్తికాలం కొందరి దృష్టిలో పనికిరానివాడు, మెజార్టీసభ్యుల మద్దతు కూడా లేకుండా ప్రధాని పదవిని చేపట్టినవాడు కావడంతో ఆయనను దెబ్బతీసే ప్రయత్నం 1991లోనే మొదలైందంటే అతిశయోక్తి కాదేమో!

భారతావనిలో కులాలు, మతాలు, భాషలు అటుంచి, ఉత్తరాది వారు, దక్షిణాది వారు అనే తేడాలు ఏ స్థాయికి చేరుకున్నాయో అవగాహన చేసుకోవాలంటే, ఉన్నతోన్నతమైన పీవీ లాంటి వ్యక్తిని అధః పాతాళానికి తొక్కేదాకా ప్రయత్నాలు చేయడమే! ఉన్నత న్యాయస్థానాలు పీవీని నిర్దోషిగా తేల్చినా ఆయన మీద పడ్డ చెడ్డ మచ్చ పూర్తిగా మాసిపోయిందనలేం.

**(వ్యాసకర్త: ముఖ్యమంత్రి ముఖ్య ప్రజా సంబంధాల అధికారి)**

> ఐదేండ్ల పదవీకాలం ముగిశాక పీవీపైన అనేక అవినీతి ఆరోపణలు మోపింది నాటి ఎన్డీయే ప్రభుత్వం. పదవి నుంచి దిగిపోయాక వరుసగా జరిగిన విచారణలు ఆయన్ని అనుక్షణం వెన్నంటాయి. అయితే ఈ ఆరోపణలన్నీ కోర్టుల్లో వీగిపోయాయి. చివరి కేసు ఆయన మరణానికి సరిగ్గా ఏడాది ముందు వీగిపోయింది.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.

## మరిచిపోలేని పర్యటన

### జిన్‌పింగ్ హర్షం

**భారత్** పర్యటన ఎన్నటికీ మరిచిపోలేనిదని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పేర్కొన్నారు. 'మీ ఆతిథ్యం నన్ను పులకింపజేసింది. నాతో పాటు నా బృందానికి కూడా ఈ పర్యటన ఓ మధురానుభూతిగా మిగిలిపోతుంది' అని తెలిపారు. తనకు, మోదీకి మధ్య హృదయపూర్వకంగా చర్చలు సాగాయని చెప్పారు. 'మనిద్దరి మధ్య చర్చలు పూర్తి స్నేహపూర్వకంగా సాగాయి. ద్వైపాక్షిక సంబంధాలపై మనసువిప్పి మాట్లాడుకున్నాం' అని మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.




జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ కరచాలనం

## చెన్నై కనెక్ట్‌తో బంధం బలోపేతం

### జిన్‌పింగ్‌తో చర్చలు ఫలప్రదం.. ప్రధాని నరేంద్రమోదీ

**చెన్నై, అక్టోబర్ 12:** భారత్, చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు మామల్లాపురంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ఫలవంతమైన చర్చలు సాగించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. భారత్‌లో పర్యటించినందుకు జిన్‌పింగ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాలకు 'చెన్నై కనెక్ట్' సదస్సు మరింత ఊపునిస్తుందని చెప్పారు. ఈ మేరకు ప్రధాని మోదీ తమిళం, ఇంగ్లిష్‌తోపాటు చైనీయులు మాట్లాడే మాండరిన్ భాషలో ట్వీట్‌చేశారు. 'మామల్లాపురంలో జిన్‌పింగ్‌తో చర్చలు కొనసాగాయి. భారత్, చైనా సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా మా మధ్య ఫలవంతమైన చర్చలు జరిగాయి' అని ప్రధాని శనివారం ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌తో భేటీకి సంబంధించిన కొన్ని ఫొటోలను ఆయన షేర్ చేశారు. అద్భుతమైన ఆతిథ్యం అందించినందుకు తమిళనాడు 'సోదర సోదరీమణులకు' ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మూడో భేటీకి జిన్‌పింగ్ ఆహ్వానం.. అంగీకరించిన మోదీ

**వచ్చే** ఏడాది మూడో అనధికారిక సమావేశానికి చైనాకు విచ్చేయాలన్న ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆహ్వానానికి ప్రధాని మోదీ సమ్మతి తెలిపారు. శనివారం మామల్లాపురంలో ఇరువురు నేతల భేటీ అనంతరం విదేశాంగ కార్యదర్శి విజయ్ గోఖలే ఈ విషయం వెల్లడించారు. సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు, అగ్రనేతల స్థాయిలో పరస్పరం అవగాహన పెంచుకునేందుకు అనధికారిక సదస్సులు గొప్ప అవకాశంగా ఇరువురు నేతలు భావిస్తున్నారని, 'వుహాన్ స్ఫూర్తి', 'చెన్నై కనెక్ట్' తరహాలో వీటిని కొనసాగించాలని వారు నిర్ణయించారని చెప్పారు. మూడో అనధికారిక సమావేశానికి చైనాకు రావాలని ప్రధాని మోదీని జిన్‌పింగ్ ఆహ్వానించారని, అందుకు మోదీ సమ్మతి తెలిపారని ఆయన పేర్కొన్నారు. సదస్సు వేదిక, తేదీలను ఇంకా నిర్ణయించాల్సి ఉందన్నారు.

## రాజీవ్ పర్యటనతోనే బంధానికి బాటలు!

**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 1988లో చైనాలో పర్యటించడంతోనే ఇరు దేశాల మధ్య అర్థవంతమైన బంధానికి బాటలు పడ్డాయని, మన్మోసింగ్‌సింగ్ నేతృత్వంలోని యూపీఏ సర్కారు దాన్ని మరింత పరిణతి దిశగా తీసుకెళ్లిందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య రెండో అనధికారిక భేటీ నేపథ్యంలో శనివారం కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆనంద్ శర్మ ఈమేరకు వ్యాఖ్యానించారు.



## కోచింగ్ సెంటర్‌పై ఐటీ దాడులు

- తమిళనాడులోని ఓ సంస్థ కార్యాలయాల్లో తనిఖీలు
- రూ.30 కోట్ల నగదు స్వాధీనం

**చెన్నై, అక్టోబర్ 12:** తమిళనాడులో ఓ కోచింగ్ సెంటర్‌లో ఐటీ శాఖ సోదాలు నిర్వహించింది. వైద్య కళాశాలల్లో ప్రవేశం కోసం దేశ వ్యాప్తంగా నిర్వహించే నీట్ వంటి పరీక్షలకు శిక్షణ ఇచ్చే ఓ సంస్థకు చెందిన కార్యాలయాల్లో తనిఖీలు చేసినట్లు ప్రత్యక్ష పన్నుల కేంద్రీయ బోర్డు (సీబీడీటీ) పేర్కొంది. నమక్కల్‌లో ఓ గ్రూపునకు చెందిన 17 ప్రదేశాల్లో శుక్రవారం చేపట్టిన సోదాలు ఇంకా కొనసాగుతున్నట్లు వెల్లడించింది. విద్యా సంస్థలతోపాటు కోచింగ్ సెంటర్లను నిర్వహించే ఈ గ్రూపులో పలు భాగస్వామ్య సంస్థలతోపాటు గ్రూపులోని వ్యక్తుల కుటుంబీకుల ఆధ్వర్యంలో నిర్వహించే ట్రస్ట్ కూడా ఉన్నట్లు తెలిపింది. నమక్కల్, పెరుందురై, కరూర్, చెన్నైలోని ఈ గ్రూపు ప్రమోటర్లకు చెందిన కార్యాలయాలపై ఏకకాలంలో దాడులు చేసినట్లు ఐటీ శాఖ తెలిపింది. ఈ సంస్థ తప్పుడు ఫీజు రసీదులు, దొంగ లెక్కలతో భారీగా పన్నులు ఎగ్గొట్టినట్లు అందిన సమాచారం మేరకు సోదాలు జరుపుతున్నట్లు పేర్కొంది. విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేసినప్పటికీ సగానికి మాత్రమే రసీదులు ఇచ్చారని, డైరీలు, కంప్యూటర్లలో లభించిన సమాచారం ఆధారంగా ఈ విషయం తెలిసిందని అధికారులు వివరించారు. అలాగే శిక్షణ ఇచ్చే అధ్యాపకులకు భారీగా వేతనాలు ఇస్తున్నప్పటికీ లెక్కల్లో మాత్రం తక్కువగా చూపారన్నారు. సిబ్బంది పేరుతో బినామీ బ్యాంకు ఖాతాలు తెరిచి భారీగా నగదును జమ చేసినట్లు గుర్తించామన్నారు. ఇలా ఈ సంస్థ సుమారు రూ.150 కోట్ల మేర ఆదాయాన్ని అక్రమంగా కూడబెట్టిందని చెప్పారు. సోదాల్లో భాగంగా లెక్కల్లో చూపని రూ.30 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# వాణిజ్యానికి కొత్త యంత్రాంగం

- భారత్-చైనా మధ్య వ్యాపార భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యం
- చైనాలోని వివిధ రంగాల్లోకి భారత పెట్టుబడులు
- సరిహద్దు విభేదాల పరిష్కారానికి చొరవ
- మోదీ-జిన్‌పింగ్ శిఖరాగ్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు
- ఉగ్రవాదం, తీవ్రవాదం పెనుసవాల్‌గా మారాయన్న నేతలు

**ముగిసిన సదస్సు.. చర్చకు రాని కశ్మీర్ అంశం**

**మామల్లాపురం, అక్టోబర్ 12:** భారత్-చైనా మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ నిర్ణయించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతోపాటు భారత్ ప్రతిపాదిస్తున్న 'ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం (రీజినల్ కాంప్రెహెన్సివ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్-ఆర్‌సీఈపీ)'పై ఆలోచిస్తామని జిన్‌పింగ్ హామీ ఇచ్చారు. ఇరు దేశాల మధ్య ఉన్న విబేధాలను క్రమంగా పరిష్కరించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలని వారిద్దరూ నిర్ణయించారు. ఇరువైపులా విశ్వాసం పెంపొందించేలా సరిహద్దులో శాంతి నెలకొల్పడం, రక్షణ సహకారం వంటి అనేక చర్యలు చేపట్టనున్నారు. తమిళనాడులోని మామల్లాపురంలో మోదీ-జిన్‌పింగ్ మధ్య రెండు రోజులపాటు జరిగిన చర్చల్లో ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శిఖరాగ్ర సదస్సులో భాగంగా మోదీ-జిన్‌పింగ్ శనివారం ఉదయం రిసార్ట్‌లో భేటీ అయ్యారు. దాదాపు 90 నిమిషాలపాటు పలు అంశాలపై చర్చించుకున్నారు. అనంతరం ప్రతినిధుల స్థాయి సమావేశం జరిగింది. ఇందులో జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్, ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ పాల్గొన్నారు. అనంతరం మోదీ ఏర్పాటుచేసిన మధ్యాహ్నం విందును జిన్‌పింగ్ స్వీకరించారు. ఆ తర్వాత భారత పర్యటనను ముగించుకొని నేపాల్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటన తనకు మరుపురానిదిగా మిగిలిపోతుందని జిన్‌పింగ్ పేర్కొనగా.. ఈ సదస్సు భారత్-చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో సరికొత్త అధ్యాయానికి నాంది పలికిందని మోదీ అభివర్ణించారు.

**ఏడు గంటలపాటు చర్చలు**

రెండు రోజులపాటు జరిగిన సదస్సులో మోదీ-జిన్‌పింగ్ దాదాపు ఏడుగంటలపాటు చర్చించారని, అనేక అంశాలపై మనసువిప్పి మాట్లాడుకున్నారని భారత విదేశాంగశాఖ కార్యదర్శి విజయ్ గోఖలే తెలిపారు. ఇరు దేశాధినేతల చర్చల సారాంశాన్ని ఆయన శనివారం మీడియాకు వివరించారు. మోదీ-జిన్‌పింగ్ మొత్తం 16 అంశాలపై చర్చించుకున్నట్టు తెలిపారు. వారి మధ్య కశ్మీర్ అంశం చర్చకు రాలేదని తెలిపారు. కశ్మీర్ అంశం పూర్తిగా మన అంతర్గత వ్యవహారమని, ఈ విషయంలో భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. అయితే పాక్ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ ఈ వారం ప్రారంభంలో జరిపిన చైనా పర్యటన గురించి జిన్‌పింగ్ ప్రధాని మోదీకి క్లుప్తంగా వివరించినట్టు చెప్పారు. 'ప్రపంచ, ప్రాంతీయ ప్రాధాన్యం ఉన్న అనేక దీర్ఘకాలిక, వ్యూహాత్మక సమస్యలపై ఇద్దరు నేతలు లోతుగా విశ్లేషించారు. తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పూర్తి స్నేహపూరిత వాతావరణంలో చర్చలు జరిగాయి' అని గోఖలే పేర్కొన్నారు.



శనివారం తమిళనాడులోని కోవలంలో ప్రతినిధుల స్థాయి చర్చల్లో పాల్గొన్న ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్. చిత్రంలో జాతీయ భద్రతా సలహాదారు దోవల్, విదేశాంగ మంత్రి జైశంకర్ తదితరులు.

**వాణిజ్యం.. పెట్టుబడులపై అత్యున్నత యంత్రాంగం**

భారత్-చైనా మధ్య వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు సంయుక్తంగా ఓ అత్యున్నత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని మోదీ-జిన్‌పింగ్ నిర్ణయించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, వ్యాపార సంబంధాలు మెరుగుపరుచడం, సంతులనం సాధించడం వంటివి ఈ యంత్రాంగం ప్రధాన లక్ష్యాలని గోఖలే చెప్పారు. అంతేకాకుండా ఇరుదేశాల మధ్య నిర్దేశిత రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడం, ఉత్పత్తి భాగస్వామ్యాన్ని పెంచేందుకు అవసరమైన సలహాలను కూడా ఇస్తుందన్నారు. ఈ యంత్రాంగానికి భారత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్, చైనా ఉప ప్రధాని హూ చున్హువా నేతృత్వం వహించనున్నట్టు చెప్పారు. 'ఇరు దేశాలు శాంతియుత, సురక్షితమైన, సుసంపన్నమైన ప్రపంచం కోసం పనిచేస్తున్నాయి. 21వ శతాబ్దపు ఆకాంక్షలకు అనుగుణంగా, అంతర్జాతీయ నియమాలకు లోబడి అన్ని దేశాలు అభివృద్ధి చెందాలన్నదే మోదీ-జిన్‌పింగ్ లక్ష్యం' అని చెప్పారు. 'భారత్-చైనా మధ్య వాణిజ్యలోటుకు సంబంధించి భారత ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటామని జిన్‌పింగ్ చెప్పారు. చైనాలోని ఐటీ, ఔషధ తయారీ వంటి రంగాల్లోకి భారత పెట్టుబడులను ఆహ్వానిస్తామన్నారు. 16 దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం కోసం భారత్ ప్రతిపాదిస్తున్న ఆర్‌సీఈపీపై ఆలోచిస్తామని హామీ ఇచ్చారు' అని గోఖలే వెల్లడించారు. ఆర్‌సీఈపీలో ఆసియాన్ కూటమిలోని పది దేశాలతో పాటు భారత్, చైనా, జపాన్, దక్షిణకొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సభ్యదేశాలుగా ఉండాలని భారత్ ప్రతిపాదిస్తున్నది.

**నేపాల్‌కు వెళ్లిన జిన్‌పింగ్**

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తన 24 గంటల భారత అనధికారిక సదస్సును ముగించుకొని శనివారం సాయంత్రం నేపాల్‌కు వెళ్లారు. ప్రధాని మోదీ సైతం జిన్‌పింగ్‌తో సమావేశం ముగిసిన అనంతరం ఢిల్లీకి వెళ్లిపోయారు.

## ఉగ్రవాదం పెను సవాల్

ప్రస్తుతం ప్రపంచానికి ఉగ్రవాదం, తీవ్రవాదం పెనుసవాల్‌గా మారాయని మోదీ-జిన్‌పింగ్ అభిప్రాయపడినట్టు గోఖలే చెప్పారు. ఈ విషయంలో అంతర్జాతీయ సమాజం ఏకం కావాలని, ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పిస్తూ, నిధులు, శిక్షణ అందిస్తున్న దేశాలపై ఒత్తిడి పెంచే చర్యలను వేగవంతం చేయాలని వారు ఆకాంక్షించినట్టు పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి వివక్షకు తావుండొద్దని స్పష్టం చేశారన్నారు. భారత్-చైనా మధ్య నెలకొన్న సరిహద్దు సమస్యను పరిష్కరించుకొని శాంతిని, విశ్వాసాన్ని నెలకొల్పే దిశగా ఇరు దేశాలూ తమ చర్యలను వేగవంతం చేయాలని మోదీ-జిన్‌పింగ్ నిర్ణయించినట్టు చెప్పారు. తమ మధ్య జరిగిన మొదటి అనధికారిక సమావేశం 'వుహాన్ సదస్సు' స్ఫూర్తిని కొనసాగించాలని, విబేధాలు ఘర్షణ స్థాయికి చేరకముందే పరిష్కరించుకోవాలని వారిద్దరూ ఆకాంక్షించారు. ఈ క్రమంలో భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను చైనా పర్యటనకు ఆహ్వానించారు. భారత్-చైనా ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించాలని ఇరుదేశాల అధినేతలు అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా రెండు దేశాల్లో కలిపి మొత్తం 70 ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ముఖ్యంగా పర్యాటక రంగ అభివృద్ధిని మోదీ కాంక్షించారు.

## చైనా అధ్యక్షుడికి పట్టు శాలువా



**న్యూఢిల్లీ:** చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ప్రధాని మోదీ ఓ విశిష్ట కానుకను అందజేశారు. జిన్‌పింగ్ ముఖచిత్రంతో కూడిన పట్టు శాలువాను ఆయనకు బహూకరించారు. కోయంబత్తూర్ జిల్లా శిరుముగైపుదూర్‌కు చెందిన శ్రీరామలింగ సౌదాంబిగై చేనేత సహకార సంఘం వారు ప్రత్యేకంగా దీన్ని రూపొందించారు. స్వచ్ఛమైన మల్బరీ పట్టు, బంగారు దారంతో (జరీ) దీనిని అల్లారు. దీన్ని పూర్తిచేయడానికి ఐదురోజులు పట్టింది. తమిళనాడులోని కాంచీపురం, ఆరణి, మదురై, కోయంబత్తూర్, రాశిపురం చేనేత కళలకు ప్రసిద్ధి. శుక్రవారం ప్రధాని మోదీ నచిరాకోయిల్ దీపపు సెమ్మె, సరస్వతి దేవి తంజావూర్ పెయింటింగ్‌ను జిన్‌పింగ్‌కు అందజేసిన విషయం తెలిసిందే.

## న్యూయార్క్‌లో కాల్పులు

### నలుగురు మృతి, ముగ్గురికి గాయాలు



న్యూయార్క్‌లోని ఘటనా స్థలం వద్ద దర్యాప్తు చేస్తున్న అధికారులు

**న్యూయార్క్, అక్టోబర్ 12:** కాల్పుల మోతతో అమెరికా మరోమారు దద్దరిల్లింది. న్యూయార్క్ నగరంలోని బ్రూక్లిన్ ప్రాంతంలో ఓ క్లబ్బులో శనివారం ఉదయం జరిగిన కాల్పుల్లో నలుగురు మృతి చెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. మృతులంతా పురుషులు కాగా, గాయపడిన వాళ్లలో ఒక మహిళ కూడా ఉన్నారు. క్షతగాత్రులను అధికారులు సమీప దవాఖానకు తరలించి చికిత్స అందించారు. వారి పరిస్థితి నిలకడగా ఉన్నదని తెలిపారు. బాధితుల వయసు 32 నుంచి 49 సంవత్సరాల మధ్య ఉంటుందని పేర్కొన్నారు. బ్రూక్లిన్‌లోని వీక్స్‌విల్లే పరిసరాల్లోని 74 యుటికా అవెన్యూలో ఈ ఘటన జరిగింది. దాడికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనకు సంబంధించి ఇప్పటివరకైతే ఎవ్వరినీ అదుపులోకి తీసుకోలేదని న్యూయార్క్ పోలీసులు తెలిపారు. కాల్పులు చోటుచేసుకున్న క్లబ్బు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నదని చెప్పారు. క్లబ్బులో జూదం తదితర ఆటలు ఆడుతారని.. ఆట మధ్యలో గొడవ జరుగడం లేదా దోపిడీ దొంగల వల్ల ఈ కాల్పులు జరుగొచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. క్లబ్బులోకి ప్రవేశించిన దుండగుడు(లు) కనీసం 15 రౌండ్ల కాల్పులు జరిపినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఘటనాస్థలిలో రెండు తుపాకులను కనుగొన్నామని, మరి కొన్ని దొరికే అవకాశం ఉన్నదని ఓ పోలీసు అధికారి తెలిపారు.

# చైనా నేతల కారు 'హాంగ్‌కీ'!



**ప్రధాని** మోదీతో అనధికారిక సమావేశం కోసం భారత్‌కు వచ్చిన చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్.. చెన్నై నుంచి సుమారు 50 కి.మీ దూరంలో ఉన్న మహాబలిపురానికి రోడ్డు మార్గంలోనే ప్రయాణించారు. ప్రధాని మోదీ మాత్రం హెలికాప్టర్‌లో వెళ్లారు. దీంతో చైనా అధ్యక్షుడి నిర్ణయం అందరిలోనూ ఆసక్తిని కలిగించింది. హెలికాప్టర్లలో ప్రయాణించకూడదన్న తమ విధానపరమైన నిర్ణయం కారణంగానే జిన్‌పింగ్.. చైనా నుంచి ప్రత్యేకంగా తెప్పించిన హాంగ్‌కీ అనే లగ్జరీ కారులో రోడ్డు మార్గంలో వెళ్లారు. చైనా కమ్యూనిస్ట్ పార్టీ (సీపీసీ) వ్యవస్థాపకులు మావో జెడాంగ్ నుంచి ఆ పార్టీ అగ్ర నేతలంతా ఈ లగ్జరీ బ్రాండ్ కారునే వినియోగిస్తున్నారు. హాంగ్‌కీ అంటే చైనీస్ భాషలో ఎర్రజెండా అని అర్థం. 'చైనా నేతలు విమానం, కారులోనే పర్యటిస్తారు. హెలికాప్టర్‌ను వినియోగించరు' అని ఆ దేశానికి చెందిన ఒక అధికారి వెల్లడించారు. హాంగ్‌కీకి చైనాలో 'పొలిటికల్ కార్' అనే పేరుంది. సీపీసీ అగ్రనేతల కోసం ప్రభుత్వ రంగ 'ఫస్ట్ ఆటోమోటివ్ వర్క్స్ (ఎఫ్ఏడబ్ల్యూ)' 1958లో తొలిసారి హాంగ్‌కీ కారును ఉత్పత్తి చేసింది. రాజకీయ నేతల కారు అనే ముద్ర ఉన్న కారణంగా అమ్మకాలు పెద్దగా లేకపోవడంతో ఆ ముద్రను చెరిపేసేందుకు హాంగ్‌కీ కారును తయారుచేసే సంస్థ చర్యలు చేపడుతున్నది. ఆడీ, బీఎండబ్ల్యూ వంటి విదేశీ బ్రాండ్లకు పోటీగా చైనా బ్రాండ్ ఇమేజీని పెంచేలా వినూత్నంగా రూపొందించాలని భావిస్తున్నది.

## బీచ్‌లో చెత్త ఏరిన మోదీ



**మామల్లాపురం, అక్టోబర్ 12:** జిన్‌పింగ్‌తో శిఖరాగ్ర సదస్సు కోసం మామల్లాపురానికి వచ్చిన ప్రధాని మోదీ.. శనివారం ఉదయం స్థానిక బీచ్‌లో జాగింగ్ చేస్తూ అక్కడున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, బాటిళ్లు, ఇతర చెత్తాచెదారాన్ని తొలగించారు. జాగింగ్ చేస్తూ చెత్తను ఏరడాన్ని ప్లాగింగ్ అంటారు. దాదాపు అరగంట పాటు ప్రధాని ఆ బీచ్‌ను శుభ్రం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు. బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'మామల్లాపురం బీచ్‌లో ఈ రోజు ఉదయం సుమారు 30 నిమిషాల పాటు ప్లాగింగ్ చేశా. నేను ఏరిన చెత్తను హోటల్ సిబ్బందికి అందజేశా. బహిరంగ ప్రదేశాలను స్వచ్ఛంగా, శుభ్రంగా ఉంచుదాం. అలాగే మనం కూడా ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉందాం' అని ప్రధాని పేర్కొన్నారు.

## 8న 'కర్తార్‌పూర్'ను ప్రారంభించనున్న మోదీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 12:** కర్తార్‌పూర్ కారిడార్‌ను ప్రధాని మోదీ వచ్చేనెల 8న ప్రారంభించనున్నారని కేంద్రమంత్రి హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ చెప్పారు. ఈ మేరకు ఆమె శనివారం ట్వీట్ చేస్తూ 'గురునానక్ దేవ్ జీ ఆశీస్సులతో ఎట్టకేలకు కర్తార్‌పూర్ కారిడార్ ప్రారంభం కానుంది. దీనిని వచ్చే నెల 8న ప్రధాని మోదీ ప్రారంభించడంతో కొత్త చరిత్ర నమోదవుతుంది' అని పేర్కొన్నారు. కారిడార్‌ను ప్రారంభించిన అనంతరం సుల్తాన్‌పూర్ లోధి వద్ద ప్రధాని మోదీ ప్రార్థనలు చేయనున్నారని చెప్పారు. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ జిల్లాలో ఉన్న డేరా బాబా నానక్ మందిరాన్ని పాకిస్థాన్‌లో ఉన్న దర్బార్ సాహిబ్ గురుద్వారాతో కలుపుతూ కర్తార్‌పూర్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే.

# ఆర్టీఐ అవసరాన్ని తగ్గించాం

- ముందుగానే సమాచారం అందుబాటులో ఉంచుతున్నాం
- దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఆర్టీఐ చట్టం గొప్ప మైలురాయి
- సీఐసీ వార్షిక సమ్మేళనంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, అక్టోబర్ 12:** సమాచారహక్కు చట్టం (ఆర్టీఐ) కింద దరఖాస్తు చేసే అవసరాన్ని తగ్గించేందుకు సాధ్యమైనంత ఎక్కువ సమాచారాన్ని ముందుగానే ప్రజాబాహుళ్యంలో ఉంచడమే మోదీ సర్కారు ఉద్దేశమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా చెప్పారు. శనివారం ఢిల్లీలో నిర్వహించిన కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) 14వ వార్షిక సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షా మాట్లాడుతూ.. 'ఆర్టీఐ దరఖాస్తు చేసేందుకు అనువైన వేదికలు ఉన్నప్పటికీ తక్కువ సంఖ్యలో దరఖాస్తులు నమోదయ్యాయంటే ప్రభుత్వం పనితీరు సంతృప్తికరంగా ఉన్నదని అర్థం. సమాచారం పొందేందుకు ఆర్టీఐ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని ప్రజలు భావించే వ్యవస్థను ప్రవేశపెట్టాలని మేం అనుకుంటున్నాం. హక్కులతో పాటు బాధ్యతలపైనా ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉన్నది. అకారణంగా ఆర్టీఐని ఉపయోగించకూడదు. పారదర్శకత కోసం మాత్రమే దాన్ని వాడాలి. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన డాష్‌బోర్డ్ వ్యవస్థ ద్వారా ప్రజలు ఆర్టీఐ దరఖాస్తు చేయకుండానే ఆన్‌లైన్ ద్వారా వివిధ పథకాల వివరాలు తెలుసుకోగలుగుతున్నారు. డాష్‌బోర్డ్‌తో సరికొత్త పారదర్శక యుగం మొదలైంది. ఆర్టీఐ ఉండాల్సిందే. అయితే పారదర్శకత విషయంలో చట్టానికంటే ప్రభుత్వం రెండడుగులు ముందుంది. ఆర్టీఐ అవసరం తక్కువగా ఉండేలా ప్రభుత్వం పాలనా విధులను పారదర్శకంగా నిర్వహిస్తున్నది. దేశ ప్రజాస్వామిక చరిత్రలో ఈ చట్టం గొప్ప మైలురాయి. పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంలో ఇది దోహదపడింది' అని అమిత్‌షా పేర్కొన్నారు. ప్రధాన సమాచార కమిషనర్ సుధీర్ భార్గవ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించేందుకు ఈ చట్టం వీలు కల్పించిందని, తద్వారా పరిపాలనలో ప్రజల భాగస్వామ్యం పెరిగిందని పేర్కొన్నారు.

## పంజాబ్‌లో ఉగ్రదాడికి కుట్రలు!

### పఠాన్‌కోట్, గురుదాస్‌పూర్‌లో హై అలర్ట్.. డ్రోన్ల కదలికలపై నిరంతర నిఘా

**గురుదాస్‌పూర్:** భారీ ఉగ్రదాడికి కుట్ర జరుగుతుందన్న నిఘా వర్గాల సమాచారం మేరకు పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంలో ఉండే పంజాబ్‌లోని పఠాన్‌కోట్, గురుదాస్‌పూర్ జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించారు. సరిహద్దు వెంబడి పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. శుక్రవారం ప్రారంభమైన ఈ సోదాలు మూడు రోజుల పాటు కొనసాగవచ్చని తెలుస్తున్నది. గత నెలలో పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న ఖలిస్థానీ ఉగ్ర సంస్థ పంజాబ్ సరిహద్దు ప్రాంతాలకు ఎనిమిది డ్రోన్ల ద్వారా సుమారు 80 కిలోల ఆయుధాలు, మందుగుండు సామగ్రిని తరలించినట్లు భద్రతా దళాలు ధ్రువీకరించిన సంగతి తెలిసిందే. అలాగే జైషే మహ్మద్, లష్కరే తాయిబాకు చెందిన ఉగ్రవాదులు సరిహద్దులగుండా పంజాబ్‌లోని చొరబడవచ్చని గత నెలలో ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) హెచ్చరించింది.

## మోదీ సోదరుడి కుమార్తె పర్సు దోపిడీ

### 50 వేల నగదు, రెండు ఫోన్లు, విలువైన పత్రాలు చోరీ.. ఢిల్లీలో ఘటన



**న్యూఢిల్లీ:** ప్రధాని మోదీ సోదరుడు ప్రహ్లాద్ మోదీ కుమార్తె పర్సును దొంగలు దోచుకున్నారు. పర్సులో రూ.50 వేల నగదు, రెండు మొబైల్ ఫోన్లు, విలువైన పత్రాలున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో శనివారం ఈ ఘటన జరిగింది. అమృత్‌సర్ నుంచి ఢిల్లీకి రైలులో వచ్చిన దమయంతి బెన్ మోదీ, ఉదయం 7 గంటలకు రైల్వే స్టేషన్ నుంచి ఆటోలో గుజరాత్ సమాజ్ భవన్‌కు చేరుకున్నారు. ఆమె ఆటో దిగగానే స్కూటర్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు చేతిలోని పర్సును లాక్కొని పారిపోయారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజల్, సీఎం అరవింద్ కేజ్రీవాల్ అధికార నివాసాలకు కూతవేటు దూరంలోని సివిల్ లైన్స్‌లో ఈ దొంగతనం జరిగింది. చోరీపై దమయంతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాయంత్రం విమానంలో తాను గుజరాత్‌కు వెళ్లాల్సి ఉన్నదని, ఇంతలో ఈ ఘటన జరిగిందని ఆమె పేర్కొన్నారు. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించామని, వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని నార్త్ డీసీపీ మౌనిక భరద్వాజ్ తెలిపారు. ఢిల్లీలో శాంతిభద్రతలు రోజురోజుకు దిగజారుతున్నాయని ఆమ్‌ఆద్మీ పార్టీ విమర్శించింది. ఢిల్లీలో శాంతిభద్రతలు కేంద్రం పరిధిలో ఉంటాయి.

## బస్సు లోయలో పడి 11 మంది మృతి

### 108 మందికి గాయాలు; నేపాల్‌లో దుర్ఘటన



**కాఠ్మండు:** నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు లోయలో పడిపోవడంతో 11మంది మరణించారు. 108 మంది గాయపడ్డారు. అధికారులు మాట్లాడుతూ హిందువుల ప్రముఖ పండుగ 'దషైన్'ను జరుపుకోవడానికి ప్రయాణికులు సింధూపల్‌చౌక్ నుంచి కాఠ్మండుకు బయలుదేరారని చెప్పారు. అయితే సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కడంతో మార్గమధ్యంలో 50 మీటర్లకుపైగా ఉన్న లోయలో బస్సు పడిపోయిందని తెలిపారు. దీంతో ఆరుగురు అక్కడికక్కడే మరణించారని, మిగిలిన ఐదుగురు దవాఖానకు తీసుకెళ్తుండగా ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు.

## 'బహిరంగ విద్వేషం' కలవరపెడుతున్నది!

### మూకదాడులపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా: నసీరుద్దీన్ షా



**ముంబై:** మూకదాడుల ఘటనలపై తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని బాలీవుడ్ నటుడు నసీరుద్దీన్ షా చెప్పారు. సమాజంలో నెలకొన్న 'బహిరంగ విద్వేషం' కలవరపెడుతున్నదని అన్నారు. దేశంలో పోలీసు హత్య కంటే గోహత్యలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని గతేడాది చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. శనివారం ఇండియా ఫిల్మ్ ప్రాజెక్ట్ సందర్భంగా నటుడు ఆనంద్ తివారీతో ఆయన సంభాషించారు. ప్రధానికి లేఖ రాసిన 49 మంది ప్రముఖులపై దేశ ద్రోహం కేసు నమోదుచేయడాన్ని ఖండించిన 180 మంది కల్చరల్ కమ్యూనిటీ సభ్యుల్లో నసీరుద్దీన్ ఒకరు.

## సరిహద్దు కాల్పుల్లో 10 మంది టర్కీ పౌరులు మృతి

**అకాకలి:** టర్కీ సరిహద్దు వెంట కుర్దిష్ ఉగ్రవాదులు శుక్రవారం జరిపిన కాల్పుల వల్ల 10 మంది టర్కీ పౌరులు మరణించారు. దీంతో గురువారం నుంచి జరుగుతున్న కాల్పుల వల్ల మరణించిన వారి సంఖ్య 17కు చేరుకుంది. అలాగే సిరియాలో శుక్రవారం టర్కీ సైనికులకు, సిరియా కుర్దిష్ పీపుల్స్ ప్రొటెక్షన్ యూనిట్స్‌కు మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు టర్కీ సైనికులు మరణించారు. సైనిక స్థావరంపైకి ఓ షెల్ దూసుకురావడంతో మరో ఇద్దరు టర్కీ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు.

## రూపాయికే వైద్య పరీక్షలు

- రూ.10కే భోజనం, పేద రైతులకు ఏడాదికి రూ.10వేలు
- శివసేన హామీలు; మేనిఫెస్టో విడుదల




**ముంబై:** రాష్ట్రవ్యాప్తంగా రూ.10కే ఆరోగ్యకరమైన భోజనాన్ని అందజేస్తామని, ఒక్క రూపాయికే ఆరోగ్య పరీక్షలు అందుబాటులోకి తీసుకొస్తామని శివసేన హామీ ఇచ్చింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఆ పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. 300 యూనిట్లలోపు కరెంటును వినియోగించే వారి బిల్లును 30శాతం తగ్గిస్తామని శివసేన హామీనిచ్చింది. పేద రైతులకు ఏడాదికి రూ.10,000 చొప్పున నగదు బదిలీ చేస్తామని పేర్కొంది. 10, 12వ తరగతి చదివే విద్యార్థులు మరాఠీ భాషలో 80 శాతానికిపైగా మార్కులు సాధిస్తే ప్రత్యేక స్కాలర్‌షిప్‌లను అందజేస్తామని ప్రకటించింది. ముంబై మెట్రో రైలు కార్పొరేషన్ అవసరాల నిమిత్తం ఆరే మిల్క్ కాలనీలో భారీగా చెట్ల నరికివేతను తాము వ్యతిరేకిస్తున్నామని మేనిఫెస్టోలో శివసేన వెల్లడించింది.

## ప్రభుత్వాన్ని నడుపుతారా? వంటశాలనా?: పవార్

**షోలాపూర్:** మహారాష్ట్రలో రూ.10కే భోజనాన్ని అందజేస్తామని శివసేన తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడంపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు (ఎన్సీపీ) శరద్‌పవార్ విమర్శలు గుప్పించారు. '1990లో రాష్ట్రంలో తొలిసారిగా శివసేన-బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. అప్పట్లో జుంకా-భకర్ (గ్రామీణ వంటకమైన రొట్టె, కూర్మ)ను అమ్మే కేంద్రాలను ఏర్పాటు చేశారు. తర్వాత వాటిని ఎత్తివేశారు. మళ్లీ ఇప్పుడు అలాంటి నాటకానికి శివసేన తెరలేపింది. రూ.10కే భోజనాన్ని అందజేస్తామని చెబుతున్నది. వాళ్లు ఒకవేళ అధికారంలోకి వస్తే ప్రభుత్వాన్ని నడుపుతారా? లేక వంటశాలను నడుపుతారా?' అని నిలదీశారు. శనివారం షోలాపూర్ జిల్లాలో ఎన్నికల సభలో ఆయన మాట్లాడారు.

# రూ.4 వేల కోట్లకుపైగా ఆస్తుల జప్తు

### బ్యాంక్ మోసం కేసులో భూషణ్ స్టీల్‌పై ఈడీ దాడులు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 12:** బ్యాంక్ రుణం మోసానికి సంబంధించి నమోదు చేసిన మనీ లాండరింగ్ కేసులో భూషణ్ పవర్ అండ్ స్టీల్ లిమిటెడ్ (బీపీఎస్ఎల్)కు చెందిన రూ.4 వేల కోట్లకుపైగా ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసింది. శనివారం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం భూమి, భవంతి, ఒడిషాలోని ప్లాంట్, అందులోని యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.4,025.23 కోట్లుగా ప్రకటించారు. ఈ కేసులో ఇదే తొలి అటాచ్‌మెంట్ అవగా, మరిన్ని జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను అక్రమ మార్గాల్లో బీపీఎస్ఎల్ మళ్లించిందని ఈడీ ఆరోపిస్తున్నది. ఇదిలావుంటే బీపీఎస్ఎల్ కోసం జేఎస్‌డబ్ల్యూ స్టీల్ దాఖలు చేసిన బిడ్‌ను ఆలస్యం కాకుండా ఆమోదించాలని రుణదాతలు నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ)ను కోరారు. రూ.19,350 కోట్లతో బీపీఎస్ఎల్‌ను కొనుగోలు చేస్తామని జేఎస్‌డబ్ల్యూ ముందుకొచ్చింది. మరో రూ.350 కోట్లను నిర్వహణ రుణదాతలకు ఇస్తామన్నది. ఈ ఆఫర్‌కు గత నెల 5న ఎన్‌సీఎల్‌టీ అంగీకరించింది. దీనిపై సోమవారం విచారణ జరుగనున్నది.

## 'భారత్-చైనా బంధం బలోపేతం'

**చెన్నై, అక్టోబర్ 12:** ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ల సమావేశాన్ని భారత ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) స్వాగతించింది. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక బంధాల బలోపేతానికి ఈ సమావేశం ఎంతగానో దోహదపడగలదని ఎఫ్ఐఈవో అధ్యక్షుడు శరద్ కుమార్ సరఫ్ శనివారం ఓ ప్రకటనలో అభిప్రాయపడ్డారు. చైనాతో దేశ వాణిజ్యలోటు ఆందోళనకరంగా ఉందని, భారత్ నుంచి మరిన్ని ఎగుమతులు చైనాకు జరుగాల్సిన అవసరం ఉందన్నారు. గత ఆర్థిక సంవత్సరం కేవలం 53 బిలియన్ డాలర్లుగానే ఉందని గుర్తు చేశారు.

# ఆర్బీఐతో చర్చించాం

**ఖాతాదారుల ఇబ్బందులు తొలుగుతాయ్ • పీఎంసీ బ్యాంక్ సంక్షోభంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 12:** పంజాబ్ అండ్ మహారాష్ట్ర కో-ఆపరేటివ్ (పీఎంసీ) బ్యాంక్ ఖాతాదారులకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భరోసా ఇచ్చారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్‌తో తాను మాట్లాడానని, ఖాతాదారుల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారని ట్విట్టర్ ద్వారా శనివారం మంత్రి తెలియజేశారు. రికార్డు స్థాయికి పెరిగిన మొండి బకాయిలు (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ), హెచ్‌డీఐఎల్‌తో బ్యాంక్ అధికారులు కుమ్మక్కై పెద్ద ఎత్తున రుణాలను మంజూరు చేసిన నేపథ్యంలో ఆర్బీఐ పీఎంసీపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. దీంతో డిపాజిట్ల ఉపసంహరణలపై రూ.25 వేల పరిమితి పెట్టారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఖాతాదారులు ఆందోళన బాట పట్టిన నేపథ్యంలో మంత్రి ఈ మొత్తం వ్యవహారంపై ఆరా తీశారు. పీఎంసీ బ్యాంక్ నుంచి నిర్మాణ రంగ సంస్థ హెచ్‌డీఐఎల్ గ్రూప్, దాని అనుబంధ సంస్థలు మొత్తం 44 రుణాలు తీసుకున్నాయి. గత నెల 19 నాటికి వీటి విలువ రూ.6,500 కోట్లుగా ఉన్నది. బ్యాంక్ మొత్తం రుణాల్లో (రూ.8,880 కోట్లు) ఇది దాదాపు 73 శాతానికి సమానం. అయితే హెచ్‌డీఐఎల్ రుణాలు మొండి బకాయిలుగా మారుతున్నా.. పీఎంసీ బ్యాంక్ పెద్దలు కొత్త రుణాలను ఇస్తూ పోయారని, దీనివల్ల బ్యాంక్‌కు గడిచిన 11 ఏండ్లలో రూ.4,355 కోట్ల నష్టం వాటిల్లిందని పోలీసుల ఎఫ్ఐఆర్ ఆధారంగా తెలుస్తున్నది. బ్యాంక్ మాజీ మేనేజ్‌మెంట్, హెచ్‌డీఐఎల్ డైరెక్టర్లపై ముంబై పోలీసులు కేసు నమోదు చేయగా, ఓ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) కూడా నియమించిన సంగతీ విదితమే. ఇప్పటికే బ్యాంక్ చైర్మన్, ఎండీలతోపాటు హెచ్‌డీఐఎల్ ప్రమోటర్లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

### కట్టుదిట్టం చేస్తాం

పీఎంసీ బ్యాంక్ కుంభకోణం నేపథ్యంలో బహుళ రాష్ట్ర సహకార బ్యాంకుల కార్యకలాపాల పరిశీలనకు ఆర్థిక సేవలు, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శులు, ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ త్వరలోనే సమావేశం అవుతారని మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా తెలిపారు. ఏవైనా చట్ట సవరణలు ఉంటే సూచిస్తారని చెప్పారు. రాబోయే శీతాకాల సమావేశాల్లో వీటిని పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇంతకుముందు పీఎంసీ బ్యాంక్ వ్యవహారంలో తాము నేరుగా జోక్యం చేసుకోబోమని, సహకార బ్యాంకులు ఆర్బీఐ పర్యవేక్షణలో నడుస్తాయని మంత్రి అన్నది తెలిసిందే. అయినప్పటికీ అసలు ఏం జరుగుతున్నదన్నది తెలుసుకోవడానికి గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖలతో కలిసి పనిచేయాలని ఆర్థిక మంత్రిత్వ శాఖలోని కార్యదర్శులను ఆదేశించినట్లు మంత్రి స్పష్టం చేశారు.

# సంధి కుదిరింది



- చైనాతో అమెరికా తొలి దశ వాణిజ్య ఒప్పందం
- రైతులకు గొప్ప లాభమన్న ట్రంప్

**వాషింగ్టన్/బీజింగ్, అక్టోబర్ 12:**

ఏడాదికిపైగా కొనసాగిన అమెరికా-చైనా వాణిజ్య యుద్ధానికి తాత్కాలికంగా బ్రేకులు పడ్డాయి. చైనాతో తొలి దశ ట్రేడ్ డీల్ కుదిరిందని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. చైనా ఉప ప్రధాని లూ హీతో సమావేశం అనంతరం వైట్‌హౌజ్‌లో విలేకరులతో మాట్లాడుతూ మేధో సంపత్తి, ఆర్థిక సేవలపై ఒప్పందం కుదిరిందని చెప్పారు. ఎంతో సమగ్రమైన ఈ సంధితో రైతులకూ గొప్ప లాభాలున్నాయన్న ఆయన 40-50 బిలియన్ డాలర్ల విలువైన వ్యవసాయోత్పత్తులకు డిమాండ్ ఏర్పడిందని, రైతులు ఇందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అమెరికా నుంచి చైనా 17 బిలియన్ డాలర్ల విలువైన వ్యవసాయోత్పత్తులనే కొనుగోలు చేస్తున్నదని, ఈ ఒప్పందం నేపథ్యంలో 40-50 బిలియన్ డాలర్ల కొనుగోళ్లకు మార్గం సుగమమైందన్నారు. కాబట్టి రైతులు మరింత వ్యవసాయ భూమిని సమీకరించుకోవాలని, భారీ ట్రాక్టర్లను వినియోగించాలని సూచించారు. ఇదిలావుంటే రెండో దశ వాణిజ్య ఒప్పందంలో చైనా టెక్నాలజీ దిగ్గజం హువావీపై నిషేధం అంశం ప్రస్తావనకు వచ్చే వీలుందని ట్రంప్ సర్కారు సంకేతాలిస్తున్నది. తొలి దశ డీల్ పూర్తయిన వెంటనే రెండో దశ డీల్‌కు వెళ్తామని అమెరికా ఆర్థిక మంత్రి స్టీవెన్ మ్నూచిన్ తెలిపారు. కాగా, తాజా డీల్‌తో ఈ నెల చైనాపై ట్రంప్ విధిస్తామన్న సుంకాలు వాయిదా పడనున్నాయి. అమెరికాలోకి వస్తున్న చైనా దిగుమతుల్లో మరో 250 బిలియన్ డాలర్ల విలువైన వాటిపై సుంకాలను పెంచాలని ట్రంప్ నిర్ణయించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ డీల్‌తో న్యూయార్క్ స్టాక్ మార్కెట్ కూడా లాభాల్లో పరుగులు తీస్తున్నది. ఈ రెండు అగ్ర దేశాల మధ్య నెలకొన్న సుంకాల సమరం.. అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లనేగాక ప్రపంచ ఆర్థిక వ్యవస్థనూ దెబ్బ తీసిన విషయం తెలిసిందే.

### స్వాగతించిన కంపెనీలు

అమెరికా-చైనా వాణిజ్య ఒప్పందాన్ని వ్యాపార, పారిశ్రామిక వర్గాలు స్వాగతించాయి. గత 15 నెలలుగా నడుస్తున్న వాణిజ్య యుద్ధానికి తెరపడిందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశాయి. చైనా నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న స్మార్ట్‌ఫోన్లు, ఇతర 160 బిలియన్ డాలర్ల విలువైన వస్తూత్పత్తులపై డిసెంబర్‌లో 15 శాతం సుంకం వేస్తామన్న ట్రంప్ ప్రకటనా వెనుకకు పోవాలని, రెండో దశ ఒప్పందం కూడా కుదురాలని ఆకాంక్షించారు. మొదటి డీల్‌తో వ్యవసాయ సంస్థలకు గొప్ప లాభం చేకూరిందన్నారు.




ఐఎస్‌బీలో బ్లాక్ చైన్ డిస్ట్రిక్ట్ లోగో, వెబ్‌సైట్‌ల ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడుతున్న జయేశ్ రంజన్

# ఇన్నోవేషన్ హబ్‌గా తెలంగాణ

### ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ రాష్ట్రం ఇన్నోవేషన్‌కు హబ్‌గా మారిందని ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఐఎస్‌బీలో బ్లాక్ చైన్ డిస్ట్రిక్ట్ లోగో, వెబ్‌సైట్‌లను నీతి అయోగ్ సలహాదారు అన్నరాయ్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్లాక్ చైన్ టెక్నాలజీ ప్రభావం ప్రస్తుతం అంతంతమాత్రంగానే ఉన్నా.. రాబోయే రోజుల్లో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. దీని అభివృద్ధికి కావాల్సిన ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు వెళ్తున్నారని వివరించారు.

# మాకొద్దీ లిబ్రా కాయిన్

### ఫేస్‌బుక్ డిజిటల్ కరెన్సీకి దూరమైన మరిన్ని సంస్థలు

**శాన్‌ఫ్రాన్సిస్కో, అక్టోబర్ 12:** ఫేస్‌బుక్ డిజిటల్ కరెన్సీ.. మరిన్ని సంస్థలకు దూరమైంది. ప్రతిపాదిత ఈ లిబ్రా క్రిప్టోకరెన్సీపై ప్రపంచవ్యాప్తంగా రెగ్యులేటర్ల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో వీసా, మాస్టర్‌కార్డ్, ఈబే, స్ట్రిపే తదితర సంస్థలు లిబ్రా అసోసియేషన్‌లో సభ్యత్వాన్ని విరమించుకున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అసోసియేషన్‌లో చేరాలనుకోవడం లేదని ఓ ఈ-మెయిల్‌లో క్రెడిట్ కార్డ్ దిగ్గజం మాస్టర్ కార్డ్ తెలిపింది. మరో క్రెడిట్ కార్డ్ దిగ్గజ సంస్థ వీసా సైతం ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. ప్రస్తుత పరిస్థితులను గమనిస్తున్నామని, నిర్ణయాన్ని ప్రకటిస్తామంటూ లిబ్రాతో భాగస్వామ్యంపై సమాధానాన్ని దాటవేసింది. ఇక లిబ్రా అసోసియేషన్ లక్ష్యాలను తాము గౌరవిస్తామని అంటూనే.. సంఘంలో వ్యవస్థాపక సభ్యత్వంపై పునరాలోచిస్తామని స్పష్టం చేసింది. మరికొన్ని సంస్థలూ ఇదే తరహా అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయి.

# హైదరాబాద్‌లో స్లీప్‌వెల్ వరల్డ్




**హైదరాబాద్, అక్టోబర్ 12:** ప్రముఖ పరుపుల తయారీదారు స్లీప్‌వెల్.. గచ్చిబౌలీలో తమ కొత్త తరం షోరూంను తెరిచింది. భారతీయ పరుపుల పరిశ్రమలో ఓ నూతన రిటైల్ అనుభూతికి స్లీప్‌వెల్ వరల్డ్ నాంది పలుకుతుందన్న విశ్వాసాన్ని ఈ సందర్భంగా ఓ ప్రకటనలో సంస్థ వ్యక్తం చేసింది. క్షణం తీరిక లేని ఈ యాంత్రిక జీవనంలో నిద్రకున్న ప్రాముఖ్యత, ఆరోగ్యానికి దాని అవసరం తదితర అంశాలు కొనుగోలుదారులకు ఈ స్టోర్ సందర్శనతో తెలుస్తాయన్నది. శీలా గ్రూప్‌నకు చెందిన స్లీప్‌వెల్ బ్రాండ్.. దేశీయ ప్రధాన పాలీయురేతేన్ ఫోమ్ తయారీదారు. దేశవ్యాప్తంగా 12 ఉత్పాదక కేంద్రాలు, 100కుపైగా పంపిణీదారులు, 6,500లకుపైగా డీలర్లు దీని సొంతం. ఆటోమొబైల్, షూస్, దుస్తులు, ప్యాకేజింగ్ తదితర రంగాల్లోనూ దీన్ని వాడుతున్నారు.

# 'లాట్'లో వన్‌ప్లస్ 7టీ ప్రో

**హైదరాబాద్, అక్టోబర్ 12:** ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మొబైల్ రిటైల్ రంగంలో దూసుకుపోతున్న లాట్ మొబైల్స్.. వన్‌ప్లస్ స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలను ప్రారంభించింది. వన్‌ప్లస్ 7టీ ప్రో మోడల్ కొనుగోలుపై రూ.3 వేల హెచ్‌డీఎఫ్‌సీ క్యాష్‌బ్యాక్ ఉంటుందని సంస్థ ప్రకటించింది. సులభ నెలసరి వాయిదాలపైనా ఎటువంటి అదనపు చార్జీలు ఉండబోవని తెలియజేసింది. 6.67 అంగుళాల స్క్రీన్, 90 హెడ్జ్ ఫ్లూయిడ్ డిస్‌ప్లే, క్వాల్‌కమ్ స్నాప్‌డ్రాగన్ 855 ప్లస్ చిప్‌సెట్, 8జీబీ మెమరీ, 256 జీబీ స్టోరేజ్, 48 మెగాపిక్సల్ అల్ట్రా వైడ్ ట్రిపుల్ కెమెరా, 3డీ కార్నింగ్ గొరిల్లా గ్లాస్ ఈ వన్‌ప్లస్ 7టీ ప్రో స్మార్ట్‌ఫోన్ ప్రత్యేకతలు.

www.prabhakarreddymatrimony.com
22 సంవత్సరాల అనుభవం అన్ని కులములు 1వ, 2వ, లేట్, India/Abroad
Email: prabhakarpinnama@gmail.com
P. Prabhakar Reddy, M.Com., L.B. Nagar, Hyderabad
Cell No. 9391198332 (W) 9059430595
Branch Office: దిల్‌సుఖ్‌నగర్, సెల్ నం: 63008 65815
www.bcmatrimony.in - 8919664670
రైతు బిడ్డలకు ఉచితంగా సంబంధాలు చూపబడును



**వధువు కావలెను**

★రెడ్డి: 28Y/ 5'10"/MS-USA/ SWE/ 130K/ 20Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 5'11"/MS-USA/ SWE/ 120K, 15Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 5'10"/B.Tech/ SWE/ 70,000 P/M/ 20Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 28Y/ 5'9"/M.Tech/ SWE/ 80,000 P/M/ 25Cr ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 5'9"/MBBS/ Doctor/ 1 Lksh P/M/ 15Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 5'11"/MBBS/ Doctor/ 2 Lksh P/M / 20Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు: 28Y/ 5'10"/M.Tech/ SWE/ 50,000 P/M, 4Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★పద్మశాలి: 27Y/ 5'9"/B.Tech/ SWE/ 40,000 P/M / 3Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★ముదిరాజ్: 27Y/ 5'8"/Degree/ Pvt Job/ 25,000 P/M/2Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★గౌడ్స్: 28Y/ 5'9"/B-tech/ SWE/ 35,000 P/M / 2Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★యాదవ్: 27Y/ 5'8"/Degree/ Pvt job/ 20,000 P/M /2Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★వెలమ: 28Y/ 5'8"/B-tech/ SWE/ 30,000 P/M/ 3Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★బ్రాహ్మణ్: 29Y/ 5'10"/Degree/Pvt Job/35,000 P/M / 4Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★విశ్వ బ్రాహ్మణ్: 27Y/ 5'9"/B-tech/SWE/30,000 P/M / 3Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★ST:– 28Y/ 5'9"/MS-USA/ SWE/ 100K / 3Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★SC మాదిగ: 26Y/ 5'8"/B-tech/ SWE/ 30,000P/M /3Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★ముస్లిం: 28Y/ 5'8"/B.Tech/ SWE/ 30,000 P/M/ 2Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్లి: 32Y/ 5'11"/MS-USA/ SWE/ 120K/ 20Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్లి: 31Y/ 5'10"/Degree / Govt Job/ 70,000 P/M/ 6Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు రెండవ పెళ్లి: 30Y/ 5'9"/ MS-USA / SWE / 100K/ 10Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

**వరుడు కావలెను**

★రెడ్డి: 26Y/ 5'6"/MS-USA/ SWE/ 100K / 25Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 25Y/ 5'5"/MS-USA/ SWE/ 120K / 20Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 24Y/5'5"/M.Tech/Govt-job/ 70,000P/M/ 10Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 25Y/ 5'6"/B.Tech/ SWE/ 50,000 P/M / 10Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 26Y/ 5'5"/MBBS/ Doctor/ 16Lkshs P/A / 15Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 25Y/ 5'6"/MBBS/ Doctor/ 2Lksh P/A / 20Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★పద్మశాలి: 25Y/ 5'5"/B.Tech/ SWE / 40,000 P/M / 3Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు:24Y/ 5'4"/B.Tech/ Govt Job/ 50,000 P/M / 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★ముదిరాజ్: 23Y/ 5'4"/Degree/ PVT JOB/ 25,000 P/M / 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★యాదవ్: 24Y/ 5'3"/B.Tech/SWE / 20,000 P/M / 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★గౌడ్స్: 23Y/ 5'3"/Degree / Pvt Job/ 15,000 P/M / 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★బ్రాహ్మణ్: 25Y/ 5'5"/Degree/ Pvt Job / 20,000 P/M / 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★వెలమ: 24Y/ 5'4"/B-tech/ SWE/ 25,000 P/M / 3Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★ముస్లిం: 23Y/ 5'3"/B.Tech/ SWE/ 25,000 P/M / 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★వడ్డెర: 25Y/ 5'5"/B.Tech/ SWE/ 30,000 P/M / 3Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★ST : 23Y/ 5'4"/B-tech/ Govt Job/ 45,000 P/M 3Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★SC మాదిగ: 24Y/ 5'3"/Degree/ Pvt Job/ 20,000 P/M / 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్లి: 29Y/ 5'6"/B-tech / SWE/ 50,000 P/M/ 10Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్లి: 30Y/ 5'6"/Degree/ Govt Job / 70,000 P/M/ 15Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★పద్మశాలి రెండవ పెళ్లి: 28Y/ 5'5"/ B-tech /SWE/ 40,000 P/M/ 3Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

భ్రమరాంభ మ్యారేజ్ బ్యూరో
ఓన్లీ మున్నూరు కాపు
All over Telangana (Since:1996)
డాక్టర్స్/ఇంజనీర్స్/గౌట్/NRI/బిజినెస్
మీరు కోరిన పెళ్లి సంబంధాలకు
సంప్రదించండి. కరీంనగర్.
సెల్: 9948483542, 9515987410

మాల మహానాడు వివాహ ఐక్య వేదిక
ప్రభుత్వ ఆమోదితము 614/2011. ఆఫీస్: కరీంనగర్, హన్మకొండ, హైదరాబాద్
అన్ని కులాల (1, 2వ, లేట్/ఆలస్యమైన) పెళ్లి సంబంధాల కోసం సంప్ర.॥
ముందుగా రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి నమోదు చేసుకున్న కస్టమర్లకు 3 నెలల వ్యవధిలో పెళ్లి సంబంధాలు ఖచ్చితంగా కుదుర్చగలము.
సాగి సుమోహన్, రాష్ట్ర అధ్యక్షులు. జి. సరోజ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
9849009989, 9032727919, 9059126256

మాదిగ వివాహ పరిచయ వేదిక
1వ, 2వ సంబంధాలు :- ఫీజ్ రూ॥ 1000/-
తేది:20-10-2019, ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు
సుందరయ్య విజ్ఞాన్ కేంద్రం
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్
గంధం సుమన్ మ్యారేజ్ బ్యూరో
సెల్: 9154470121

కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో
అన్ని కులముల డాక్టర్స్/ఇంజనీర్స్/Govt. Job/NRI/ Business/Pharmacy/MBA/MCA/B.Ed/ప్రథమ మరియు డైవర్సీ/విడో సరైన జీవిత భాగస్వామి కొరకు సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో, P.No.178/1, రోడ్ నెం.6, ఎం.జె. కాలనీ (హనుమాన్ టెంపుల్, నియర్ గాయత్రినగర్), మౌలాలి, హైదరాబాద్-40, ఫోన్: 9100357969, 8106303155, 9640876803, 9391265304, 9392493009



కోట్ల శ్రీనివాస్

**వధువు కావలెను**

★కమ్మ: 30Y/ 5'9"/ MS/ USA/ 96000 K/PA వరునికి MS/ USA వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 9392493009

★బ్రాహ్మణ: 31Y/ 5'7"/ M.Tech/ P.hD/ Asst. Professor/ 60000 P/M వరునికి B.Tech/ M.Tech/ Degree/ PG వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 9392493009

★రజక: 31Y/ 5'8"/ M.CA/ SWE/ 17 Lakhs P/A వరునికి B.Tech/ M.Tech/ MBBS వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9392493009, 8106303155

★రజక: 29Y/ 5'8"/ B.Tech/ Govt. Job వరునికి B.Tech/ M.Tech/ MBBS వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9392493009, 9100357969

★రజక: 29Y/ 5'8"/ MBBS/ PG వరునికి MBBS/ PG వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009

★రజక: 31Y/ 5'10"/ BDS/ Own Clinic వరునికి డిగ్రీ/ PG అందమైన వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009

★అన్ని కులముల డాక్టర్స్/ ఇంజనీర్స్/ Abroad/ Govt. Job/ డైవర్సీ/ విడో వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 9392493009

★క్రిష్టియన్ వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 9392493009

★మాల/ మాదిగ/ క్రిష్టియన్/ హిందూ వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009

★నాయుడు/ కమ్మ/ రెడ్డి/ వెలమ/ యాదవ/ గౌడ్/ పద్మశాలి/ ముదిరాజ్/ బెస్త వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 8106303155

**వరుడు కావలెను**

★కాపు: 31Y/ 5'5"/ B.Tech/ Cast No Bar వధువుకు USA/ SWE/ Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 8106303155, 9392493009

★కమ్మ: 31Y/ 5'4"/ B.Tech/ BITS Pilani/ 40 Lakhs P/A వధువుకు M.Tech/ MS/ SWE/ Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009, 9100357969

★రజక: 25Y/ 5'4"/ M.Tech/ IIT వధువుకు M.Tech/ MS/ USA వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009, 9100357969

★రజక: 26Y/ 5'2"/ IIM/ 18 Lakhs P/A వధువుకు B.Tech/ M.Tech/ Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009, 9391265304

★రజక: 23Y/ 5'3"/ B.Tech/ అందమైన వధువుకు B.Tech/ M.Tech/ Govt. Job/ SWE వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009, 9391265304

★బ్రాహ్మణ/ మున్నూరుకాపు/ విశ్వబ్రాహ్మణ/ కుమ్మరి/ నాయిబ్రాహ్మణ/ రజక/ బెస్త వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9392493009, 9391265304

★ముదిరాజ్ వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009, 9100357969

★రజక డాక్టర్స్/ ఇంజనీర్స్/ Govt. Job/ Abroad/ B.Ed/ MBA/ వ్యాపారస్తులు/ Political వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 9392493009

★రజక: 27Y/ 5'3"/ B.Tech (IT)/ 20000 P/M వధువుకు B.Tech/ M.Tech/ SWE వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009

★రజక: 31Y/ 5'7"/ MS/ USA వధువుకు MS/USA వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 9392493009

వైష్ణవి ఆర్యవైశ్య మ్యారేజ్ బ్యూరో
అందమైన ఆర్యవైశ్య వధూవరులకు సంప్రదించండి:
G-7, B-Block, Alliance Building, Beside Natraj Theatre, Opp: Mahbub College, Secunderabad-500 003.
Ph: 040-66512299, Cell:98493 52215
9849234728, 9246182216, 9966002215
www.vaishnaviaryavysa.com
vaishnavi_marriage@yahoo.co.in
e-mail: srinivasguptaoo@gmail.com

**వధువు కావలెను**

★ఆర్యవైశ్య Doctor: 28/ 5'10"/ M.S/ General/ Own Hospital / 10 Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 31/ 5'10"/ M.S. General/ 18 Lakhs PA/ 50 Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 26/ 6'0/ B.Tech/KITS/ M.S/ M.Tech/ MNC/Delhi/ 15 Lakhs PA/ 50 Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 25/ 5'11"/ Own Business/ 40 Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 26/ 5'10"/ MS/ MNC/ MICRO SOFT/USA/ 100 Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 25/ 5'9"/ MS/Australia/ 90K/5 0 Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య: 30/ 6'0"/ MS/ CITIZEN/ 140K/ 30 Cr./ USA వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 27/ 5'5"/ CA/ OWN PRACTICE/15 Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య Doctor: 27/ 5'7"/ D.M./ Kerala/30 Cr.వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 31/ 5'7"/ MNC/ Australia/ 80K / 10 Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

**వరుడు కావలెను**

★ఆర్యవైశ్య అందమైన Doctor: 24/ 5'2"/ MS General/ Wanted Doctor/ వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య అందమైన Doctor: 25/ 5'4"/ B.D.S/ Hyd Job/ 5 Cr. వధువుకు తగిన వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 22/ 5'4"/ BBA/ 5 Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 27/ 5'1"/ M.Tech/ BITS MNC/Bangalore/ 18 Lakhs/PA/1 Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య: 31/ 5'6"/ B.E.MBA/Fair/ 3 Cr, వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 27/ 5'4"/ CA/ V.Fair/ 5 Cr వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 25/ 5'5"/ B.Arch/ OWN BUSINESS/ 2 CR వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 27/ 5'1"/ M.S./ Hyd/ V.Fair/ 3 Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 27/ 5'1"/ M.S./U.S.A/ Citizen/ 140K/ 10Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : 22/ 5'5"/ B.Tech/MNC/ Software/Bangaloor/ 6 Lakhs PA/ 3 Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

బాబురావు మ్యారేజ్ బ్యూరో
మాల, మాదిగ స్పెషల్: IAS, IPS, IRS, IES, Doctors, SWE, Govt.Job, విదేశీ, సంబంధాలకై సంప్రదించండి : H.No. 33-6-556, రంగశాయిపేట్, వరంగల్, జగిత్యాల, HYD. 7893013265, 9966621170.

**వరుడు కావలెను**

★మాదిగ హిందూ: Age: 27, Ht: 5'.6", R&B-A.E.E, Age: 25, Ht: 5'.3", B.Tech, MBA, SWE 18 లక్షలు, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9966621170.

★మాల హిందూ: Age: 27, Ht: 5'.5", MD.Pediatrics, Age: 28, Ht: 5'.3", MS.OBG, Age: 28, Ht: 5'.5", MD. Dermatology, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265

★మాదిగ క్రిష్టియన్: Age: 24, Ht: 5.3", R.W.S.-A.E.E, Age: 30, Ht: 5'.4", Group-I Officer, Age: 29, Ht: 5'.6", MS. General Surgeon, వధువులకు తగిన వరులు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ హిందూ: Age: 25, Ht: 5.3", TS. Genco-A.E, Age: 26, Ht: 5.5", GHMC-A.E.E, Age: 26, Ht: 5.5", RWS-A.E.E, వధువులకు తగిన వరులు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ: Age: 28, Ht: 5.3", irrigation-A.E.E, Age: 25, Ht: 5.5", RWS-A.E.E, Age: 26, Ht: 5.3", B.Tech, USA H+1, వధువులకు తగిన వరులు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ హిందూ : Age: 26, Ht: 5.'3", B.Tech(IIT), Scientist (ISRO), Age: 26, Ht: 5'.4", B.Tech, MS. USA H+1, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265.

★మాల క్రిష్టియన్ : Age: 27, Ht: 5'.4", B.Tech, LIC-AAO, Age: 26, Ht: 5'.6", B.Tech, I.B.Officer, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ క్రిష్టియన్: Age: 28, Ht: 5.3", Syndicate Bank-P.O, Age: 27, Ht: 5.4", SBI-P.O, వధువులకు తగిన వరులు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ: రెండవ సంబంధం: Age: 32, Ht: 5'.4", B.Tech, I.R.S.-Income Tax కమీషనర్, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ : Age: 29, Ht: 5.'4", M.Sc, S.I. సివిల్, Age: 28, Ht: 5'.3", M.Sc, A.O., వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9966621170.

**వధువు కావలెను**

★మాల క్రిష్టియన్: Age: 29, Ht: 5.'9", B.Tech(IIT), CA, SWE 45లక్షలు, Age: 28, Ht: 5'.9", B.Tech(IIT), IES Railway, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ:- Age: 27, Ht: 5'.6", B.Tech (IIT), IRS, Age: 26, Ht: 5'.9", B.Tech (IIT), MBA (IIM), BPCL-Manager, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ: Age: 32, Ht: 5.9", IAS-Collector, Age: 32, Ht: 5.6", IRTS, Age: 30, Ht: 5.7", IRS, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల క్రిష్టియన్ : Age: 28, Ht: 5'.9", I.R.S, Age: 27, Ht: 5.'9", B.Tech(IIT), MBA(IIM), 30లక్షలు, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ: Age: 29, Ht: 5.8", MD. General Medicine, Super Speciality, Age: 29, Ht: 5.7", MD. Peadiatrics, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ హిందూ: Age: 29, Ht: 5'.9", MD. General Medicine, Age: 28, Ht: 5.'6", TS. Transco-A.E, Age: 28, Ht: 5.7", R.W.S-A.E.E, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ హిందూ:- Age: 30, Ht: 5'.7", SBI-Manager, Age: 29, Ht: 5'.7", B.Tech(IIT), MBA(IIM), SWE 25లక్షలు, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ క్రిష్టియన్:- Age: 26, Ht: 5'.10", Scientist (ISRO), Age: 30, Ht: 5'.9", Syndicate Bank-Manager, Age: 29, Ht: 5'.9", B.Tech(IIT), MBA(IIM), 20లక్షలు, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ:- Age: 32, Ht: 5'.8", B.Tech, I.A.S-Collector, Age: 30, Ht: 5'.8", MBBS, IPS-SP, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ:- Age: 28, Ht: 5'.9", T.S.Genco-A.E, Age: 30, Ht: 5'.8", SBI-Manager, Age: 27, Ht: 5'.9", B.Tech(IIT), MBA(IIM), SWE 25లక్షలు, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.



# కిప్‌చోగె కమాల్

42 కిలోమీటర్ల దూరాన్ని రెండు గంటల్లోపే పూర్తి చేసిన కెన్యా అథ్లెట్

**1:59:40.2**



పరుగు పూర్తి చేసిన అనంతరం తన రికార్డు టైమింగ్‌ను చూపిస్తున్న కెన్యా మారథాన్ రన్నర్ కిప్‌చోగె

**వియన్నా (ఆస్ట్రియా):** వారం రోజుల క్రితం ఆస్ట్రియా గడ్డపై చరిత్ర తిరగరాస్తా అని ప్రకటించిన ఒలింపిక్ చాంపియన్, కెన్యా మారథాన్ రన్నర్ ఎలిడ్ కిప్‌చోగె.. చెప్పిన మాటలను చేతల్లో చూపెట్టాడు. మానవమాత్రులకు అసాధ్యమనుకున్న ఫీట్‌ను తన పేరిట లిఖించుకున్నాడు. రెండు గంటల్లోపే (గంటా 59 నిమిషాల 40.2 సెకన్లు) మారథాన్ (42.195 కిలోమీటర్లు) పరుగు పూర్తి చేసి యావత్ ప్రపంచంతో శభాష్ అనిపించుకున్నాడు. 'మానవ శక్తికి హద్దులు లేవు. అందుకు నేనే ఉదాహరణ. ఈ పరుగుతో ప్రజల్లో చైతన్యం నింపాలనుకున్నా. రెండు గంటల్లోపు మారథాన్ పూర్తిచేసిన తొలి వ్యక్తిని నేనే. మనమంతా ఈ ప్రపంచాన్ని అందమైన, శాంతికాముక లోకంగా తీర్చిదిద్దాలి' అని పరుగు అనంతరం అన్న కిప్‌చోగె తన సందేశంతోనూ అందరి మన్ననలు అందుకున్నాడు. దారి పొడవునా కెన్యా దేశస్తుల జయజయధ్వానాల మధ్య పరుగు కొనసాగించిన 34 ఏండ్ల కిప్‌చోగె.. చిరునవ్వుతో ఫినిష్ లైన్ దాటాడు. ఇప్పటికే 2 గంటల 1 నిమిషం 39 సెకన్లతో అత్యంత తక్కువ సమయంలో మారథాన్ పూర్తిచేసిన రన్నర్‌గా ప్రపంచ రికార్డు సొంతం చేసుకున్న కిప్‌చోగె.. ఇప్పుడు తన బెస్ట్ టైమింగ్‌ను మరో 2 నిమిషాలు మెరుగు పర్చుకున్నాడు. అయితే ప్రాటర్ పార్క్‌లో ప్రత్యేకంగా సిద్ధం చేసిన ట్రాక్‌పై పరుగెత్తడంతో దీనికి రికార్డుల్లో చోటు దక్కలేదు. మామూలు మారథాన్ రన్నింగ్ ట్రాక్‌లతో పోల్చుకుంటే.. తక్కువ మలుపులు, గాయాలయ్యే అవకాశాల్లేని ట్రాక్ కావడంతో అంతర్జాతీయ అథ్లెటిక్ సమాఖ్య (ఐఏఏఎఫ్) దీనికి అధికారిక గుర్తింపు ఇవ్వలేదు. కాగా ఈ పరుగులో కిప్‌చోగె సగటున 2 నిమిషాల 50 సెకన్లకు ఒక కిలోమీటర్ చొప్పున పరుగెత్తడం విశేషం.

# కాంస్యంతో మెరిసిన శ్రీశ్వాన్

**ప్రపంచ యూత్ చెస్ చాంపియన్‌షిప్**



**ఎల్లారెడ్డి, నమస్తే తెలంగాణ:** తెలంగాణ యువ చెస్ ప్లేయర్ మర్లశికారి శ్రీశ్వాన్ మరోమారు సత్తాచాటాడు. ముంబైలో జరిగిన వరల్డ్ యూత్ చెస్ చాంపియన్‌షిప్‌లో శ్రీశ్వాన్ కాంస్య పతకంతో మెరిశాడు. అండర్-14 విభాగంలో బరిలోకి దిగిన శ్రీశ్వాన్ మొత్తం 11 రౌండ్లలో ఎనిమిది పాయింట్లు సొంతం చేసుకుని మూడో స్థానంలో నిలిచాడు. టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన ఈ కామారెడ్డి కుర్రాడు ప్రత్యర్థులకు దీటైన సవాలు విసురుతూ పతకం సొంతం చేసుకున్నాడు. ఇదే విభాగంలో భారత్‌కు చెందిన శ్రీహరికి రజత పతకం దక్కింది. వరల్డ్ యూత్ చెస్ టోర్నీలో శ్రీశ్వాన్ ఆటతీరును స్థానికులు అభినందించారు. ఎనిమిదో ఏట నుంచి చెస్ ఆడుతున్న ఈ యువ సంచలనం అంచలంచెలుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలతో మెరుస్తున్నాడు. మరోవైపు రాష్ట్ర యువ చెస్ క్రీడాకారిణి బేబి సరయు ఎనిమిదో స్థానంతో సంతృప్తి పడింది. తనకంటే మెరుగైన ర్యాంకర్ అంతర్జాతీయ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్(మహారాష్ట్ర)ను ఓడించిన సరయు టోర్నీలో మొత్తంగా 186 ఎలో రేటింగ్ పాయింట్లను తన ఖాతాలో వేసుకుంది.


నమస్తే తెలంగాణ
ఆట
8
[ కరీంనగర్ ]
ఆదివారం 13 అక్టోబర్ 2019
WWW.NTNEWS.COM


# పుణెపై పట్టు

## దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ 275 ఆలౌట్
## సత్తాచాటిన అశ్విన్, ఉమేశ్.. భారీ లక్ష్య నిర్దేశనలో భారత్

**భారత బ్యాట్స్‌మెన్ పరుగుల పండుగ చేసుకున్న పిచ్‌పై సఫారీలు ఆపసోపాలు పడ్డారు. ఉమేశ్, షమీ పేస్‌కు.. అశ్విన్ టర్న్ తోడవడంతో దక్షిణాఫ్రికా కోలుకోలేకపోయింది. సీనియర్లు డుప్లెసిస్, డికాక్ కాస్త తెగువ చూపినా..అద్భుతాలు మాత్రం చేయలేకపోయారు. ఆఖర్లో కేశవ్ మహారాజ్, ఫిలాండర్ పోరాడటం వల్ల సరిపోయింది కానీ, లేకుంటే ఇప్పటికే మ్యాచ్ భారత్ వశమయ్యేదే. తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యం దక్కించుకున్న విరాట్ సేన నాలుగో రోజు ప్రత్యర్థిని ఫాలోఆన్ ఆడిస్తుందా.. లేక అలిసి ఉన్న బౌలర్లకు విశ్రాంతి నిచ్చేందుకు ఓ రెండు సెషన్ల పాటు బ్యాటింగ్ చేస్తుందా అనేదే ఇక తేలాల్సి ఉంది.**


వికెట్ తీసిన ఆనందంలో జట్టు సభ్యులతో అశ్విన్ (4/69)

**పుణె:** రెండో టెస్టుపై టీమ్‌ఇండియా పూర్తిగా పట్టుబిగించింది. బ్యాట్స్‌మెన్ వీరోచిత ఇన్నింగ్స్‌కు బౌలర్ల శ్రమ తోడవడంతో మ్యాచ్‌ను శాసించే స్థితిలో నిలిచింది. తొలిరోజే 3 వికెట్లు కోల్పోయిన దక్షిణాఫ్రికా శనివారం కూడా తమ వైఫల్యం కొనసాగించి.. చివరకు 105.4 ఓవర్లలో 275 పరుగులకు ఆలౌటైంది. 162 పరుగులకే 8 వికెట్లు కోల్పోయిన సఫారీలను.. చివర్లో కేశవ్ మహారాజ్ (132 బంతుల్లో 72; 12 ఫోర్లు), ఫిలాండర్ (192 బంతుల్లో 44 నాటౌట్; 6 ఫోర్లు) ఆదుకున్నారు. టీమ్‌ఇండియా ఇన్నింగ్స్ తేడాతో విజయం సాధిస్తుందనుకుంటే.. దక్షిణాఫ్రికా తోకతో కొట్టింది. వైజాగ్‌లో ముత్తుస్వామి, డెన్ పీట్ చూపిన తెగువను ఇక్కడ కేశవ్, ఫిలాండర్ రిపీట్ చేశారు. టాపార్డర్ బ్యాట్స్‌మెన్‌ను తలపిస్తూ 9వ వికెట్‌కు రికార్డు స్థాయిలో 109 పరుగులు జోడించారు. భారత గడ్డపై తొమ్మిదో వికెట్‌కు ఇది రెండో అత్యధిక భాగస్వామ్యం. గతంలో (2001, కోల్‌కతా టెస్టు) స్టీవ్ వా, గెలెస్పీ జంట 9వ వికెట్‌కు అత్యధికంగా 268 బంతులు ఎదుర్కొని 133 పరుగులు చేసింది. తాజా ఇన్నింగ్స్‌లో ఫిలాండర్, మహారాజ్ ద్వయం 259 బంతుల్లో 109 రన్స్ చేసింది. దీంతో భారత్‌కు 326 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. భారత బౌలర్లలో రవిచంద్రన్ అశ్విన్ (4/69), ఉమేశ్ యాదవ్ (3/37), మహమ్మద్ షమీ (2/44) రాణించారు.

**డుప్లెసిస్, డికాక్ పోరాటం**

ఓవర్‌నైట్ స్కోరు 36/3తో మూడో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికాకు ఆరంభంలోనే షాక్ తగిలింది. నైట్‌వాచ్‌మన్ నోర్జె (3)ను షమీ ఔట్ చేస్తే.. బౌండరీలతో జోరు కనబర్చిన డిబ్రుయన్ (30; 6 ఫోర్లు)ను ఉమేశ్ పెవిలియన్ బాట పట్టించాడు. దీంతో సఫారీలు 53 పరుగులకే సగం వికెట్లు కోల్పోయారు. ఈ దశలో కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ (117 బంతుల్లో 64; 9 ఫోర్లు, 1 సిక్స్), డికాక్ (31; 7 ఫోర్లు) సాధికారికంగా బ్యాటింగ్ చేశారు. ఆరంభంలో ఆచితూచి ఆడిన ఈ జోడీ.. కాస్త కుదురుకున్నాక ఎదురుదాడికి దిగింది. ఇషాంత్ ఓవర్‌లో డుప్లెసిస్ 2 ఫోర్లు బాదితే.. అశ్విన్ బౌలింగ్‌లో డికాక్ కూడా 2 బౌండ్రీలు కొట్టాడు. ముఖ్యంగా జడేజాను లక్ష్యంగా చేసుకొని విరుచుకుపడిన డుప్లెసిస్.. అతడి బౌలింగ్‌లో స్ట్రయిట్ సిక్సర్‌తో మరింత జోరు పెంచాడు. కాసేపటికి జడేజా వేసిన ఒకే ఓవర్‌లో మూడు ఫోర్లు బాదిన ఫాఫ్.. 64 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. అయితే ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని అశ్విన్ విడగొట్టాడు. ఆరో వికెట్‌కు 75 పరుగులు జోడించాక డికాక్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు.

**35 ఓవర్లు.. 61 పరుగులు**

లంచ్ తర్వాత ముత్తుస్వామి (7)ని జడేజా వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. భారత స్పిన్నర్లు కట్టుదిట్టమైన బంతులేయడంతో పరుగుల వేగం మందగించింది. ఒక వైపు డుప్లెసిస్ పోరాటం కొనసాగిస్తుంటే.. మరో ఎండ్‌లో ఫిలాండర్ అతడికి చక్కటి సహకారం అందించాడు. ఖాతా తెరిచేందుకు 22 బంతులు తీసుకున్న అతడు.. అచ్చమైన టెస్టు బ్యాట్స్‌మన్‌ను తలపించాడు. అయితే ఇన్నింగ్స్ భారాన్ని మోస్తున్న డుప్లెసిస్‌ను అశ్విన్ బోల్తా కొట్టించాడు. డుప్లెసిస్ ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో రహానె ఒడిసి పట్టుకున్నాడు. దీంతో ఇక దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ ముగిసినట్లే అనిపించినా.. టెయిలెండర్లు అనూహ్యంగా పోరాడారు. కేశవ్ మహారాజ్, ఫిలాండర్ భారత బౌలర్లను విసిగిస్తూ.. వికెట్ కోల్పోకుండా టీ విరామానికి వెళ్లారు.

**తొమ్మిదో వికెట్‌కు రికార్డు స్థాయిలో..**

చివరి సెషన్‌లో బంతి కాస్త టర్న్ అవుతున్నా.. సఫారీలు మాత్రం మొండిగా పాతుకుపోయారు. షమీ బౌలింగ్‌లో ఫిలాండర్ 2 ఫోర్లు కొడితే.. జడేజాకు కేశవ్ అదే శిక్ష వేశాడు. మహారాజ్ భుజం గాయంతో బాధపడుతున్నప్పటికీ.. నొప్పిని పంటి బిగువున పెట్టి పోరాడిన తీరు ఆకట్టుకుంది. దీంతో భారత కెప్టెన్.. అశ్విన్‌ను రంగంలోకి దింపాడు. అయితే బౌలర్‌తో సంబంధంలేకుండా విరుచుకుపడుతున్న కేశవ్.. యాష్ బౌలింగ్‌లోనూ రెండు బౌండరీలు బాది సుదీర్ఘ ఫార్మాట్‌లో తొలి హాఫ్ సెంచరీ నమోదు చేసుకున్నాడు. 9వ వికెట్‌కు 109 పరుగులు జోడించాక ఎట్టకేలకు అశ్విన్ ఈ జోడీని విడగొట్టాడు. లెగ్‌స్లిప్‌లో రోహిత్ శర్మ పట్టిన చురుకైన క్యాచ్‌కు కేశవ్ పెవిలియన్ బాటపట్టాడు. వీరిద్దరూ తొమ్మిదో వికెట్‌కు 43.1 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేయడం విశేషం. కాసేపటికే రబాడ (2)ను కూడా వికెట్ల ముందు దొరకబుచ్చుకున్న అశ్విన్.. దక్షిణాఫ్రికా పోరాటానికి తెరదించాడు. ఈ మ్యాచ్‌లో విరాట్ సేన ఇన్నింగ్స్ తేడాతో విజయం సాధించడం పక్కా అనుకుంటే.. ఆఖరి వరుస బ్యాట్స్‌మెన్ పోరాటం టీమ్ మేనేజ్‌మెంట్‌ను పునరాలోచనలో పడేసింది. ఇదే టార్గెట్‌తో ప్రత్యర్థిని ఫాలోఆన్ ఆడించాలా లేక బౌలర్లకు విశ్రాంతి నిస్తూ.. మరి కొన్ని పరుగులు జతచేసి సఫారీల ముందు కొండంత లక్ష్యాన్ని నిర్దేశించాలా అని జట్టు యాజమాన్యం ఆలోచిస్తున్నది.


కేశవ్ (72)

**4**

**ఈ మ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీయడం ద్వారా దక్షిణాఫ్రికాపై 50 వికెట్లు తీసిన నాలుగో భారత బౌలర్‌గా అశ్విన్ నిలిచాడు. కుంబ్లే (84), శ్రీనాథ్ (64), హర్భజన్ (60) ముందున్నారు.**

**326**

**సఫారీలపై భారత్‌కు లభించిన రెండో అత్యధిక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం. 2009-10 పర్యటనలో భాగంగా కోల్‌కతా టెస్టులో లభించిన 347 పరుగుల ఆధిక్యం టాప్‌లో ఉంది.**

### స్కోరు బోర్డు

**భారత్ తొలి ఇన్నింగ్స్:** 601/5 డిక్లేర్డ్, **దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్:** ఎల్గర్ (బి) ఉమేశ్ 6, మార్క్‌రమ్ (ఎల్బీ) ఉమేశ్ 0, డిబ్రుయన్ (సి) సాహా (బి) ఉమేశ్ 30, బవుమా (సి) సాహా (బి) షమీ 8, నోర్జే (సి) కోహ్లీ (బి) షమీ 3, డుప్లెసిస్ (సి) రహానే (బి) అశ్విన్ 64, డికాక్ (బి) అశ్విన్ 31, ముత్తుస్వామి (ఎల్బీ) జడేజా 7, ఫిలాండర్ (నాటౌట్) 44, కేశవ్ (సి) రోహిత్ (బి) అశ్విన్ 72, రబాడ (ఎల్బీ) అశ్విన్ 2, **ఎక్స్‌ట్రాలు:** 8, **మొత్తం:** 105.4 ఓవర్లలో 275 ఆలౌట్. **వికెట్ల పతనం:** 1-2, 2-13, 3-33, 4-41, 5-53, 6-128, 7-139, 8-162, 9-271, 10-275, **బౌలింగ్:** ఇషాంత్ 10-1-36-0, ఉమేశ్ 13-2-37-3, జడేజా 36-15-81-1, షమీ 17-3-44-2, అశ్విన్ 28.4-9-69-4, రోహిత్ 1-1-0-0.



### మొన్న కోహ్లీ.. నేడు రోహిత్..

వైజాగ్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత కెప్టెన్ విరాట్ కోహ్లీకి ఎదురైన అనుభవమే.. తాజా టెస్టులో రోహిత్ శర్మ చవిచూశాడు. మూడో రోజు ఆట కొనసాగుతున్న సమయంలో రక్షణ వలయాన్ని ఛేదించుకొని లోపలికి వచ్చిన ఓ అభిమాని రోహిత్ కాళ్లు మొక్కేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో అతడు ఒక్కసారిగా కాళ్లు పట్టుకొని లాగడంతో రోహిత్ కిందపడిపోయాడు. అయితే కామెంటరీ బాక్స్‌లో ఉన్న లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ మాత్రం ఈ సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'సెక్యూరిటీ సిబ్బంది ఉన్నది ఉచితంగా మ్యాచ్‌ను వీక్షించేందుకు కాదు. ప్రేక్షకుల కదలికలపై ఓ కన్నేసి ఉంచాల్సిందిమాని మ్యాచ్‌ను ఎంజాయ్ చేస్తుండటం వల్లే ఇలాంటి సంఘటనలలో పునరావృతం అవుతున్నాయి' అని సన్నీ అన్నాడు.

# శాంసన్ రికార్డుల డబుల్


శాంసన్ (212*)

**బెంగళూరు:** భారత యువ బ్యాట్స్‌మన్ సంజూ శాంసన్ విశ్వరూపం ప్రదర్శించాడు. దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో కేరళ తరఫున అజేయ ద్విశతకం సాధించడంతో పాటు లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మన్‌గా రికార్డు నమోదు చేశాడు. శనివారం ఇక్కడ గోవాతో జరిగిన మ్యాచ్‌లో శాంసన్ 129 బంతుల్లో 21 ఫోర్లు, 10 సిక్సర్లతో 212 పరుగులు చేయడంతో.. తొలుత బ్యాటింగ్ చేసిన కేరళ మూడు వికెట్లు కోల్పోయి 377 పరుగుల భారీ స్కోరు చేసింది. అతడికి తోడు సచిన్ బేబి (135బంతుల్లో 127) శతకంతో రాణించాడు. భారీ లక్ష్యఛేదనలో చతికిలపడ్డ గోవా 50 ఓవర్లలో 273పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో కేరళ 104 పరుగులు భారీ తేడాతో విజయం సాధించింది. లిస్ట్-ఏ క్రికెట్‌లో ద్విశతకం చేసిన ఎనిమిదో భారతీయుడిగా శాంసన్ నిలిచాడు. అలాగే లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యధిక స్కోరు నమోదు చేసిన వికెట్ కీపర్‌గా ఇంతకాలం ఉన్న పాక్ ఆటగాడు అబీద్ అలీ (209) కూడా వెనక్కినెట్టి శాంసన్ అగ్రస్థానంలో నిలిచాడు. అత్యంత వేగంగా 200 మార్కును అందుకున్న భారత బ్యాట్స్‌మన్‌గా రికార్డులకు ఎక్కడంతో పాటు మూడో స్థానంలో వచ్చి డబుల్ సెంచరీ చేసిన ఏకైక భారత ఆటగాడిగానూ ఘనత సాధించాడు.


కౌలాలంపూర్‌లో జరిగిన అంతర్జాతీయ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో పసిడి పతకం సాధించిన రజిత్‌సింగ్ సేథీని శనివారం అభినందిస్తున్న రాష్ట్ర యువజన, క్రీడాశాఖ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్

# ఫైనల్లో లక్ష్యసేన్



**అల్మెరె (నెదర్లాండ్స్):** భారత యువ షట్లర్ లక్ష్యసేన్ డచ్ ఓపెన్‌లో జోరు కనబరుస్తున్నాడు. బీడబ్ల్యూఎఫ్ సూపర్ సిరీస్-100 టోర్నమెంట్ పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. శనివారం జరిగిన సెమీఫైనల్లో లక్ష్యసేన్ 21-12, 21-9తో ఫెలిక్స్ (స్వీడన్)పై అలవోకగా గెలుపొందాడు. 33 నిమిషాల్లో ముగిసిన పోరులో వరుస గేమ్‌ల్లో విజృంభించిన లక్ష్య.. ఆదివారం జరుగనున్న ఫైనల్లో యుసుకె ఒండెరా (జపాన్)తో తలపడనున్నాడు. ఇటీవల బెల్జియం ఓపెన్ చేజిక్కించుకున్న లక్ష్యసేన్.. గతేడాది యూత్ ఒలింపిక్స్‌లో రజత పతకం నెగ్గడంతో పాటు వరల్డ్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో కాంస్యం కైవసం చేసుకున్నాడు. అంతకుముందు క్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 21-9, 21-16తో భారత్‌కే చెందిన రాహుల్ భరద్వాజ్‌పై గెలిచి సెమీస్‌లో అడుగుపెట్టాడు.


మేరీకోమ్

# పసిడి పోరుకు మంజు

- మేరీకోమ్‌తో పాటు మరో ఇద్దరికి కాంస్యాలు
- అత్యంత విజయవంతమైన బాక్సర్‌గా మేరీ చరిత్ర
- మహిళల ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్

**ప్రపంచ చాంపియన్‌షిప్‌లో అడుగుపెట్టిన తొలిసారే ఫైనల్ చేరి భారత మహిళా బాక్సర్ మంజూ రాణి (48కేజీలు) అదరగొట్టింది. 2011లో మేరీకోమ్ తర్వాత ఈ ఘనత సాధించిన తొలి మహిళా బాక్సర్‌గా నిలిచింది. పదునైన పంచ్‌లతో సెమీస్‌లో థాయ్‌లాండ్ బాక్సర్‌ను మట్టికరిపించింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్ మేరీ కోమ్ (51కేజీలు).. అంపైర్ల వివాదాస్పద నిర్ణయాల వల్ల సెమీస్‌లోనే పరాజయం చెంది కాంస్యంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయినా, ఎనిమిది చాంపియన్‌షిప్ పతకాలతో ప్రపంచ అత్యంత విజయవంతమైన బాక్సర్‌గా చరిత్ర సృష్టించింది. అలాగే జమునా బోరో(54కేజీలు), లవ్లీనా బోర్గోహైన్ (69కేజీలు) కూడా సెమీస్ బౌట్‌లలో ఓడి.. కాంస్య పతకాలను సాధించారు.**

**ఉలాన్ ఉడే(రష్యా):** మహిళల ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్ మంజూ రాణి(48కేజీలు) తుదిపోరుకు అర్హత సాధించింది. తొలిసారి ప్రపంచపోరులో అడుగుపెట్టిన రాణి.. ఆరోసీడ్‌గా బరిలోకి దిగి ఆది నుంచి అదిరే ఆటతో ఫైనల్‌కు అర్హత సాధించింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో మంజూ రాణి 4-1తేడాతో చుతామత్ రక్సత్(థాయ్‌లాండ్)పై సునాయాస విజయం సాధించింది. ఆదివారం జరిగే ఫైనల్లో రెండో సీడ్ ఎక్తరీనా పల్ట్‌సేవా (రష్యా)తో మంజూ రాణి తలపడనుంది.

**అంపైర్ల పక్షపాతంతో మేరీ ఓటమి**

ప్రపంచ చాంపియన్‌షిప్ పోటీల్లో అంపైర్ల పక్షపాత నిర్ణయాలు భారత ప్లేయర్లకు శరాఘాతంగా మారుతున్నాయి. రెజ్లింగ్ పోటీల్లో బజరంగ్ పూనియాకు జరిగిన అన్యాయం మరువకముందే మరోసారి మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లోనూ జడ్జిలు వివాదాస్పద తీర్పునిచ్చారు. శనివారం జరిగిన సెమీస్‌లో మేరీకోమ్(51కేజీలు) స్ప్లిట్ పాయింట్లతో ఓడిపోయేందుకు కారణమయ్యారు. మేరీ 1-4తేడాతో రెండో సీడ్ బుసెనాజ్ కకిరోగ్లు(టర్కీ) చేతిలో ఓడి ఈ విభాగంలో తొలిసారిగా కాంస్య పతకం సాధించింది. తొలి రౌండ్‌లో ఇరువురు బాక్సర్లు అచితూచి ఆడారు. అయితే రెండో రౌండ్‌లో పోటీ హోరాహోరీగా సాగడంతో మేరీవైపే అంపైర్లు మొగ్గుచూపుతారని అందరూ ఊహించిన సమయంలో టర్కీ బాక్సర్ గెలిచినట్టు అనూహ్య నిర్ణయం వెలువడింది. తర్వాతి మూడు నిమిషాలు కూడా కూడా అలాగే సాగినా.. అన్నిసార్లు జడ్జిలు కకిరోగ్లూకే అనుకూలంగా తీర్పునిచ్చారు. దీంతో ఓటమి చెందిన మేరీ అసహనం వ్యక్తం చేసింది. 'నేను చాలా మెరుగ్గా ఆడా. ఓడిపోవాల్సి వస్తుందనుకోలేదు. ఈ వెనుకడుగు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు తోడ్పడుతుంది' అని మేరీ కోమ్ చెప్పింది.

**1**

**ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో అత్యధిక (8) పతకాలు నెగ్గిన బాక్సర్‌గా మేరీకోమ్ చరిత్రకెక్కింది. క్యూబా బాక్సర్ ఫెలిక్స్ సావోన్(7) ను వెనక్కినెట్టి అగ్రస్థానానికి చేరింది.**


మంజు

**జమున, లవ్లీనాకు కాంస్యాలు**

సెమీస్‌లో భారత బాక్సర్ జమునా బోరో(54కేజీలు) 0-5 తేడాతో టాప్ సీడ్ హువాంగ్ (చైనీస్‌తైపీ)చేతిలో ఓడి కాంస్య పతకాన్ని సాధించింది. ఎత్తు సానుకూలతను వినియోగించుకుంటూ బలమైన పంచ్‌లు కురిపించిన ప్రత్యర్థిని జమునా ఆడ్డుకోలేక పోయింది. ఇక మరోసెమీస్ పోరులో లవ్లీనా బోర్గోహైన్ 2-3తేడాతో యాంగ్ లీ(చైనా) చేతిలో పోరాడి ఓడింది.

# బైల్స్ పసిడి మెరుపులు

23 పతకాలతో ఆల్‌టైం రికార్డు సమం

**స్టట్‌గార్ట్ :** జిమ్నాస్టిక్స్ రాణి సిమోన్ బైల్స్(అమెరికా) ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మరోసారి స్వర్ణ పతకంతో మెరిసింది. శనివారం ఇక్కడ జరిగిన వాల్ట్ ఫైనల్లో అగ్రస్థానంలో నిలిచి ఈ ఏడాది టోర్నీలో మూడో స్వర్ణాన్ని పట్టింది. ప్రపంచ చాంపియన్‌షిప్ చరిత్రలో 23పతకాల పురుష జిమ్నాస్ట్ విటాలీ షెర్బో(బెలారస్) ఆల్‌టైం రికార్డును సమం చేసి, చరిత్రకు ఓ అడుగు దూరంలో నిలిచింది. శనివారం జరిగిన వాల్ట్ పోటీలో 15.3999పాయింట్లతో తన దేశానికే చెందిన జేడ్ కేరీ(రజతం)ని వెనక్కి నెట్టి బైల్స్ విజేతగా నిలిచింది. ఇలీ డౌనీ(బ్రిటన్) కాంస్య పతకం సాధించింది. ఈ ఏడాది టోర్నీలో బైల్స్ ఆల్ రౌండ్ విభాగంలో, టీమ్ ఈవెంట్‌లో స్వర్ణాలు సాధించిన విషయం తెలిసిందే. ఇక ఆదివారం బీమ్, ఫ్లోర్ ఫైనల్స్‌లో బైల్స్ బరిలోకి దిగనుంది.




# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ టోర్నీ ప్రారంభం

**సూర్యాపేటటౌన్:** క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్రస్థాయి 6వ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలను మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2014 తరువాత అనేక క్రీడాపోటీలకు సూర్యాపేట వేదికగా నిలిచిందన్నారు. చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని, ఎలా జీవించాలో క్రీడలు నేర్పుతాయన్నారు. క్రీడాస్ఫూర్తి లోపించడంతోనే విద్యార్థుల్లో మానసిక స్థైర్యం కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జడ్పీ వైస్ చైర్మన్ వెంకట నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌బాల్ చాంప్ నిజామాబాద్



**వనపర్తిక్రీడలు:** ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 65వ రాష్ట్ర స్థాయి అండర్-17 ఫుట్‌బాల్ టోర్నీలో నిజామాబాద్ బాలికల జట్టు విజేతగా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్లో నిజామాబాద్ 1-0 తేడాతో మహబూబ్‌నగర్‌పై గెలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ టోర్నీలో గోల్‌కీపర్‌గా ప్రతిభ కనబరిచిన అక్షిత, మణి, సుగుణకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ముగింపు కార్యక్రమంలో వనపర్తి జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, గణేశ్, పీఈటీలు తిరుపతయ్య, శ్రీనివాస్ రెడ్డి, మన్యం, షబ్బీర్ పాల్గొన్నారు.

# 52 ఏండ్ల వయస్సులో కవలలకు జన్మ

ఐవీఎఫ్ ద్వారా జన్మనిచ్చిన భద్రాచలం మహిళ

**కరీంనగర్ హెల్త్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన 52 ఏండ్ల మహిళ ఐవీఎఫ్ ద్వారా కవలలకు జన్మనిచ్చింది. భద్రాచలానికి చెందిన ఆరె సత్యనారాయణ-రమాదేవి దంపతులకు కూతురు, కుమారుడు. కూతురి వివాహమైంది. కుమారుడు 18 ఏండ్ల వయస్సులో ఉండగా 15 ఏండ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. కొడుకులేని లోటును భర్తీచేయాలని ఆ దంపతులు భావించారు. సంతానం కోసం పలు దవాఖానలకు తిరిగారు. హైదరాబాద్, వైజాగ్, ఇతర చోట్ల కృత్రిమ గర్భధారణ (ఐవీఎఫ్) చేయించుకుని విఫలమయ్యారు. చివరగా కరీంనగర్‌లోని పద్మజా సంతాన సాఫల్య కేంద్రాన్ని సంప్రదించారు. డాక్టర్ పద్మజ.. 52 ఏండ్ల రమాదేవిని పరీక్షించగా బీపీ, షుగర్, గుండె జబ్బు ఉన్నట్టు తేలింది. అయినప్పటికీ ఐవీఎఫ్ ద్వారా చికిత్సను ప్రారంభించారు. కాగా, శుక్రవారం సాధారణ ప్రసవం ద్వారా రమాదేవి కవలల (ఆడ పిల్లలు)కు జన్మనిచ్చారు. కవలలు ఆరోగ్యంగానే ఉన్నారని, ఒకరు రెండు కిలోలు, మరొకరు రెండు కిలోల 200 గ్రాములు ఉన్నట్టు వైద్యురాలు తెలిపారు.

**55 ఏండ్ల వరకు అవకాశం ఉంటుంది..**

రమాదేవికి సంతాన భాగ్యం కల్పించిన వెన్నెల నర్సింగ్ హోం, పద్మజా సంతాన సాఫల్య కేంద్రం వైద్యురాలు



కవలలకు జన్మనిచ్చిన రమాదేవి. చిత్రంలో ఆమె భర్త సత్యనారాయణ, డాక్టర్ పద్మజ

డాక్టర్ పద్మజ మాట్లాడుతూ.. 35 ఏండ్లు దాటిన మహిళలకు అండాలు రావడం కష్టమని, కానీ దాత అండాలతో ఐసీఎంఆర్ గైడ్‌లైన్స్ ప్రకారం 55 ఏండ్ల వరకు టెస్ట్ ట్యూబ్ బేబీ పద్ధతిలో మాతృత్వం పొందవచ్చన్నారు.

# భార్య మరణాన్ని తట్టుకోలేక భర్త మృతి

వికారాబాద్ జిల్లా చెల్లాపూర్‌లో ఘటన

**కులకచర్ల:** జీవిత భాగస్వామి మరణాన్ని జీర్ణించుకోలేక గంటల వ్యవధిలోనే భర్త కూడా తనువు చాలించిన విషాద ఘటన వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం చెల్లాపూర్‌లో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మల్‌రెడ్డిపల్లి చంద్రమ్మ(70) శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందింది. భార్య మరణాన్ని తట్టుకోలేని భర్త అంజిలయ్య (75) ఒక్కసారిగా కుప్పకూలాడు. భార్య లేకుండా ఎలా గడుపాలో తెలియక మనస్తాపానికి గురయ్యాడు. భార్య మరణాన్ని జీర్ణించుకోలేక రోదిస్తూ మూడు గంటలలోపే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. ఆలుమగలిద్దరూ గంటల వ్యవధిలో ప్రాణాలు వదలడం గ్రామస్థులను దిగ్భ్రాంతికి గురిచేసింది. చంద్రమ్మ, అంజిలయ్య దంపతులకు ఐదుగురు పిల్లలు. దంపతుల అంత్యక్రియల్లో గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.



అంజిలయ్య, చంద్రమ్మ(ఫొటో)





జోగుళాంబ ఆలయ అభివృద్ధిపై హైదరాబాద్‌లో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో సమావేశమైన కేంద్ర బృందం సభ్యులు. చిత్రంలో ఎమ్మెల్యే అబ్రహం కూడా ఉన్నారు.

## ఆర్థిక పురోభివృద్ధి దిశగా ఐదో శక్తిపీఠం

- ప్రసాద్ స్కీం ద్వారా రూ. 50 కోట్ల నిధులు
- జోగుళాంబ క్షేత్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం సభ్యులు

**అలంపూర్, నమస్తేతెలంగాణ:** ఐదో శక్తిపీఠం జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర ఆలయాలు అభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయి. కేంద్ర బృందం అధికారులు శనివారం అలంపూర్ క్షేత్రాన్ని సందర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీంలో భాగంగా మంజూరైన నిధులను ఏయే అభివృద్ధి పనులకు ఎంత ఖర్చు చేయాలో ఆలయ ఈవో ప్రేమ్‌కుమార్‌తోపాటు దేవాదాయ, పురావస్తు, రెవెన్యూ శాఖల అధికారులతో సమాలోచన చేశారు. రూ.50 కోట్ల నిధులతో పనులు చేపట్టేందుకు స్థల పరిశీలన జరిపారు. భక్తులు, పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టాల్సిన నిర్మాణాల కోసం స్థలాలను గుర్తించారు. రోడ్లు, ఉద్యాన వనాలు, గ్రీన్ పార్కులు, సోలార్, పబ్లిక్ టాయిలెట్స్, విద్యుత్ దీపాలు, సమాచార కేంద్రం ఏర్పాటు తదితర వసతులు కల్పించనున్నారు. స్కీమ్‌కు సంబంధించిన పనులపై ఇప్పటికే అధికారులు మాస్టర్ ప్లాన్ తయారు చేశారు. పురాతన వారసత్వ సంపద కలిగిన అలంపూర్ క్షేత్రానికి వచ్చే వారికి పర్యాటక అనుభూతి కలిగించేలా ఆలయ రూపు రేఖలు మార్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఆలయాన్ని సందర్శించిన వారిలో కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్యాంవర్మ, బృందం సభ్యులు శంకర్‌రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ మనోహర్, టూరిజం ఎస్టేట్ ఆఫీసర్ సునంద, ఈఈ సరిత, ఆర్డీవో రాములు, తాసిల్దార్ తిరుపతయ్య, ఆలయ ఈవో ప్రేమ్‌కుమార్ ఉన్నారు. కాగా అంతకుముందు బృందం సభ్యులు హైదరాబాద్‌లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్‌ను కలిశారు. ప్రసాద్ పథకం కింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై స్థానిక ఎమ్మెల్యే అబ్రహం సమక్షంలో మంత్రి వారికి ప్రతిపాదనలు అందజేశారు.

# ప్రశాంతంగా ప్రయాణం

## పక్కాగా ప్రభుత్వ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

రాష్ట్రంలో రోడ్డెక్కిన పదివేలకుపైగా బస్సులు

ఎనిమిదో రోజూ కనిపించని సమ్మె ప్రభావం

పూర్తిస్థాయిలో బస్సులు నడుపడంపై ప్రభుత్వం కసరత్తు



సూర్యాపేట జిల్లా కోదాడ బస్టాండ్‌లో నిలిచిన బస్సులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ/నెట్‌వర్క్:** ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సత్ఫలితాలిస్తున్నాయి. రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అందుబాటులో ఉండటంతో పండుగకు వెళ్లిన వారి తిరుగు ప్రయాణాలు ప్రశాంతంగా సాగుతున్నాయి. శనివారం ఆర్టీసీ, అద్దె, ప్రైవేటు కలుపుకొని మొత్తం పది వేల వాహనాలు ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేశాయి. దాదాపు 55 శాతం ఆర్టీసీ బస్సులు తిరిగాయి. ఫలితంగా ఎనిమిదో రోజైనా శనివారం కూడా సమ్మె ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. ఒకటి రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో బస్సులను నడిపించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. టికెట్లు ఇవ్వడం వంటి అంశాలపైనా దృష్టిపెట్టింది. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు మధ్య బస్సులు ఎక్కువ రాకపోకలు కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నది. డిపోల వద్ద భద్రతతోపాటు, ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేశారు. తాత్కాలిక కండక్టర్లు ప్రయాణికుల నుంచి టికెట్ ధరకు అదనంగా డబ్బులు వసూలు చేయకుండా అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపో పరిధిలో వందశాతం బస్సులు పూర్తిస్థాయిలో సేవలు అందించాయి.

✦ కరీంనగర్ రీజియన్‌లోని నాలుగు జిల్లాల్లో శనివారం 670 బస్సులకుగాను 568 బస్సులు నడిపారు. ఇందులో 366 ఆర్టీసీ, 202 అద్దె బస్సులున్నాయి. ఇవికాకుండా 19 స్కూల్, 62 కాంట్రాక్టు క్యారియర్ బస్సులు, 230 మాక్సీక్యాబ్‌లు నడిపారు.

✦ సంగారెడ్డి రీజియన్‌లోని ఎనిమిది డిపోల పరిధిలో 496 బస్సులు తిరిగాయి. వీటిలో 339 ఆర్టీసీ, 157 ప్రైవేట్ బస్సులు ఉన్నాయి. మెదక్ డిపోలో 98 బస్సులకు 45, నారాయణఖేడ్‌లో 57 బస్సులకు 51, సంగారెడ్డిలో 100 బస్సులకు 96, సిద్దిపేటలో 105 బస్సులకు 92, గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లో 69 బస్సులకు 69, జహీరాబాద్ డిపోలో 93 బస్సులకు 67, దుబ్బాకలో 40 బస్సులకు 29, హుస్నాబాద్ డిపోలో 55 బస్సులకుగాను 47 బస్సులు నడిచాయి.

✦ నల్లగొండ జిల్లాలోని నాలుగు డిపోల నుంచి 292 బస్సుల ద్వారా 60 నుంచి 70 వేల వరకు ప్రయాణికులను చేరవేశారు.

✦ సూర్యాపేట జిల్లాలోని కోదాడ డిపోలో 60 బస్సులకుగాను 42 ఆర్టీసీ, 31 అద్దె బస్సులు నడిచాయి. సూర్యాపేట డిపోలో 74 ఆర్టీసీ బస్సులకు 67 తిరిగాయి. 45 అద్దెబస్సులు ఉండగా 45 సేవలందించాయి. ఇవేకాకుండా ప్రైవేటు వాహనాలు నడిచాయి.

✦ ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ డిపోలో 80 శాతం, ఆదిలాబాద్ డిపోలో 60 శాతం బస్సులు తిరిగాయి.

✦ జనగామ జిల్లాలో 78 ఆర్టీసీ, 20 అద్దె, 18 ప్రైవేట్ స్కూల్ బస్సులు నడిచాయి.

✦ ఖమ్మం జిల్లాలో 365 బస్సులను నడిపారు. ఖమ్మం డిపోలో 36 ఆర్టీసీ, 48 హైర్ బస్సులు, మధిర డిపోలో 30 ఆర్టీసీ, 21 అద్దె బస్సులు, సత్తుపల్లిలో 60 ఆర్టీసీ, 30 హైర్ బస్సులు, 60 ప్రైవేట్ బస్సులను నడిపారు. 80 మ్యాక్సీక్యాబ్‌లు తిరిగాయి.

✦ వికారాబాద్ జిల్లాలోని మూడు డిపోల పరిధిలో 172 బస్సులు తిరిగాయి. వికారాబాద్ డిపోలో 82 బస్సులకు 63 తిరిగాయి. ఇందులో ఆర్టీసీ 39, ప్రైవేటు 24 బస్సులు ఉన్నాయి. తాండూరు డిపోలో 93 బస్సులకు, 69 తిరిగాయి. ఇందులో ఆర్టీసీ 43, ప్రైవేటు బస్సులు 26 ఉన్నాయి. పరిగి డిపోలో 87 బస్సులకు 40 నడిపారు.

✦ మంచిర్యాల డిపోలో 38 ఆర్టీసీ బస్సులు, 50 హైర్, 18 ప్రైవేటు బస్సులు, 60 క్యాబ్‌లు నడిచాయి. ఇవేకాకుండా 40 నుంచి 60 వరకు ఆటోలు, టాటాఏస్ ట్రాలీలు తిరిగాయి.

✦ మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా 68 ఆర్టీసీ, 32 అద్దె,70 ప్రైవేటు బస్సులు నడిచాయి. 17 వేల మందికిపైగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేశాయి.

## సమ్మె కొనసాగిస్తాం

భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిన ఆర్టీసీ జేఏసీ

**హైదరాబాద్, నమస్తేతెలంగాణ:** తమ డిమాండ్లను నెరవేర్చుకునేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. శనివారం నారాయణగూడలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అఖిలపక్షాలతో ఆర్టీసీ జేఏసీ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ తదుపరి కార్యాచరణను ప్రకటించారు. ఈ నెల 13 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా వంటావార్పు, డిపోల ఎదుట బైఠాయింపు, రాస్తారోకోలు, విద్యార్థి సంఘాల ర్యాలీలు, ధూంధాం కార్యక్రమాలు, బైక్ ర్యాలీలు నిర్వహించాలని కోరారు. ఈ నెల 19న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు.



శనివారం ఖమ్మం ప్రభుత్వ దవాఖానలో కాన్పుల గదిని పరిశీలిస్తున్న శ్యామల కుందన్

## ప్రభుత్వ వైద్యసేవలు భేష్

- కేసీఆర్ కిట్‌తో ఊరట
- కొనియాడిన జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు

**మయూరిసెంటర్:** ఖమ్మంలో విషజ్వరాల నియంత్రణతోపాటు ఇతరత్రా ప్రభుత్వ వైద్య సేవలు మెరుగ్గా ఉన్నాయని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు శ్యామలాకుందన్ కొనియాడారు. శనివారం ఆమె ఖమ్మం జిల్లా ప్రభుత్వ వైద్యశాల, సఖీ కేంద్రం, మహిళా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. మాతాశిశు సంరక్షణ కేంద్రంలో గర్భిణులకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో కేసీఆర్ కిట్‌తోపాటు ఆర్థిక చేయూతను అందించే కార్యక్రమాలు బాలింతలకు ఎంతో ఊరటనిస్తాయని ఆమె పేర్కొన్నారు.



ఆదిలాబాద్ బస్టాండ్‌లో బస్సులో ప్రయాణికులతో మాట్లాడి చార్జీల విషయం తెలుసుకుంటున్న డీటీవో, ఆర్ఎం



ఖమ్మం బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ



నల్లగొండలో బస్సులో వెళ్తున్న ప్రయాణికులు



మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు శనివారం తన స్వగ్రామమైన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని నాగారాన్ని సందర్శించారు. కుటుంబసభ్యులతో కలిసి శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఆలయ అవరణలో మొక్కలు నాటారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. - కోనరావుపేట

# నాలుగు జిల్లాల్లో భారీ వర్షం

- ఖమ్మం, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఓ మోస్తరు వాన
- కామారెడ్డి జిల్లాలో పిడుగుపాటుకు ఒకరు మృతి



శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ ప్రధాన రహదారిలో కురుస్తున్న వర్షం

**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:** నైరుతి రుతుపవనాల ప్రభావంతో శనివారం వరంగల్ రూరల్, మహబూబ్‌నగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలతోపాటు గ్రేటర్ హైదరాబాద్‌లో భారీ వర్షం కురువగా, ఖమ్మం, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షం పడింది. కామారెడ్డి జిల్లాలో పిడుగుపాటుకు ఒకరు మృతి చెందారు. వచ్చే 48 గంటల్లో రాష్ట్రంలో ఓ మోస్తరు వానలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ కేంద్రం వెల్లడించింది. వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. వర్షానికి చెరువులు, కుంటల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. నర్సంపేట డివిజన్‌లోని పాకాల, రంగాయ, మాధన్నపేట, కోపాకుల చెరువులతోపాటు కుంటలు కూడా అలుగులు పోస్తున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రెడ్డిపేట్ గ్రామంలో పిడుగుపాటుకు మగ్గం బాలరాజ్ (55) మరణించాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో శనివారం భారీ వర్షం కురువగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. 1.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఖమ్మం జిల్లాలో ఓ మోస్తరు వర్షం కురిసింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం మధ్యాహ్నం తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం పడింది.

**గ్రేటర్ హైదరాబాద్‌లో భారీ వర్షం**

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, మాదాపూర్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మెహిదీపట్నం, ఖైరతాబాద్, సికింద్రాబాద్, బేగంపేట, ఉప్పల్, కాప్రా, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, షేక్‌పేట తదితర ప్రాంతాల్లో భారీ వర్షం పడటంతో పలుచోట్ల రోడ్లపై వరద నీరు నిలువడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. శనివారం ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు అత్యధికంగా మాదాపూర్‌లో 4.5 సెం.మీ., కుత్బుల్లాపూర్‌లో 3.0సెం.మీ., కూకట్‌పల్లిలో 2.9సెం.మీ., షేక్‌పేటలో 2.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

**వచ్చే 36 గంటల్లో గ్రేటర్‌లో..**

ఉపరితల ద్రోణి, క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో గ్రేటర్ హైదరాబాద్‌లోని పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ద్రోణి ప్రభాంతో రాగల 36 గంటల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

**48 గంటల్లో ఓ మోస్తరు వానలు**

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** లక్షద్వీప్ నుంచి ఇంటీరియర్ కర్ణాటక, రాయలసీమ మీదుగా సముద్రమట్టానికి 0.9 కి.మీ. ఎత్తు వద్ద ఏర్పడిన ఉపరితల ద్రోణి బలహీనంగా మారడంతో ఆగ్నేయ, దక్షిణ దిశ నుంచే గాలులు వీస్తున్నాయి. రాగల 48 గంటల్లో ఉరుములు, మెరుపులతోపాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ వై కరుణాకర్‌రెడ్డి తెలిపారు. నైరుతి రుతుపవనాల ప్రభావం ఈ నెలాఖరు వరకు ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాజస్థాన్ తదితర ప్రాంతాల నుంచి రుతుపవనాల తిరోగమనం మొదలైందన్నారు. తెలంగాణలో రుతుపవనాల తిరోగమనం ఈనెలాఖరు తర్వాతే ఉంటుందన్నారు. అప్పటివరకు తరుచూ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురుస్తాయని తెలిపారు.

## యురేనియం వెలికితీత సరికాదు

జాతీయ న్యూక్లియర్ వ్యతిరేక ఐక్యవేదిక నాయకుల స్పష్టీకరణ

**అమ్రాబాద్ రూరల్ :** నల్లమల అటవీ ప్రాంతంలో యురేనియం వెలికితీయాలనే కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని జాతీయ న్యూక్లియర్ వ్యతిరేక ఐక్యవేదిక నేతలు ఎస్పీ ఉదయ్‌కుమార్, సుందర్‌రాజన్ స్పష్టంచేశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూర్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ.. యురేనియం వెలికితీతకు వ్యతిరేకంగా సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు.

## ఊపందుకున్న మూసీ గేటు బిగింపు

నేడు లేదా రేపు పూర్తయ్యే అవకాశం

**సూర్యాపేట రూరల్:** వరద ఉధృతికి ఇటీవల ఊడిపోయిన మూసీ ప్రాజెక్టు ఐదో నంబర్ రెగ్యులేటర్ గేటు బిగింపు పనులు ఊపందుకున్నాయి. భారీ క్రేన్ సాయంతో 0.6 మీటర్ల ఎత్తు, 42 ఫీట్ల వెడల్పు ఉన్న గేటును ఐదు గంటలు శ్రమించి విజయవంతంగా అమర్చారు. మిగిలిన భాగాలను కూడా బిగించే పనులు కొనసాగుతుండగా ఆదివారం సాయంత్రం లేదా సోమవారం పూర్తయ్యే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు.

# కృష్ణలో పెరిగిన వరద

- జూరాల ఐదుగేట్లు ఎత్తివేత
- సాగర్ రెండుగేట్లు మూసివేత

**జోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి/అయిజ/నందికొండ/మెండోరా/తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ:** కృష్ణాబేసిన్‌లో ప్రాజెక్టులకు వరద కొంత మేర పెరిగింది. వరద క్రమంగా పెరుగడంతో శనివారం సాయంత్రం జూరాల ప్రాజెక్ట్‌లో ఐదు గేట్లను ఎత్తి 41,386 క్యూసెక్కుల నీటిని నదిలోకి విడుదల చేస్తున్నారు. ఎగువనున్న ఆల్మట్టి, నారాయణపుర ప్రాజెక్ట్‌లకు కూడా వరద పెరిగింది. ఆల్మట్టికి ఇన్‌ఫ్లో 42,324 క్యూసెక్కులు ఉండగా అదేస్థాయిలో నదిలోకి వదులుతున్నారు. నారాణయణపురకు ఇన్‌ఫ్లో 66,381 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 69,498 క్యూసెక్కులు నమోదైంది. కర్ణాటక ఎగువప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర జలాశయానికి ఇన్‌ఫ్లో పెరుగుతుండటంతో మూడు స్పిల్‌వే గేట్లను అడుగుమేర ఎత్తి 4,611 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదలచేస్తున్నారు. శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో తగ్గడంతో సాగర్ క్రస్టుగేట్ల ద్వారా నీటి విడుదలను శనివారం ఎన్నెస్పీ అధికారులు నిలిపేశారు. శుక్రవారం రెండుగేట్లు ఎత్తగా వాటిని మూసివేశారు. సాగర్‌కు 64,703 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 53,854 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరోవైపు గోదావరిలో వరద ప్రవాహం కొనసాగుతున్నది. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నందున శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో కొనసాతున్నది. ఇంకా రెండు అడుగుల (10 టీఎంసీల) వరద నీరు చేరితే ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకుంటుంది. ఈ సీజన్‌లో ఎగువ ప్రాంతాల నుంచి ఎస్సారెస్పీలోకి 78.842 టీఎంసీల వరద వచ్చింది.

**ఎల్ఎండీకి జలకళ**

కరీంనగర్ జిల్లాలోని లోయర్ మానేరు డ్యాం జలకళను సంతరించుకున్నది. 24 టీఎంసీల సామర్థ్యానికిగాను ప్రస్తుతం 20.543 టీఎంసీల నీరు ఉన్నది. గత సంవత్సరం ఇదే సమయానికి 6.643 టీఎంసీలు ఉండగా, ప్రస్తుతం నీటితో నిండుకుండను తలపిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం నుంచి కాకతీయ కాల్వ ద్వారా దిగువకు నీటిని విడుదల చేయనున్నట్టు ఎస్సారెస్పీ అధికారులు తెలిపారు. స్టేజ్-1, 2 పరిధిలోని కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది లక్షల ఎకరాల ఆయకట్టుతోపాటు చెరువులు, కుంటలు నింపేందుకు నీటిని విడుదలచేస్తున్నట్టు పేర్కొన్నారు.

# సింగపూర్‌లో ఉద్యోగాలంటూ టోకరా

14 మంది నుంచి రూ.50 లక్షలు వసూలు

**మహబూబ్‌నగర్ క్రైం:** సింగపూర్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి ముగ్గురు కేటుగాళ్లు 14 మంది నుంచి సుమారు రూ. 50 లక్షలు వసూలుచేశారు. అనంతరం ముగ్గురు పత్తాలేకుండా పోవడంతోపాటు బాధితులు మహబూబ్‌నగర్ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్‌లోని షాషాబ్‌గుట్టకు చెందిన అహ్మద్ ఖాన్ వీరన్నపేటకు చెందిన షేక్‌ఖదీర్‌తో పరిచయం ఏర్పరచుకున్నాడు. తనతోపాటు హైదరాబాద్‌కు చెందిన సుగుణాదేవి, విజయవాడకు చెందిన పగిడ్యాల సుమంత్‌కు సింగపూర్‌లో హోటల్ వ్యాపారాలు ఉన్నాయని ఖదీర్‌కు తెలిపాడు. ఎవరైనా నిరుద్యోగులు ఉంటే ఉద్యోగాలు ఇప్పిస్తామని, డ్రైవింగ్ వచ్చినవారికి ఆ దేశంలో మంచి వేతనం వస్తుందని నమ్మబలికాడు. నిరుద్యోగి అయిన ఖదీర్.. అహ్మద్‌ఖాన్‌కు గత జూలైలో రూ.3 లక్షలు ఇచ్చారు. త్వరలో వీసా వస్తుందని, సింగపూర్‌కు తీసుకెళ్లి ఉద్యోగంలో నియమిస్తానని చెప్పాడు. ఇలా 13 మందిని నమ్మించి ఒక్కొక్కరి దగ్గర రూ.2 లక్షల నుంచి రూ.4.30 లక్షల వరకు అహ్మద్‌ఖాన్‌తోపాటు మరో ఇద్దరు వసూలుచేశారు. ఆ తర్వాత వారి జాడలేదు. ఫోన్‌చేస్తే ముగ్గురి ఫోన్‌నంబర్లు స్విచ్ ఆఫ్ వస్తుండటంతో మోసపోయినట్టు గుర్తించి బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

# పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీపాల్‌రెడ్డి

**సుబేదారి(వరంగల్):**

పీఆర్టీయూ రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరంగల్‌లోని విష్ణుప్రియగార్డెన్‌లో రెండు రోజులపాటు నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు శనివారం ముగిశాయి. చివరి రోజు రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పింగిళి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బీరెల్లి కమలాకర్‌రావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ హాజరయ్యారు



పింగిళి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు



కమలాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి

## టీచర్ పోస్టుల ఫలితాలపై హర్షం

సీఎం కేసీఆర్‌కు సెలెక్టెడ్ టీచర్ల సంఘం కృతజ్ఞతలు

**ముషీరాబాద్:** ఎస్జీటీ ఫలితాలు ప్రకటించడం పట్ల సెలెక్టెడ్ టీచర్ల సంఘం హర్షం వ్యక్తం చేసింది. శనివారం విద్యానగర్ (హైదరాబాద్)లో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దసరా సెలవుల్లో ఫలితాలు ప్రకటించారని చెప్పారు. ఇంగ్లిష్ మీడియం టీచర్‌పోస్టులు, హిందీ పండిట్ పోస్టులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, వికలాంగుల కోటా పోస్టులకు సంబంధించిన ఫలితాలు కూడా విడుదల చేయాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులు బాధ్యతాయుతంగా ఉద్యోగం చేయాలని.. పాఠశాలలో విద్యాప్రమాణాలు పెంచాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు నీల వెంకటేశ్, పగిళ్ల సతీశ్, చంద్రశేఖర్, నరేశ్‌గౌడ్, గజేందర్, మహేందర్‌గౌడ్, భాస్కర్, ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

## మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది అజారుద్దీన్ అరెస్ట్

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పట్టుకున్న ఛత్తీస్‌గఢ్ పోలీసులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** బీహార్‌లోని బోధ్‌గయా, పాట్నాలలో 2013లో జరిగిన పేలుళ్లకు సంబంధించిన కేసులో కీలక నిందితుడు, సిమి ఉగ్రవాది అజారుద్దీన్ శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో పట్టుబడ్డాడు. అజారుద్దీన్ అలియాస్ అజార్ అలియాస్ కెమికల్ అలీ సౌదీ అరేబియా నుంచి వచ్చి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌కు చెందిన అలీ బీహార్ పేలుళ్ల కేసులో కీలక నిందితుడిగా ఉన్నట్టు రాయ్‌పూర్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆరిఫ్ షేక్ శనివారం మీడియాకు తెలిపారు. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు ఛత్తీస్‌గఢ్ పోలీసులు, ఉగ్రవాద నిరోధక దళం (ఏటీఎస్) సంయుక్తంగా నిర్వహించి ఆపరేషన్‌లో అలీ.. హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో పట్టుబడినట్టు ఆయన పేర్కొన్నారు. బోధ్‌గయా, పాట్నాల్లో జరిగిన పేలుళ్లతో సంబంధాలున్న ఉగ్రవాదులకు అలీ ఆశ్రయం కల్పించినట్టు ఆధారాలున్నాయని తెలిపారు.

## ఆధారాల కోసం ఆరా

- ఐఎంఎస్ మందుల కొనుగోలు కుంభకోణంపై దర్యాప్తు ముమ్మరం చేసిన ఏసీబీ
- పలు అంశాలపై నిందితులను ప్రశ్నించిన అధికారులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సంచలనాలు సృష్టిస్తున్న ఐఎంఎస్ మందుల కొనుగోలు కుంభకోణంలో ఏసీబీ అధికారుల దర్యాప్తు కొనసాగుతున్నది. ఈ కేసులో తవ్వేకొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తుండటంతో అధికారులు దర్యాప్తును ముమ్మరంచేశారు. ఇప్పటికే అరెస్టయిన నిందితుల్లో ఆర్సీపురం ఈఎస్‌ఐ దవాఖాన సీనియర్ అసిస్టెంట్ ముదిమెల సురేంద్రనాథ్‌బాబు, లైఫ్ కేర్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ సంస్థ ఎండీ బద్దం సుధాకర్ రెడ్డి, బాలానగర్‌లోని వెంకటేశ్వర హెల్త్‌సెంటర్ నిర్వాహకుడు డాక్టర్ చెరుకు అరవింద్‌రెడ్డి, నాచారం ఈఎస్‌ఐ ఆసుపత్రి ఫార్మసిస్టు కొడాలి నాగలక్ష్మిని కోర్టు అనుమతితో రెండురోజుల కస్టడీకి తీసుకున్న అధికారులు.. కస్టడీలో తొలి రోజైన శనివారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బంజారాహిల్స్‌లోని ఏసీబీ ప్రధాన కార్యాలయంలో ప్రశ్నించారు. ఇప్పటికే సేకరించిన ఆధారాలను నలుగురు నిందితులకు చూపుతూ వారిని వేర్వేరుగా ప్రశ్నించినట్టు తెలుస్తున్నది. ఈ కేసులో పట్టుబడిన మిగతా వ్యక్తులతో వారికి గల సంబంధాలు, నిధుల గోల్‌మాల్‌లో వారి పాత్ర, ఎన్ని నిధులను పక్కదారి పట్టించారు? ఆ నిధులతో ఎక్కడెక్కడ ఆస్తులను కొనుగోలు చేశారు? తదితర అంశాలపై ఆరాతీసిన ఏసీబీ అధికారులు.. ఆదివారం మరోమారు ఈ నలుగురు నిందితులను ప్రశ్నించనున్నారు.





జోడేఘాట్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, ఐటీడీఏ పీవో కృష్ణాదిత్య, ఎస్పీ మల్లారెడ్డి తదితరులు

## నేడు కుమ్రంభీం వర్ధంతి

ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్‌లో ఏర్పాట్లు

**కెరమెరి/సిర్పూర్(యు):** అడవితల్లి ముద్దుబిడ్డ కుమ్రంభీం 79వ వర్ధంతిని ఆదివారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం జోడేఘాట్‌లో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లుచేశారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు.. ఐటీడీఏ పీవో కృష్ణాదిత్య, ఎస్పీ మల్లారెడ్డితో కలిసి శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని కృష్ణాదిత్య తెలిపారు. ముందుగా హట్టికి వెళ్లి బేస్‌క్యాంపు వద్ద భీం విగ్రహానికి నివాళులర్పిస్తారని, అక్కడినుంచి జోడేఘాట్ చేరుకొని ఆదివాసీల



ఆచార వ్యవహారాలతో జరిగే పూజలో పాల్గొంటారని చెప్పారు. ఆర్టీసీ సిబ్బంది సమ్మెలో ఉన్నప్పటికీ ఇక్కడికి వచ్చే గిరిపుత్రులకు ఇబ్బందులు కలుగకుండా హట్టి నుంచి జోడేఘాట్ వరకు 5 బస్సులను నడిపిస్తున్నారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్పీ మల్లారెడ్డి ఆదేశాలతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. హట్టి నుంచి జోడేఘాట్ వరకు అటవీప్రాంతాన్ని అడుగడుగునా తనిఖీ చేసి, ప్రత్యేక నిఘా పెట్టారు. కలెక్టర్ వెంట ఏఎస్పీ సుదీంద్ర, ఆర్డీవో దత్తు, తాసిల్దార్ ప్రమోద్, ఎంపీడీవో మహేందర్, ఉత్సవ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, ఎంపీపీ మోతిరాం ఉన్నారు. ఆదివారం కుమ్రం సూరు వర్ధంతి కూడా ఉండటంతో ముందుగా గిరిజనులు అవ్వల్ పేన్ పూజలు చేశారు.

# కాలం కన్న బిడ్డలు..

**కుమ్రంభీం! తెలంగాణ గడ్డ మురిసే యోధుడు! అనేక పోరాటాలకు స్ఫూర్తిదాత! జల్.. జంగిల్.. జమీన్‌పై హక్కు కోసం.. మావ నాటె.. మావ రాజ్ (మన ఊళ్లో మన రాజ్యం) నినాదంతో నాటి బ్రిటిష్ అనుకూల నిజాం నవాబుమీద సాగిన పోరాటంలో (1928-1940) తుపాకిగుండ్లకు ఎదురునిలిచి అమరుడైన వీరుడు! కుమ్రంభీం చరిత్రను పాఠాల్లోనే తెలుసుకున్నాం! కానీ.. అదే చరిత్రను ఆయనను ప్రత్యక్షంగా గమనించినవారు.. ఆయన పోరాటాల్లో భాగమైనవారు చెప్తే! అలాంటి వ్యక్తులే టెకం మాని, మాచినేని భీమయ్య! కుమ్రంభీం పన్నిన యుద్ధవ్యూహాలు, ఆ మహావీరుని జీవితకాల చరిత్ర, లొద్దిల్లో, లోయల్లో గ్రామాలనుంచి యువకులను సమీకరించి చేసిన అపూర్వ యుద్ధఘట్టాలు.. ఆనాటి వీరుల త్యాగాలను కుమ్రం భీం 79వ వర్ధంతి సందర్భంగా ప్రత్యక్షంగా తెలుసుకునే ప్రయత్నమే ఇది!**

### కుమ్రంభీం పోరాటానికి వారిద్దరూ ప్రత్యక్ష సాక్షులు

**(అక్కల చంద్రమౌళి)**

టెకం మాని.. బాబెఝరిలో ఉంటున్న కురువృద్ధుడు. ఆనాటి కుమ్రంభీం పోరాటానికి ప్రత్యక్ష సాక్షి. బాబెఝరి వెళ్లి టెకం మానిని కలిసినప్పుడు ఆయన ఆసక్తికర విషయాలు చెప్పినాడు. టెకం మాని.. తన కొడుకు సోనేరావు ఉన్న తడకల ఇంట్లో ఉంటున్నారు. ఆయన ఇంటికి వెళ్లగా.. నులకమంచం మీద పడుకున్న టెకం మాని.. చాతకాకున్ననూ లేచి.. ‘రాం రాం’ అని మర్యాద చూపించారు. ‘రాం రాం’ అన్నాను. భీంలో అతి దగ్గరగా చూసిన విషయాలను చెప్పమని కోరినప్పుడు ఆయన ఇట్ల చెప్పిండు.

‘నా పేరు టెకం మాని. తండ్రి టెకం భీం. పుట్టింది మొవడ గ్రామం. నేనప్పుడు 15 ఏండ్ల యువకుడిని. కుమ్రంభీం మొవడ నుంచి జోడేఘాట్ పోయిండు. అడవి సాపుచేసుకుని గుడిసెలు కట్టుకుని అందరం కలిసి ఉంటె ఎవ్వడైనా మనల్ని ఏం చేయలేడని ధైర్యం చెప్పిండు. అందరినీ జోడేఘాట్‌కు పిలిచి గుడిసెలు వేసుకుని బతుకుదామన్నడు. కానీ.. నిజాం బంటులు అనేక దౌర్జన్యాలకు, అన్యాయాలు చేసింద్రు. ‘హ్రమ్‌కు బచ్చే.. జంగిల్ నరకుతరర్రా.. తెరి బాప్‌కా జాగీర్ సమజే! నడువుంద్రి’ అంటూ కేసులు పెట్టి, చేతివేళ్లను నరికేవారు. పంటనంతా గూడేలను దాటించటమేకాక సుంకం కట్టాలని వేధించేవారు. భీంకు అటవీ అధికారుల మీద కోపానికొచ్చి.. షేరేదార్ను ఇయ్యరమయ్యర కొడితే పారిపోయిండు. గ్రామాలు భయంతో ఊరు విడిచి బతకడానికి వేరేకాడికి పోక తప్పలేదు.’

#### సవాలుచేసి.. సమీకరించి..

‘జంగ్లతోళ్ల మీద కొట్లాడి హక్కులు సాధించాలని భీం సవాల్ విసిరిండు. జంగ్లతోళ్లు, నిజాం సర్కారు కలిసి గోండుగూడెంలో భూములు లాక్కొని దోపిడీ చేశారు. రాజ్యాధికారం చేతుల్లో ఉంటెతప్ప మన భూములు మనకు దక్కవని.. అడవిలోకి రెవిన్యూ, అటవీ, పోలీసు అధికారులు వచ్చి.. మన భూములు మనకుకాకుండా చేస్తున్నరని భావించిన భీం.. చివరకు వారిపై యుద్ధంచేయాలని నిర్ణయించిండు. సూరు గొండు, కొలాం గూడెంల అందరికీ మతలవు చేసి జోడేఘాట్ కేంద్రంగా యుద్ధం జరుగుతుందని మీటింగ్ పెట్టి, అందరి మద్దతు తీసుకున్నడు. అందరినీ ఒక్కటిచేసి యుద్ధానికి కాలుదువ్విండు. గూడెంల ప్రజలు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నరని అవల్దారి కుర్దు పటేల్.. నిజాం ప్రభుత్వానికి సమాచారం ఇచ్చిండు. నిజాం సైన్యం మోవాడ్ పక్క నుంచి కొండల పైకి ఎక్కి జోడేఘాట్, బాబెఝరిని మిలిటరీతో దిగ్బంధం చేయాలని చూసింది. ఆ దారుల్లో పెద్దపెద్ద బండకుప్పలున్నాయి. వాటిని బలంగా తోస్తుంటే నిజాం సైన్యం భయపడి పారిపోయింది. నిజాం సర్కారుకు నోటీసులు పంపిన కుమ్రంభీం.. ‘మా హక్కులు తీర్చకపోతే మీతో యుద్ధమే. మా అటవీ భూములకోసం లడాయి చేసి తాడో పేడో తేల్చుకుంటం. ఇక ఆగేది లేదు’ అని తేల్చి చెప్పిండు.

#### మోగిన తుడుం దెబ్బ

బాబెఝరి, చాలుబడి, మోవాడ్, శివగూడ, కల్లెగాం, పాటగూడ, పట్నాపూర్, నర్సాపూర్, అంకుశాపూర్, కొశగొండు, భీమన్‌గొందిలోని ఆదివాసులు, యువత ఉసుళ్లపుట్టలెక్క జోడేఘాట్ వచ్చి గెరిల్లా పోరాటానికి బండలు, దుడ్డు, కట్టెలు, గొడ్డలి, ఒడిసెల రాళ్లు పట్టుకుని తయారు అయినారు. తుడుం దెబ్బ మోగింది. నిజాం సైన్యం జోడేఘాట్ మీద తూటాల వర్షం కురిపించింది. ఆదివాసులు తిప్పికొట్టిన్రు. ఒక్క గుండు కూడా ఎవరికీ తాకలేదు. కుమ్రంభీంను ఎలా చంపాలో నిజాం సైన్యానికి అర్థంకాలేదు. మడావి కుర్దు పటేల్ (గోండు) అవ్వల్‌దార్.. భీం సైన్యం రహస్యాలను నిజాం నవాబుకు చేరవేయడంతో పోలీసు, ఆర్మీ బాబెఝరి, జోడేఘాట్‌ను చుట్టుముట్టాయి. భీం గెరిల్లా పోరాటానికి ఆయన అనుచరులతోపాటు గోండు గ్రామాల ప్రజలు కూడా సై అంటూ నిజాం సైన్యంపై ఎదురు తిరిగారు. హోరాహోరీగా తలపడ్డారు. యుద్ధక్షేత్రంలో భీం అనుచరులు కుప్పకూలారు. భీం కూడా ఒళ్లంతా తుపాకి గుండ్లు తగిలి చనిపోయాడు. భీం చనిపోయాడని పూర్తిగా తెలుసుకున్నాక నిజాం సైన్యం వెనుదిరిగింది. భీం చనిపోయింది దసరా తర్వాత ఐదురోజులకు. ఆ దినం ఆనవాలు ఇంకా బాగా గుర్తుంది. భీం చనిపోవడంతో జోడేఘాట్ కొండలు, గుట్టలు, లొద్దిలు భోరున ఏడ్చినాయి. గోండు గ్రామాల ప్రజలు తిండి ముట్టలేదు. కుమ్రంభీం అమర్ రహే! భీం దాదా అమర్ రహే! అనే నినాదాలు ఆకాశానికి అంటినాయి’ అంటూ చెమ్మగిల్లిన కండ్లతో ఆనాటి చరిత్ర గుర్తులను యాది చేసుకున్నారు టెకం మాని.

#### యుద్ధవీరుడు మాచినేని భీమయ్య

అదే కాలానికి చెందిన మరో గొప్ప పోరాట యోధుడు మాచినేని భీమయ్య. ఆయన కూడా అప్పటి సంగతులను గుర్తుచేసుకున్నారు. ‘నేను పుట్టిన ఊరు కాకరబుడ్డిలో దట్టమైన అడవి ప్రాంతం. పులులు తిరుగుతుండేయి. దాంతో గూడెంలో ప్రజలంతా బాబెఝరికొచ్చారు. భీం అన్నదమ్ములను అప్పటి ఫారెస్టు ఆఫీసర్ ఇబ్బందులు పెట్టేవాడు. భీం అప్పటికే మహారాష్ట్ర నుంచి జోడేఘాట్ రాగా భూములు లేవు. ఎవుసం, ఎడ్లు లేవు. మన భూముల మీద దోపిడీ, అన్యాయం జరుగుతున్నయని, హక్కుల కోసం కొట్లాడాలని పిలుపునిచ్చిండు. బాబెఝరి వచ్చిన షేర్దారీ మంచంమీద కూసుంటె.. ఎత్తి కిందపడేసిండు. మళ్లీ డీఎస్పీ, ఎస్పీ, ఫారెస్టోళ్లు గూడెంకు వేస్తే కుర్చీలకు ముడ్డి అతుక్కపోవడానికి అడవిబంక అంటుపెట్టారు. భయపడిన అధికారులు.. అట్ల చేయద్దని బతిమాలి అక్కడినుంచి పోయింద్రు. కుమ్రంభీంను పట్టుకోవాలని అటవీ అధికారులు మిల్ట్రీతో వచ్చేటోళ్లు. నేను యుద్ధం చేయడానికి బండరాళ్లు ఏరేవాడిని. పన్నెండు ఆదివాసీ గ్రామాల ప్రజలను సంఘటితంచేసి, సభలు పెట్టి పోరాటానికి సిద్ధంచేసినం. యుద్ధంలో పాల్గొనటానికి ధైర్యవంతులు ముందుకు రావాలని పిలుపునిచ్చినం. ఆదివాసులంతా జమకూడి తుడుం మోగించింద్రు. నిజాం సర్కారుతో గెరిల్లా యుద్ధం. సుమారు 12 గంటలు ఫైరింగ్ జరిగింది. శత్రువుకు చెమటలు పట్టించాం. కానీ.. నిజాం రాజు మోసపూరిత దాడిలో భీం శరీరం మొత్తం గుర్తుపట్టలేనంతగా మారిపోయింది. భీం రక్తపు మడుగులో పడిపోయాడు. చివరి శ్వాసలో కూడా జల్, జంగిల్, జమీన్ నినాదం చేశాడు భీం’ అంటూ ఆనాడు అస్తమించిన యోధుడిని గుర్తుచేసుకున్నారు మచినేని భీమయ్య. మళ్ళీ ఒక కుమ్రంభీం పుడుతాడని నమ్మకంతో ఉన్నారాయన.

(వ్యాస రచయిత.. సినీ గీతరచయిత ఫోన్: 9177541446)



టెకం మాని..

కేడా మావయి కూ కూ
గోండు రాజ్యం కూ కూ
సచ్చుల దేశం కూ కూ
మైసి వాకట్ కూ కూ ..
ఆదివాసీలు పోరాటం
నేపథ్యంలోపాడిన పాట..



సదస్సులో మాట్లాడుతున్న ఐపీఏ చైర్మన్ గోపాలకృష్ణ

## అభివృద్ధితోనే జీవనప్రమాణాలు

ఎంసీహెచ్చార్డీ సదస్సులో నిపుణుల అభిప్రాయం

**హైదరాబాద్,నమస్తే తెలంగాణ:** తలసరి ఆదాయం పెరిగినంత మాత్రాన ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడినట్టు కాదని, సుస్థిరమైన అభివృద్ధితోనే ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడుతాయని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీహెచ్చార్డీ) అదనపు డైరెక్టర్ జనరల్ హర్‌ప్రీత్ సింగ్, ఐఐపీఏ చైర్మన్ ఎమ్ గోపాలకృష్ణ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మాజీ కమిషనర్ చెల్లప్ప, సెర్ప్ సీఈవో పసునూరి బసు తదితరులు అభిప్రాయపడ్డారు. సుపరిపాలన, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనే అంశంపై శనివారం ఎంసీహెచ్చార్డీలో జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ.. అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలను రూపొందిస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని, ప్రాంతాలవారీగా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. దేశంలో స్టార్టప్‌లను, చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉన్నదని వారు పేర్కొన్నారు.

## ఆర్టీఐ ఆన్‌లైన్ వ్యవస్థ ప్రారంభించండి

హైకోర్టులో పిల్ దాఖలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సమాచార హక్కు చట్టం దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించేందుకు వీలుగా ఆన్‌లైన్ వెబ్‌పోర్టల్‌ను ప్రారంభించాలని హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఆన్‌లైన్ వ్యవస్థ అందుబాటులోకి వస్తే దరఖాస్తులు, అప్పీల్స్, పేమెంట్లు అందులోనే చేసుకోవచ్చని పిటిషనర్ పేర్కొన్నారు. ఆర్టీఐ చట్టం ప్రకారం అన్ని ప్రభుత్వ సంస్థలకు చెందిన 17 రకాల సమాచారాన్ని కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు రాష్ట్ర సమాచార కమిషన్ డిప్యూటీ సెక్రటరీని ప్రతివాదులుగా పేర్కొన్నారు.

## కాళేశ్వరం ప్రపంచంలోనే అత్యున్నత ప్రాజెక్టు

- ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు
- నిట్‌లో పూర్వ విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్



**నిట్‌క్యాంపస్(వరంగల్):** కాళేశ్వరం ప్రపంచంలోనే అనేక ప్రత్యేకతలున్న అత్యున్నత ప్రాజెక్టు అని కాళేశ్వరం ఇంజినీరింగ్ చీఫ్ నల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. వరంగల్‌లోని జాతీయ సాంకేతిక విద్యా సంస్థ(నిట్)లో జరుగుతున్న 60 ఏండ్ల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా శనివారం అంబేద్కర్ లర్నింగ్ సెంటర్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. లింక్-1లో భాగంగా గోదావరి నీటిని రివర్స్ పంపింగ్ చేయడం ప్రపంచంలో మొదటి ప్రక్రియ అని ఈఎన్సీ వివరించారు. లింక్-2 ద్వారా లిఫ్టింగ్ పద్ధతిలో నీటిని పంపింగ్ చేయడం అత్యంత సాహసోపేతమైన, అద్భుతమైన ప్రక్రియగా పేర్కొన్నారు. గొప్ప విజన్ ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారా కాళేశ్వరం గురించి ప్రపంచం ఆసక్తిగా చూసిందన్నారు. తెలంగాణకు 45 లక్షల ఎకరాలకు నీరందించే లైఫ్‌లైన్ ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అని తెలిపారు.

## ఈతకు వెళ్లి ముగ్గురు మృతి

అనంతపురంలో విషాదం.. మృతుల్లో ఇద్దరు హైదరాబాద్ వాసులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** నీటికుంటలో ఈతకు దిగిన ఇద్దరు చిన్నారులతోపాటు వారిని కాపాడేందుకు ప్రయత్నించిన ఓ మహిళ దుర్మరణం పాలయ్యారు. ఈ దుర్ఘటన ఏపీలోని అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని పాలవాయి గ్రామంలో శనివారం జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన చిన్నారులు పాలవాయి గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లారు. శనివారం మమత అనే మహిళతో కలిసి చిన్నారులు వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. సమీపంలో ఉన్న ఓ నీటికుంటలోకి చిన్నారులు ఈత కొట్టేందుకు దిగారు. ఈక్రమంలో నీటిలో మునిగిపోయారు. పిల్లలను కాపాడేందుకు నీటిలోకి దిగిన మమత సైతం మృతి చెందింది.



లత, చందన (ఫైల్)



కామారెడ్డి జిల్లా దోమకొండ శివారు మల్లన్న దేవాలయం సమీపంలో మృతదేహాలను పరిశీలిస్తున్న డీఎస్పీ లక్ష్మీనారాయణ (ఇన్‌సెట్‌లో) బందెల బాలయ్య (ఫైల్)

## ప్రేమపెండ్లి నచ్చక ముగ్గురి దారుణహత్య

- క్రిమిసంహారక మందు కలిపిన కూల్‌డ్రింక్ తాగించి.. ఆపై బ్లేడ్‌తో గొంతు కోసి..
- తోడబుట్టిన అన్న,అన్నకూతురు, సొంత బిడ్డనూ చంపిన వైనం
- కామారెడ్డి జిల్లా దోమకొండలో కలకలం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** అన్న కూతురు ప్రేమవివాహం చేసుకోవడం నచ్చక ఓ వ్యక్తి తన అన్న, అన్న మరోకూతురితోపాటు కడుపున పుట్టిన బిడ్డను అతికిరాతకంగా కడతేర్చాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా దోమకొండ మండలకేంద్రంలో శనివారం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. భిక్కనూరు మండలం జంగంపల్లికి చెందిన బందెల బాలయ్య-మణెమ్మకు ఇద్దరు కూతుర్లు. పెద్ద కూతురు దీప కొన్నిరోజుల క్రితం అదే గ్రామానికి చెందిన నర్సింహులును ప్రేమవివాహం చేసుకుంది. అది ఇష్టం లేని బాలయ్య సోదరుడు బందెల రవి ఎలాగైనా వారిని హతమార్చాలని నిర్ణయించుకొన్నాడు. కుటుంబంలోని అందరిని చంపి, తానూ చస్తానని గ్రామంలో పలువురికి చెప్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం సోదరుడు బాలయ్య(42), బాలయ్య చిన్న కూతురు లత(15)తోపాటు తన ఆరేండ్ల కూతురు చందనను ద్విచక్ర వాహనంపై ఊరి చివరకు తీసుకెళ్లాడు. దోమకొండ మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న మల్లన్న ఆలయం సమీపంలో పురుగుల మందు కలిపిన కూల్‌డ్రింక్‌ను వారికి తాగించాడు. వాళ్లు మత్తులోకి జారుకుంటున్న సమయంలో వెంట తెచ్చుకున్న బ్లేడ్‌తో కిరాతకంగా గొంతుకోసి చంపేశాడు. అనంతరం బైక్‌ను పక్కనే ఉన్న గుండ్ల చెరువు వద్ద నిలిపి నడుచుకుంటూ ఇంటికి వెళ్లాడు. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో హత్యల విషయం వెలుగుచూడడంతో నిందితుడు రవి గ్రామం నుంచి పరారయ్యాడు. ముగ్గురిని దారుణంగా హతమార్చిన రవి కోసం పోలీసులు, ప్రజలు ఊరంతా గాలించారు. కామారెడ్డి డీఎస్పీ లక్ష్మీనారాయణ మృతదేహాలను పరిశీలించారు. నిందితుడికి కఠినశిక్ష పడేలా చూస్తామని డీఎస్పీ తెలిపారు. అన్న కూతురి ప్రేమవివాహాన్ని వ్యతిరేకించిన రవి.. ఏడేండ్ల క్రితం నర్సింహులు కుటుంబానికి చెందిన ఓ యువతిని ప్రేమవివాహం చేసుకోవడం గమనార్హం.

## వైట్‌టాప్ రోడ్లు ఎంతో మేలు

- సత్ఫలితాలిస్తున్న వీడీసీసీ రోడ్లు
- హైదరాబాద్‌లో మరిన్ని ప్రాంతాలకు విస్తరణ
- ముంపు ప్రాంతాలకు అధిక ప్రాధాన్యం



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** నాణ్యత, మన్నిక విషయంలో వైట్‌టాప్ రోడ్లు ఎంతో మెరుగ్గా ఉన్నట్టు తేలింది. తవ్వకాలు జరుపకుంటే ఈ రోడ్లు దీర్ఘకాలంపాటు మన్నే అవకాశమున్నట్టు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) నిర్వహించిన ప్రయోగాల్లో వెల్లడవడంతో అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా ముంపుప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. వీటినే వ్యాక్యూమ్ డీవాటర్డ్ సిమెంట్ కాంక్రీట్ (వీడీసీసీ) రోడ్లుగా కూడా పిలుస్తారు. సుమారు ఐదేండ్ల క్రితం బంజారాహిల్స్ రోడ్ నంబర్-10తోపాటు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా ఏర్పాటుచేసిన వీడీసీసీ రోడ్లతో మంచి ఫలితాలు రావడంతో ఈ రోడ్లు క్రమంగా హైదరాబాద్ అంతటా విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా లోతట్టుప్రాంతాల్లో నీరు నిలువడంవల్ల బీటీరోడ్లు కొట్టుకుపోతుండటంతో అధికారులు వైట్‌టాప్ రోడ్లకు ప్రాధాన్యమిస్తున్నారు. టీఎస్ ఐఐసీ, హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కూడా తమ పరిధిలో వీడీసీసీ రోడ్లను అధికంగా ఏర్పాటు చేస్తున్నాయి.

#### వీడీసీసీ రోడ్ల ప్రత్యేకత

అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతోకూడిన కాంక్రీట్ ఫ్లోర్‌ను ఏర్పాటు చేయడం వీడీసీసీ రోడ్ల ప్రత్యేకత. రోడ్లు ఏర్పాటుచేసిన వెంటనే ప్రత్యేక యంత్రం ద్వారా కాంక్రీట్‌లో వైబ్రేషన్ కలిగించి అదనంగా ఉన్న నీటిని పంప్ ద్వారా బయటికి పంపుతారు. వ్యాక్యూమ్ ప్రక్రియ ద్వారా కాంక్రీట్‌లోని నీటిని తొలగించి త్వరగా ఆరిపోయేలా చేస్తారు. దీనివల్ల రోడ్ల దృఢత్వం పెరిగి ఎక్కువకాలం మన్నుతాయని అధికారులు తెలిపారు.

#### ఖర్చు ఎక్కువైనా..

**సాధారణ** కాంక్రీట్ రోడ్డు ఏర్పాటుకు ప్రతి కిలోమీటర్ లేన్‌కు రూ.30 లక్షలు ఖర్చయితే.. వీడీసీసీ రోడ్డు ఏర్పాటుకు అదనంగా మరో రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షలు ఖర్చవుతుంది. అయినప్పటికీ వీడీసీసీ రోడ్డుకు ఇరువైపులా ఒక్కో మీటరు చొప్పున ఖాళీ వదలడంతోపాటు పైప్‌లైన్ ఏర్పాటుకోసం ప్రతి కిలోమీటర్‌కు ఓచోట క్రాసింగ్‌లు వదులుతుండటంతో కేబుళ్లు, పైప్‌లైన్ల కోసం తవ్వాల్సి వచ్చినప్పుడు రోడ్డును పాడుచేయకుండా తవ్వుకునేందుకు వీలుంటుంది. క్రాసింగ్‌ల వద్ద పేవర్ బ్లాక్స్ ఏర్పాటుచేయడంవల్ల రోడ్డును తవ్వాల్సిన అవసరం ఉండదు. అందుకే జీహెచ్‌ఎంసీ మరిన్ని ప్రాంతాల్లో వీడీసీసీ రోడ్లను ఏర్పాటుచేస్తున్నది. పెద్ద స్ట్రెచ్‌లలో వీడీసీసీ రోడ్లను ఏర్పాటుచేయాలంటే భారీ యంత్రసామగ్రి అవసరమవుతుంది. ట్రాఫిక్ రద్దీ కారణంగా భారీస్థాయిలో వీడీసీసీ రోడ్లను ఏర్పాటుచేసే వీలులేకపోవడంతో చిన్న యంత్రాలతో చిన్నచిన్న స్ట్రెచ్‌లపై వైట్‌టాప్ రోడ్లను ఏర్పాటుచేస్తున్నాం.

– జియావుద్దీన్, చీఫ్ ఇంజినీర్

# ప్రాణం తీసిన కుటుంబకలహాలు

విషగుళికలు కలిపిన శీతలపానీయాన్ని తనయులకు తాగించిన తండ్రి

చిన్నకొడుకు మృతి, పెద్దకొడుకు పరిస్థితి విషమం

- మద్యంమత్తులో అదే పానీయం తాగిన సురేశ్
- రాజబొల్లారం తండాలో విషాదం

**మేడ్చల్ రూరల్:** కుటుంబకలహాలు, మద్యం మత్తు ఆ ఇంట విషాదాన్ని నింపాయి. భార్యాభర్తల మధ్య గొడవలు చిన్నారుల ప్రాణాల మీదకు తెచ్చింది. మేడ్చల్ జిల్లా రాజబొల్లారంలో శుక్రవారం రాత్రి ఓ వ్యక్తి తాగిన మైకంలో భార్యతో గొడవపడి శీతల పానీయంలో విషగుళికలు కలిపి కొడుకులకు తాగించి.. ఆపై తాను తాగాడు. ఈ ఘటనలో చిన్నకొడుకు మృతిచెందగా.. మరో కొడుకు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. నగరంలోని రోడామిస్త్రినగర్‌కు చెందిన సురేశ్‌కు మేడ్చల్ మండలం రాజబొల్లారం తండాకు చెందిన మంజులతో తొమ్మిదేండ్ల క్రితం వివాహం కాగా, వీరికి ప్రణీత్(5), ప్రదీప్(7) ఇద్దరు సంతానం. కొన్నిరోజులు సాఫీగా సాగిన వీరి కాపురంలో కలహాలు మొదలయ్యాయి. మద్యానికి బానిసై సురేశ్ భార్య మంజులతో తరచూ గొడవపడుతూ శారీరకంగా, మానసికంగా వేధించడంతో ఆమె మూడేండ్ల క్రితం పిల్లలతోపాటు రాజబొల్లారంలోని పుట్టింటికి వెళ్లింది. ఏడాది తర్వాత సురేశ్ భార్య వద్దకు వెళ్లి గొడవలు లేకుండా కలిసుందామని నమ్మబలికాడు. అత్త లక్ష్మి తన కూతురును అల్లుడితో పంపకుండా ఇక్కడే ఉండి పనిచేసుకోవాలని చెప్పడంతో సురేశ్ అత్తగారింట్లో ఉంటూ రాజబొల్లారం పంచాయతీలోని ఓ కంపెనీలో పనిచేస్తుండగా.. మంజుల మరో కంపెనీలో పనికి కుదిరింది. ఈ క్రమంలో సురేశ్ ఆరునెలల క్రితం అదే తండాలో అత్తగారింటి నుంచి అద్దె ఇంటికి మకాం మార్చాడు. అయితే, సురేశ్ తాగొచ్చినప్పుడల్లా భార్యను అనుమానిస్తూ గొడవ పడుతుండేవాడు. శుక్రవారం రాత్రి కూడా తాగొచ్చి భార్యతో గొడవకు దిగడంతో మంజుల పిల్లలను అక్కడే వదిలేసి, తల్లి వద్దకు వెళ్లింది. తాగిన మైకంలో ఉన్న సురేశ్ చిన్నారులకు విషగుళికలు కలిపిన శీతలపానీయం తాగించి.. తాను కూడా అదే పానీయాన్ని తాగాడు. ఆ తర్వాత పిల్లల్ని తీసుకెళ్లి మంజుల దగ్గర వదిలిపెట్టి వెళ్లిపోయాడు. పిల్లల దగ్గర గుళికలు వాసన రావడంతో అనుమానం వచ్చిన మంజుల స్థానికులతో కలిసి ఘనపూర్ మెడిసిటీ దవాఖానకు తరలించింది. అప్పటికే చిన్నకొడుకు ప్రణీత్ మృతిచెందగా.. మరో కొడుకు ప్రదీప్‌ను వైద్యుల సూచన మేరకు నిలోఫర్‌కు, సురేశ్‌ను గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతున్నారు. సురేశ్ ఆరోగ్యంగా నిలకడగానే ఉండగా.. ప్రదీప్ చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. భార్య మంజుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



సురేష్, మంజుల, ప్రణీత్, ప్రదీప్ (ఫైల్)






నమస్తే తెలంగాణ
WWW. NTNEWS.COM
జిందగీ
/nt.zindagi
ఆదివారం 13 అక్టోబర్ 2019



అతను..
గొంతునిండా కోటి వేణువుల
మాధుర్యాన్ని నింపుకొన్న గాయకుడు.
పదాలకు అమృతత్వాన్ని అద్దిన
స్వర గంధర్వుడు. భారతీయ ఫిల్మ్
సంగీతంలో ఓ వెంటాడే పాట.
హిందీ సినీ సామ్రాజ్యంలో ఆయన గళం
నవ్యతకు తొలి బాట. భారతీయ సినీ గాయకులు
అప్పటివరకూ వెళ్తున్న ధోరణికి భిన్నమైన లయలను
ప్రజలకు అందించిన సంగీత స్రష్ట. బాలీవుడ్ పాటలకు కొత్త
హొయలను దిద్దిన ద్రష్ట. అందుకే ఆయన
'రూప్ తేరా మస్తానా' అంటే ప్రేక్షక జనం అంతా ముక్తకంఠంతో
'ప్యార్ హమారా దీవానా' అని పలికింది. అతనే..
కిశోర్‌కుమార్.
The Mesmerising Voice In Bollywood Music.
నేడు ఆయన 33వ వర్ధంతి సందర్భంగా..
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
అర్పిస్తున్న నివాళి.

మామిడి హరికృష్ణ
సంచాలకులు
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
సెల్: 8008005231

# పల్ పల్ కిశోర్‌కే పాస్!

**1929వ** సంవత్సరం ఆగస్టు 4న ప్రస్తుత మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో కిశోర్ కుమార్ జన్మించారు. ఆయన అసలు పేరు 'అభస్ కుమార్ గంగూలీ. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన కిశోర్‌కుమార్ ఏ శాస్త్రీయ సంగీత కళలోనూ శిక్షణ పొందలేదు. కానీ కిశోర్ గొంతులో హృదయం పలికింది. ఆయన పాట గుండె లోతుల్లోంచి తన్నుకొచ్చి సూటిగా ప్రేక్షక హృదయాలనే తాకింది. ఆయన 'గాతా రహే మేరా దిల్' అంటే ఆడియెన్స్' తూహీహమారీ మంజిల్' అని శ్రుతి కలిపేలా చేసింది.

### కోరస్‌లో ఒకడిగా

కిశోర్‌కుమార్‌కు కళలంటే ఇష్టం. కానీ సినిమా కళనే వృత్తిగా ఎంచుకోవాలని ఏనాడూ అనుకోలేదు. అయితే కిశోర్‌కుమార్ సోదరుడు అశోక్‌కుమార్ బాలీవుడ్‌లో హీరోగా అప్పటికే పాపులర్. దాంతో కిశోర్ కూడా 1949లో బొంబాయి వచ్చారు. కిశోర్‌కుమార్ సినీ కెరీర్ మొదట 'కోరస్ సింగర్'గా ఆరంభమయింది. ఆయన నటుడు కూడా. తొలి సినిమా 1946లో వచ్చిన 'షికారి' ఆ తర్వాత 1951లో వచ్చిన 'ఆందోళన్' సినిమాతో హీరో అయ్యారు. కానీ అతడి మనసుకు నచ్చిన పని మాత్రం పాటలు పాడటమే. కిశోర్‌కుమార్ బహుముఖ ప్రజ్ఞావంతుడు. సినీరంగంలో ఆయన గమ్యం నిర్మాతగా కూడా కొనసాగింది. 1957లో వచ్చిన న్యూఢిల్లీలో 'ఆశా' సినిమాలో ఆయన మంచి పాత్రలో నటించారు. 1958లో తన నిర్మాణంలో వచ్చిన 'ఛల్తీకా నామ్ గాడీ' వంటి ఆల్‌టైమ్ హిట్ సినిమాలో భారతీయ సంగీతాన్ని, వెస్టర్న్ మ్యూజిక్‌ని కలగలిపి వెరైటీ సంగీతంతో వెండితెరను అలరించారు.

### ఆరాధనతో టర్నింగ్ పాయింట్

కిశోర్‌కుమార్ గొంతులో ఏదో సమ్మోహనత ఉండేది. నాలుగు గోడల నడుమన రికార్డింగ్ స్టూడియోలో ఆయన పాడినా, లక్షలాది ప్రేక్షకుల ముందు 'లైవ్ కన్సర్ట్' చేసినా ఆయన స్వరం ఒకేలా ఉండేది. ఎందుకంటే ఆయన మనసులోంచి పాడేవారు. మనిషి భావోద్వేగాలలోని అన్ని రకాల ఎక్స్‌ప్రెషన్స్‌ని కిశోర్‌కుమార్ తన స్వరంలో పరవళ్ళు తొక్కించారు. ప్రేయసి తాలూకు ప్రేమలోని ఆనందోద్వేగాన్ని...తన కలలరాణి పరవశించేలా పాడారు. 1969లో వచ్చిన 'ఆరాధన' సినిమా దేశవ్యాప్తంగా ఉన్న యంగ్ తరంగ్‌ల గుండెల్లో ప్రతిధ్వనించిందంటే కిశోర్‌కుమార్ పాటల మహిమే అనాలి.

కిశోర్‌కుమార్ వాయిస్‌కు హీరోయిజంను తెచ్చిన మ్యూజిక్ డైరెక్టర్ ఆర్‌డి. బర్మన్. వీరి కాంబినేషన్‌లో వచ్చిన పాటలన్నీ సెన్సేషనల్ హిట్ అయ్యాయి. 'కటీ పతంగ్' సినిమాలోని 'యె షామ్ మస్తానీ' పాట...'యె జో మొహబ్బత్ హై' పాటలు దీనికి ఉదాహరణ. ఇక కిశోర్‌కుమార్ గొంతులో ఆనంద హాస్యం ఎంత బాగా పల్లవించాయో విషాద గాంభీర్యత కూడా అంతే గొప్పగా వెల్లువెత్తింది. 'అమర్ ప్రేమ్' సినిమాలోని 'చింగారీ'...'కుచ్‌తో లోగ్ కహేంగే' పాటలే దీనికి నిజమైన తార్కాణం.

ఓసారి అనుకోకుండా శాస్త్రీయ సంగీత శిరోమణి బేగమ్ పర్వీన్ సుల్తానా పాడిన పాటనే కిశోర్ కూడా పాడాల్సి వచ్చింది. వృత్తి ధర్మంగా ఆయన తనదైన శైలిలో పాడారు. ఆడియో రిలీజ్ అయిన తర్వాత బేగమ్ పాటకన్నా కిశోర్ పాట సూపర్ డూపర్ హిట్ అయ్యింది. అయితే బేగమ్ పాటలో సంగీతం ఉంది. కానీ కిశోర్ పాటలో హృదయం ఉంది. ఆ హృదయం 'హమే తుమ్‌సె ప్యార్ కిత్‌నా' అని ఆడియెన్స్ గుండెల్ని సూటిగా తాకింది.

### స్వరం ఒక్కటే భావాలెన్నో

కిశోర్‌కుమార్ ఎప్పటికప్పుడు తన గొంతుతో కొత్త ప్రయోగాలు చేసేవారు. అమర్ అక్బర్ ఆంటోని సినిమాలోని 'మైనేమ్ ఈజ్ ఆంథోని గొంజాల్వెజ్' పాటే ఓ ఎగ్జాంపుల్. సాధారణంగా ఓ గాయకుడు ఒకే రకమైన పాటలు పాడటం సహజం. కానీ కిశోర్ మాత్రం అటు రొమాంటిక్ పాటల్ని ఎంత రసాత్మకంగా ఆలపించాడో జీవన తాత్వికతను చెప్పే మేరా జీవన్ కోరా కాగజ్, జిందగీ కాసఫర్ వంటి పాటల్ని అంతే గొప్పగా పాడారు.

బాలీవుడ్ హిందీ సినీ ప్రపంచంలో బహుశా కిశోర్‌కుమార్ చేసినన్ని ప్రయోగాలు మరెవరూ చేయలేదేమో. 1980 దశకంలోని యంగ్ హీరోల తాలూకు జోష్ పాటల్ని కూడా ఆయన ఎంతో సమకాలీనంగా పాడారు. కొత్త సంగీత కెరటాలకు 'ఓం శాంతి ఓం' పలికారు. ఆయన గళంలో రొమాంటిక్ సాంగ్స్ సార్వజనీన, శృంగారాన్ని సర్వాంగ సుందరంగా పలికించాయి. ప్రేమని తన గుండె లోతుల్లోంచి గానంగా వ్యక్తం చేసి, నేటితరం ప్రేమికులు సైతం ఐడెంటిఫై చేసుకునేలా గీతాలకి ఊపిరిపోశారు. 'బ్లాక్‌మెయిల్' సినిమాలోని 'పల్ పల్ దిల్ కే పాస్' పాట అలాంటిదే. ఆ పాటే టైటిల్‌గా సన్నీ డియోల్ కొడుకు కరణ్ డియోల్ తెరంగేట్రం చేస్తున్న సినిమా ఇప్పుడు విడుదలకు సిద్ధమయింది.

### నిత్యవివాద సహితుడు

రాజేష్ ఖన్నా నుంచి మొదలుకొని అనిల్‌కపూర్ వరకూ ఎంతోమంది హీరోలకు తన గొంతుతో స్టార్‌డమ్ తెచ్చిన కిశోర్‌కుమార్ ఎన్నెన్నో వివాదాలకు కేంద్రబిందువు అయ్యారు. అమితాబ్ బచ్చన్ సూపర్‌స్టార్ అవడానికి కారణమైన అంశాలలో కిశోర్ గాత్రం కూడా ఒకటి, కానీ వేర్వేరు కారణాల వల్ల కిశోర్ కొంత కాలం అమితాబ్‌కు పాడలేదు, కానీ వారిద్దరి కాంబినేషన్‌లోని పాటలు ఎవర్‌గ్రీన్ మాస్ హిట్స్ అనడంలో సందేహం లేదు. కిశోర్‌కుమార్ గాయకుడిగా, నటుడిగా, కళాకారుడిగా ఎంతో ఉన్నత శిఖరాలను అధిరోహించారు, కానీ వ్యక్తిగా ఎప్పుడూ విచిత్రంగా ప్రవర్తించేవాడనే విమర్శలు కూడా ఉన్నాయి. తన మనసుకు నచ్చింది మాత్రమే చేసేవాడు తప్ప ఎవరి మాటకూ తలొగ్గేవాడు కాదనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. ఎన్ని కామెంట్లు చేసినా పాటల విషయానికొచ్చేసరికి అందరిదీ ఒకటే అభిప్రాయం కిశోర్‌కుమార్ ఈజ్ గ్రేటెస్ట్, ఆయన పాట వినగానే 'భూల్‌గయా సబ్‌కుచ్' అనేది ఆయన విమర్శకుల నుంచి సైతం వచ్చే స్పందన.

## నాలుగిళ్ల పూజారి

కిశోర్‌కుమార్ నిత్య చైతన్యదీపం, నిరంతర ప్రేమరూపం. తన వ్యక్తిగత జీవితంలో నలుగురు అమ్మాయిలను వివాహం చేసుకున్నారు. మొదటి భార్య రూమాఘోష్. రెండో భార్య ప్రముఖ నటి మధుబాల. ఆమెకోసం ఇస్లాంను స్వీకరించి తన పేరును 'కరీమ్ అబ్దుల్'గా కూడా మార్చుకున్నాడు. ఆమెకు ఆయన పాటలంటే ప్రాణం. ఆయనకు ఆమె రూపమంటే విపరీతమైన ఆరాధన. కిశోర్‌కుమార్ 1969లో మధుబాల మరణానంతరం యోగితాబాలిని వివాహం చేసుకున్నాడు. ఆ తర్వాత ఆమెతో విడిపోయి లీనా చందావర్కర్‌ను వివాహం చేసుకున్నాడు. కిశోర్ ఓ నిరంతర ప్రేమ పిపాసి. తన పాటలతో, తన గాన మాధుర్యంతో కోట్లాది శ్రోతల గుండెల్ని కొల్లగొట్టినా...తన ప్రేమతో ఎంతోమంది అమ్మాయిల ప్రేమను చూరగొన్నా ఆయన 'ఫిర్ భీ మేరా మన్ ప్యాసా' అనే అన్నారు.





### ఫిలింఫేర్ విజేత

కిశోర్‌కుమార్ భారతీయ సినీ సాగరంలో ఓ నిత్య కెరటం. ఆయన పాటలు నిత్య వసంతాలు. అందుకే ఆయన ప్రతిభకు ప్రేక్షకులే కాదు, ఫిల్మ్‌ఫేర్ వంటి సంస్థలు కూడా పట్టం కట్టాయి. కిశోర్‌కుమార్ ఎనిమిదిసార్లు ఉత్తమ గాయకుడిగా 'ఫిలింఫేర్ అవార్డులు గెల్చుకున్నారు. ఆయన తన గాన సాగరంలో అన్ని తరాల శ్రోతలనూ ఓలలాడించారు. అలా సంగీతరంగంలో అత్యధిక ఫిలింఫేర్ అవార్డులను గెల్చుకున్న ఒకే ఒక్క గాయకుడిగా రికార్డు సృష్టించారు. తన స్వర ఊయలలో అన్ని వయోవర్గాల ప్రేక్షకులనూ రంజింపచేసారు.

### ఆకాశమంత ప్రేమికుడు

పిల్లనగ్రోవికి నిలువెల్ల గాయాలు. కానీ ఆ గాయాల నుండి అద్భుతమైన గేయాలను మనకు అందిస్తుంది పిల్లనగ్రోవి. కిశోర్‌కుమార్ కూడా అలాంటివాడే. నిర్మాతగా నష్టాలు చూసినా ప్రేమలో విఫలమై మళ్ళీ కొత్త ప్రేమని వెతుక్కున్నా, జీవితంపై సరికొత్త ప్రేమనే శ్వాసగా మల్చుకున్నాడు. ఆ శ్వాసలోంచే ఈ ప్రపంచాన్ని 'దేదే ప్యార్‌దే' అని అభ్యర్థించాడు.

హిందీ సినీ సంగీతంలో కిశోర్‌కుమార్ స్వరం ఓ చెరగని సంతకం, ఆయన స్వరం తర్వాతి తరానికి చెందిన కుమార్‌శాను, అభిజీత్ ఎంతోమంది గాయకులకు అనుకరించాల్సిన స్టాండర్డ్‌గా మారింది. అనుకోకుండా హిందీ సినీ పరిశ్రమలోకొచ్చి, ఆ తర్వాత తన ప్రతిభతో గానామృతంతో 4 దశాబ్దాలపాటు యావత్ భారతీయ సినీ పరిశ్రమనే తన స్వరం వెంట నడిపించిన గాన రసధుని కిశోర్, 13 అక్టోబర్ 1987న మరణించారు. కానీ ఆయన స్వరంలోంచి జాలువారిన పాటలు మాత్రం భారతీయ ప్రేక్షకులను ఓ సన్నిహిత మిత్రుడిలా నిత్యం పలకరిస్తూనే ఉన్నాయి. కిశోర్ లేని హిందీ సినీ సంగీతజీవితం కూడా జీవితమేనా అని ప్రశ్నిస్తున్నాయి. భారతీయ సినీ ప్రపంచంలో గాయకుడిగా, నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, కథా రచయితగా మల్టీ టాలెంట్స్‌ని ప్రదర్శించిన మహనీయ గళాకారుడు. ఏకపక్షంగా వెళ్తున్న సినిమా పాటకు సప్తవర్ణాల ఇంద్రధనుస్సు అద్ది అన్ని ఎమోషన్స్‌నీ పాటలో పొదిగిన స్వర మాంత్రికుడు కిశోర్‌కుమార్.

**ప్రస్తుతం ఆయన లేకపోవచ్చు. కానీ ఆయన పాడిన పాటల్లో ఆయన జీవించి ఉన్నాడు. ఇప్పుడు కిశోర్‌కుమార్ లేడు. కానీ ఆయన పాట ఉంది. ఆయన స్ఫూర్తి ఉంది. మనిషిగా పుట్టిన కిశోర్‌కుమార్ గానమై మిగిలాడు. పాటయై జీవిస్తున్నాడు. మరణంలేని చిరంజీవిగా అజరామరమయ్యాడు.**

## టాప్ - 25 సాంగ్స్ ఆఫ్ కిశోర్!



| పాట | సినిమా | పాట | సినిమా |
|---|---|---|---|
| 1. గాతా రహే మేరాదిల్ | గైడ్ (1965) | 13. సాగర్ కినారే | సాగర్ (1986) |
| 2. రూప్ తేరా మస్తానా ప్యార్ మేరా దీవానా | ఆరాధన (1970) | 14. ఛూకర్ మేరే మన్‌కో | యారానా (1981) |
| 3. పగ్ గుంగ్రూ బాంధ్ మేరా నాఛ్‌తీ | నమక్ హలాల్ (1983) | 15. ఓ సాథీరే | ముకద్దర్ కా సికిందర్ (1978) |
| 4. హాల్ కైసే జనాబ్ కా | ఛల్తీకా నామ్ గాడీ(1958) | 16. ఛల్తే ఛల్తే మేరే యె గీత్ యాద్ రఖ్‌నా | ఛల్తే ఛల్తే (1976) |
| 5. ఖిల్‌తె హై గుల్ యహా | షర్మీలీ (1971) | 17. మేరా జీవన్ కోరా కాగజ్ | కోరా కాగజ్ (1974) |
| 6. మేరే సప్నోంకీ రాణీ | ఆరాధన (1970) | 18. జిందగీ ఏక్ సఫర్ హై సుహానా | అందాజ్ (1971) |
| 7. ముసాఫిర్ హోయారో | పరిచయ్ (1972) | 19. మేరే సామ్నేవాలీ కిడికీమె | పడోసన్ (1968) |
| 8. హమే తుమ్‌సే ప్యార్ కిత్‌నా | ఖుద్రత్ (1981) | 20. తేరే బినా జిందగీ సే కోయి | ఆంధీ (1975) |
| 9. మేరే నైనా సావన్ బాదో | మెహబూబా (1976) | 21. ఓ మేరే దిల్ కె చెయిన్ | మేరీ జీవన్ సాథీ ((1972) |
| 10. జిందగీ కా సఫర్ | సఫర్ (1970) | 22. ఆప్ కీ ఆంఖోం మె కుఛ్ | ఘర్ (1978) |
| 11. దిల్ క్యాకరే | జూలీ (1975) | 23. యె షామ్ మస్తానీ | కటీ పతంగ్ (1971) |
| 12. పల్ పల్ దిల్ కె పాస్ | బ్లాక్‌మెయిల్ (1973) | 24. రిమ్‌ఝిమ్ గిరే సావన్ | మంజిల్ (1979) |
| | | 25. తేరేమేరే మిలన్ కీ యె రైనా | అభిమాన్ (1973) |

## రక్తకణాలు పెంచుకోండిలా..



**డెంగ్యూ ఫీవర్ వచ్చిందంటే ప్లేట్‌లెట్స్ సంఖ్య పడిపోతుంది. చాలామంది ప్లేట్‌లెట్స్‌ను పెంచుకోవడానికి టానిక్‌లు, ట్యాబెట్లు వాడుతుంటారు. ప్లేట్‌లెట్ల సంఖ్యను సహజ పద్ధతిలో పెంచుకోవాలంటే ఈ ఫుడ్ తీసుకుంటే మంచిది.**

- బొప్పాయి ఆరోగ్యానికి మంచిది. పండిన బొప్పాయి ముక్కలు రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే రక్త హీనత సమస్య ఉండదు. బొప్పాయి ఆకులు ప్లేట్‌లెట్ల సంఖ్య పెరగడానికి ఉపయోగపడుతాయి. ఈ ఆకుల్ని నీటిలో వేసి మరగబెట్టి ఆ నీటిని చల్లారాక తాగాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తే ప్లేట్‌లెట్ల సంఖ్య త్వరగా పెరుగుతుంది.
- ఒక కప్పు గోధుమ గడ్డి జ్యూస్‌లో 3 చుక్కల నిమ్మరసం కలిపి తాగినా మంచి ఫలితం వస్తుంది. దానిమ్మలో ఐరన్ అధికంగా ఉంటుంది. రోజూ తీసుకుంటే రక్తకణాల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీంతోపాటు వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుంది.
- విటమిన్ సి అధికంగా ఉండే నిమ్మ, నారింజ, బచ్చలి కూర తింటే రక్తకణాల సంఖ్య వృద్ధి చెందుతుంది. ప్లేట్‌లెట్ల సంఖ్య పెంచడంలో ఉసిరి పాత్ర ఎంతో ఉంది. రోజూ ఉదయాన్నే ఉసిరి జ్యూస్‌లో తేనె కలిపి తాగితే మంచిది.
- రక్తహీనత ఉన్నవారికి బీట్ రూట్ అద్భుతంగా పనిచేస్తుంది. వారానికోసారి బీట్‌రూట్ జ్యూస్ తాగితే బ్లడ్‌లోని ప్లేట్‌లెట్స్ సంఖ్య పెరుగుతుంది. నువ్వుల నూనెతో తయారు చేసిన వంటద్వారా కూడా రక్తకణాల సంఖ్యను పెంచుకోవచ్చు.

## గ్లోబల్ చాలెంజ్



**ఈ నెల దుబాయ్‌లో జరుగుతున్న 'ఫస్ట్ గ్లోబల్ చాలెంజ్'కు భారత్ తరపున ఒక టీం సిద్ధంగా ఉంది. అది కూడా 18 యేండ్ల అమ్మాయిలు. వారు సముద్రం ఎలా కలుషితమవుతుందో, సముద్ర జీవుల మనుగడేంటో చెప్పేస్తున్నారు.**



**ముంబైకు** చెందిన రాధికా సేఖ్‌సరియా, ఆరూషి షా, ఆయూషి నెయినాన్, జస్మిహర్ కొచ్చర్, లావణ్య అయ్యర్. ఈ ఐదుగురు అమ్మాయిలు కలిసి టీంగా మారారు. వీరు సముద్రాన్ని కాపాడేందుకు రోబో తయారీకి సై అంటున్నారు. ప్లాస్టిక్, మరేఇతర కారణాలు ఏవైనా సముద్రంలో అంతరించిపోతున్న జీవులను సంరక్షించడానికి ఒక పోటీ రానుంది. అమెరికాకు చెందిన ఓ ఎన్జీవో ఆధ్వర్యంలో ఈ పోటీ జరగనున్నది. దీని పేరు 'ఫస్ట్ గ్లోబల్ చాలెంజ్'. ఈ పోటీలో ప్రపంచం నలుమూలల నుంచి 193 దేశాలకు చెందిన 2000 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. రోబో డిజైన్, కన్‌స్ట్రక్షన్ అండ్ ఎలక్ట్రికల్స్ విభాగాన్ని ఆరూషి షా చూసుకుంటున్నది. 'ఫండ్ రైజింగ్ అండ్ ప్రోగ్రామింగ్'ను రాధికా సేఖ్‌సరియా పర్యవేక్షిస్తున్నది. అవుట్ రీచ్ అండ్ ప్రోగ్రామింగ్‌పై ఆయూషి నెయినాన్ పని చేస్తుంటే, ప్రోగ్రామిండ్ అండ్ స్ట్రాటజీని జస్మిహర్ కొచ్చర్, రోబో కన్‌స్ట్రక్షన్ అండ్ స్ట్రాటజీని లావణ్య అయ్యర్ పరిశీలిస్తున్నది. విద్యార్థులంతా 'సముద్రం కలుషితమవడానికి కారణాలు, సముద్రజీవుల మనుగడ, భూగోళం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారాలను తమ ప్రాజెక్టుల ద్వారా వివరించాలి. 20 బృందాలతో పోటీపడి, 4 టెక్నికల్ రౌండ్లను ఎదుర్కొని ఈ టీమ్ పోటీకి ఎంపికయింది. వీరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోబోటిక్స్‌పై అవగాహన పెంచుతున్నారు.

## పిల్లలు పక్క తడుపుతున్నారా?



**పిల్లలు పక్క తడిపే అలవాటుని మెడికల్ టర్మినాలజీలో 'నాక్టర్నల్ ఎన్యురెసిస్' అంటారు. ఈ సమస్య పిల్లలకు ఓ వయసు వచ్చే వరకూ ఉంటుంది. అయితే కొందరు పిల్లలు 6, 7 సంవత్సరాలు వచ్చాక కూడా ఈ అలవాటు మానుకోరు. ఇదే కొనసాగితే ఆందోళన తప్పదంటున్నారు నిపుణులు.**

- పడుకునే గది ఉష్ణోగ్రత తక్కువగా ఉండడం. పాలు, నీళ్లు లాంటి ద్రవపదార్థాలను ఎక్కువగా తీసుకోవడం, పడుకునే ముందు ఏదైనా తాగడం వంటి వాటివల్ల ఈ సమస్య తలెత్తవచ్చు.
- బిడ్డ మూత్రాశయం తక్కువగా అభివృద్ధి చెందడం లేదా ఇంకా అభివృద్ధి చెందుతున్న దశలోనే ఉందా అనేది నిర్ధారించుకోవాలి. ఈ సమస్యలు ఉంటే పిల్లలు మూత్రాన్ని నియంత్రించలేరు. బిడ్డ ఆహారంలో అధికంగా కెఫిన్, డైయూరిటక్స్ వంటివి ఎక్కువగా ఉన్నా మూత్రం ఉత్పత్తి పెరుగుతుంది. ఒక్కోసారి బద్ధకం కూడా కారణం కావొచ్చు.
- పిల్లలు రాత్రిపూట ఎక్కువసార్లు పక్క తడిపితే మధుమేహం, యూరినరీ ట్రాక్ ఇన్‌ఫెక్షన్, మానసిక ఒత్తిడి, జన్యుపరమైన సమస్యలుగా గుర్తించాలి. ఇలాంటి వారిని పిల్లల వైద్యుడికి చూపించాలి. పిల్లలకు వాల్‌నట్స్, కిస్మిస్ తినడం అలవాటు చేస్తే సమస్య కొంతవరకు తగ్గుతుంది.
- పిల్లలకు పూటకో అరటిపండు తినిపించాలి. ఇది జీర్ణవ్యవస్థకు తోడ్పడుతూ, మూత్రాశయంలో అదనపు ద్రవాన్ని నిరోధించడానికి సహాయపడుతుంది. రాత్రిపూట తింటే దగ్గు వచ్చే అవకాశం ఉంటుంది. పొద్దున, మధ్యాహ్నం, సాయంత్రం అరటిపండు తినిపించడం మంచిది.
- దాల్చిన చెక్కను పొడిచేసి దాన్ని కొద్దిగా తీసుకొని అందులో కొద్దిగా తేనె కలిపి ఇస్తే పక్క తడిపే అలవాటుని నివారించవచ్చు. రాత్రి వేళల్లో పిల్లలు స్వీట్లు, చాక్లెట్లు వంటివి తినకుండా చూడాలి.

II.
నమస్తే తెలంగాణ
# చింతన
[ కరీంనగర్ ]
ఆదివారం 13 అక్టోబర్ 2019

**మంచిమాట**



శాంతి ఒక చిరునవ్వుతోనే మొదలవుతుంది!

**- మదర్ థెరీసా**
జయంతి: 26 ఆగస్టు
వర్ధంతి: 5 సెప్టెంబర్
జీవితకాలం: 1910-1997

# రామాయణమే పారాయణం!

**ఇవాళ (ఆశ్వీయుజ పౌర్ణమి) సంస్కృత ఆదికవి భగవాన్ వాల్మీకి జయంతి. అక్టోబర్ 18న తెలుగులో తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ వారి వర్ధంతి. వీరిరువురికీ వర్తించే విషయం 'రామాయణం.' అందుకే, ఈ చిన్న ప్రస్తావన.**

భారతీయ తొలి ఇతిహాస మహాకావ్యాన్ని సంస్కృతంలో వాల్మీకి సృష్టిస్తే, అద్భుత తెలుగు పద్యకావ్యంగా విశ్వనాథ వారు అందించారు. రామాయణ గాథలోని గొప్పతనం మరీ ముఖ్యంగా ఈతరం వారిలో ఎందరికి తెలుసు? అంతో ఇంతో 'కట్టె కొట్టె తెచ్చె' అన్నట్టుగా ఇతివృత్తం మాత్రం చాలామందికి తెలిసినా, దానిలోని ఆయా పాత్రల ఔచిత్య పరమార్థం తెలిసిన వాళ్లు తక్కువే. పై ఇరువురు మహానుభావుల ప్రత్యేక దినోత్సవాల సందర్భంలోనైనా రామాయణ విశిష్ఠతను అందరం విధిగా తెలుసుకొనే ప్రయత్నం చేద్దాం. మూల రచన (వాల్మీకి) సంస్కృతంలో మహోన్నతంగా ఉంటే, తెలుగులో అత్యంత విలక్షణమైన పంథాలో విశ్వనాథ వారు అందించారు. 'కల్పవృక్షం' అని పేరు పెట్టారంటేనే దాని ధర్మసమున్నతను అర్థం చేసుకోవచ్చు. చదువుకోగలిగిన వారికి చదువుకొన్నంత. జీవితానికి కావలసినంత ధర్మచింతన లభిస్తుంది. అప్పుడు 'రామాయణం ఓ ఎడతెగని గాథ'గా చులకన చేసే వారికి దీటైన సమాధానం చెప్పగలం కూడా. వాల్మీకి మహర్షిలోని ఆత్మీయ కోణాన్నేకాదు, అంతకు మించిన తెలుగుతనాన్ని విశ్వనాథ వారు ఆవిష్కరించారు. ఒక భర్త భార్య (దశరథుడు) కిచ్చిన మాటకు ఎలా కట్టుబడాలి? అన్నతమ్ముల మధ్య ఉండాల్సిన అనుబంధం, భార్యాభర్తల నడుమ పవిత్రప్రేమ వంటివే కాదు, ఏకపత్నీ వ్రతం, పతివ్రతా స్త్రీ (సీతమ్మ) సుగుణశీలత, స్నేహనీతి, రాజధర్మం వంటివన్నీ రామాయణ గాథ నిండా ప్రతి పాత్రలోను, సన్నివేశంలోనూ సాక్షాత్కరిస్తాయి. అందుకే, ఇది కోట్లాది మందికి నిత్యపారాయణ గ్రంథమైంది.

**ఇలా చేద్దాం**



---

**మల్లాది వెంకట కృష్ణమూర్తి** | **తీర్థయాత్ర 25**



# నర్మద పరిక్రమ



## బదరీనాథుని సేవలో కళ్యాణి మాయి!

(గత సంచిక తరువాయి)

**హిమాలయాల్లోని** బదరీనాథ్‌లో సంత్ నివాస్‌లో నివసించే కళ్యాణి మాయిని చూడటానికి వెళ్లినప్పుడు నాకు అతను పరిచయం అయ్యారు. సంత్ నివాస్‌లోనే ఉంటున్న సుబోధ్ తొంభయ్యవ పడిలో పడ్డ ఆవిడ దుస్తులను ఉతకడం, అన్నం వండి పెట్టడం, చేతిని పట్టుకొని గుడికి తీసుకెళ్లడం వంటి సేవలను చేస్తున్నారు. అతను '2007లో కాలి నడకన నర్మద నది పరిక్రమను చేయబోతున్నానని' చెప్పారు. అతనికి నా ఫోన్ నంబరు ఇచ్చి ఏదైనా అవసరం ఉంటే ఫోన్ చేయమని చెప్పాను.

మొదటిసారిగా సుబోధ్ మధ్యప్రదేశ్‌లో హోషంగాబాద్‌లోని ఓ ఆశ్రమం నుంచి మా ఇంటికి నేను నర్మద పరిక్రమకు రాక మునుపు ఫోన్ చేసి, 'నేను రాసిన 'జయం' నవల చదవాలనుందని, వీలుంటే పంపమని' అడిగారు. నేను బదరీనాథ్‌లో అతనికి ఇచ్చిన నేను రాసిన 'దైవం వైపు' అనే పుస్తకంలో 'జయం' ప్రకటన చూసి ఆ ఫోన్ చేశారు. రామకృష్ణ మఠం ప్రచురించిన 'సన్యాస శిష్యుల సహజీవనం' చదవాలని ఉందని కూడా చెప్పారు. అతనున్న ఆశ్రమానికి వాటిని పంపాను. అవి అందాయని చెప్పడానికి అతను హైదరాబాద్‌లోని మా ఇంటికి ఫోన్ చేస్తే, వెంకటేశ్వరరావు సెల్ నంబర్ ఇచ్చి 'ఆ నంబర్‌లో నన్ను కాంటాక్ట్ చెయవచ్చని' చెప్తే, అతను ఫోన్ చేశారు.

చాతుర్మాస దీక్షా సమయం కాబట్టి, తను ఇంకా హోషంగాబాద్‌లోని అదే ఆశ్రమంలో ఉన్నానని సుబోధ్ చెప్పారు. మేము ఏ రోజుల్లో ఎక్కడుంటామో కనుక్కొని ఆ ట్రిప్‌లో మమ్మల్ని నర్మదా తీరంలో చూసే అవకాశం ఉండదని, ఎవరో దయ తలచి తన సెల్‌ఫోన్‌ను ఉపయోగించుకోవడానికి ఇస్తే నాకు ఫోన్ చేశాననీ చెప్పారు. అడవుల్లో చాలా అవస్థ పడ్డానని, అదంతా తన పూర్వజన్మ కర్మఫలం అని, నర్మద మాత దయవల్ల ఇప్పుడు తాను క్షేమంగా ఉన్నానని, తనకు నర్మద మాత దర్శనానుభూతి అనేకసార్లు కలిగిందనీ చెప్పారు. తన అనుభవాలను ఓ పుస్తకంలో రాసి ఉంచుతానని కూడా చెప్పారు.

**కళ్యాణి మాయి**

ఇక్కడ కళ్యాణి మాయి గురించి చెప్పాలి. ఆవిడను అంతా 'కళ్యాణి మాయి' అనే పిలుస్తారు. బదరీనాథ్ ఆలయ పూజారులకు కూడా ఆవిడంటే ఎంతో గౌరవం. చిన్న వయసులోనే ఆమె బదరీకి వచ్చింది. గుడికి పావు కిలోమీటర్ దూరంలో, అలకానంద నదికి ఆవలివైపు వున్న సంత్ నివాస్‌లో నివసిస్తూ రోజూ ఉదయం, సాయంత్రం గుడికి వెళ్లి బదరీనాథుడ్ని దర్శిస్తుంది. బదరీలోని మహాత్ముల్లో ఈవిడ ఒకరు. చాలా మంది ఆధ్యాత్మిక సాధకులు ఆవిడను దర్శిస్తారు. గాయత్రి గారు నన్ను మొదటిసారి సంత్ నివాస్‌లోని ఆవిడ దగ్గరకు తీసుకెళ్లారు. కళ్యాణి మాయి మాతో మాట్లాడుతూనే మాకు ఏం పెట్టాలా అని వెదికి, ఎండు ఖర్జూరాలను మా అందరికీ ఇచ్చింది. ఆవిడ అందరినీ నిస్వార్థంగా ప్రేమిస్తుంది. ఆవిడ మన తరపున భగవంతుడ్ని ప్రార్థిస్తూ 'శక్తి దే భక్తి దే' అంటుంది.



కళ్యాణి మాయి

**బదరీనాథ్‌లోని మహాత్ముల్లో కళ్యాణి మాయి ఒకరు. చాలా మంది ఆధ్యాత్మిక సాధకులు ఆవిడను దర్శిస్తారు. గాయత్రి గారు నన్ను మొదటిసారి సంత్ నివాస్ లోని ఆమె దగ్గరకు తీసుకెళ్లారు.**

దీపావళి మర్నాటి నుంచి ఆరునెలల కాలం బదరీ ఆలయం మూసి వేసినప్పుడు అంతా కిందికి వస్తారు. కాని, సుమారు డజనుమంది సాధకులు మిలటరీ వారి అనుమతి తీసుకొని ఆ ఆరునెలలు అంటే, తిరిగి గుడి తెరిచేదాకా సరిపడే ఆహార పదార్థాలను జమ చేసుకొని అక్కడే ఉంటారు. చాలాకాలం ఆవిడ బదరీనాథ్ నుంచి కిందికి దిగి రాకుండా అలా అక్కడే ఉంది. కాని, ఇటీవల దేవప్రయాగకు వెళ్లిపోతున్నది. ఆవిడకు చాలా సిద్ధులు ఉన్నాయని భక్తుల నమ్మకం. కాని, వాటిని ఆవిడ ఎన్నడూ ప్రదర్శించిన దాఖలాలు లేవు. ఆవిడకు లివర్, కిడ్నీలు పనిచేయడం లేదని డెహ్రాడూన్‌లో ఓ హాస్పిటల్‌లో జరిగిన వైద్య పరీక్షలో తెలిసినా, ఆమె ఇంకా జీవించి ఉండటం లౌకిక భాషలో 'మెడికల్ మిరాకిల్'. ఆధ్యాత్మిక భాషలో దైవకృప. అలాంటి ఆవిడకు సుబోధ్ సేవ చేశారు. నర్మద నది పరిక్రమకు ఆమెను వదిలి వెళ్లే సుబోధ్ తిరిగి ఎప్పుడు హిమాలయాలకు వెళ్తానో, మళ్లీ ఆవిడను చూస్తానో లేదోనని ఆమె ఆశీర్వచనాలు తీసుకొని వెళ్లారు. 'ఆవిడకు చేసిన సేవ మిగిలిన అన్ని సాధనలకన్నా ఉత్తమం' అని సుబోధ్‌తో చెప్పాను. కళ్యాణి మాయి ఆరోగ్యం క్షీణించడంతో నైనిటాల్‌లోని హాస్పిటల్‌కు తీసుకెళ్లారని ఇది రాసేప్పుడు బదరీనుంచి వార్త అందింది.

**బరౌచి**

సాయంత్రం నాలుగుకు మాకు బస్‌లోంచి నర్మద నది, సర్దార్ వల్లభభాయ్ బ్రిడ్జి, ఎడమవైపు సముద్రం కనిపించాయి. వెంటనే సముద్రుడికి నమస్కారం చేశాను. ఉరకలు వేస్తూ అనేక ఉపనదులను తనలో కలుపుకొని వచ్చే నర్మద నది అరేబియా సముద్రంలో కలిసేది ఈ 'బే ఆఫ్ కాంబే'లోనే. దీన్ని ఇప్పుడు 'బే ఆఫ్ కంభాట' అని పిలుస్తున్నారు. 'పుట్టిన ప్రతిదీ గిట్టక మానదు' అనే ఆధ్యాత్మిక సత్యాన్ని ఋజువు చేస్తూ నర్మద ఇక్కడ సముద్రంలోఅంతమవుతుంది.

-సశేషం

---

**ప్రబోధం**

# దృష్టి జ్ఞానం!

**కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అలవర్చుకోవలసిన ఆధ్యాత్మిక దృష్టిని తెలియజేప్పే విలువైన రచన చదవండి**

- ప్రేమపూర్వకంగా తల్లిదండ్రులవైపు మనం చూసే చూపుకు హజ్‌యాత్ర చేసినంత పుణ్యం లభిస్తుంది!

  **- ప్రవక్త (అల్లాహ్)**
- 'ఇస్లాం మతస్థులు ఖురాన్ చదవగానే సరిపోతుందా! అందులోని సారాన్ని గ్రహించాలి'

  **- సద్గురు షిరిడీ సాయిబాబా**

మనిషిని మాయలో పడేసే ఇంద్రియాల్లో 'కంటిచూపు' ఒకటి. నేత్రశక్తిని మనం దేనికోసం వినియోగించాలి? ఇదే అందరూ తెలుసుకోదగ్గ సత్యం. చాలా సహజంగా కొందరి కండ్లు, వాళ్లకు తెలియకుండానే కొన్ని తప్పలు చేస్తుంటాయి. మానవజన్మను పవిత్రమైందిగా, ధార్మికమైందిగా భావించేవారు చక్షురింద్రియం వలలో పడరు. దానికోసం ఏం చేయాలో తెలుసుకోండి.



**మన** కనుచూపులు ఒక్కోసారి మనల్ని కష్టాలపాలు చేస్తాయి. అవే కనుచూపులు మరోసారి ఎనలేని సంతోషాన్ని కలిగిస్తాయి. కష్టాలు తెప్పించి, కన్నీళ్లు పెట్టిస్తాయి. సంతోషం మన చూపుల్లో చల్లని వెన్నెలను కురిపిస్తుంది. మొత్తం మీద మనం చూసే చూపుమీదే మన వ్యక్తిత్వమూ ఆధారపడి ఉంటుంది కదా. అయితే, కనుచూపుల్లోనూ ఎన్నో రకాలున్నాయి. కనుసైగల్లోనూ తేడాలున్నాయి. మన బాధ, సంతోషం, ఆక్రోశం.. ఏదైనా కనుచూపుల్లో వ్యక్తమవుతుంటుంది. ఈ చూపుల విషయంలోనూ ఇస్లాం పవిత్రగ్రంథం ఖురాన్ కొన్ని సూచనలు చేసింది. మన దృష్టిపథాన్ని చక్కగా ప్రబోధించింది.

ఏం చూడకూడదో, ఏం చూడాలో ఖురాన్ చెబుతుంది. ఎలా చూడాలో, ఎలా చూడకూడదో కూడా ప్రవక్త చేసి చూపెట్టారు కూడా. 'మీ చూపులను కిందికి వాల్చండి' అని కరాఖండిగా ఖురాన్ హెచ్చరించింది. అంటే, దానర్థం? ఈ చూపులే ఒక్కోసారి మనిషిని ఎంతో నీచస్థాయికి దిగజారుస్తాయి. ఉదా॥కు మనల్ని కన్న అమ్మానాన్నలవైపు ప్రేమతో చూడాలన్నారు ప్రవక్త. ఇలా ప్రేమపూర్వకంగా తల్లిదండ్రులవైపు చూసే చూపుకు హజ్‌యాత్ర చేసినంత పుణ్యం లభిస్తుందనీ అన్నారు. దీన్నిబట్టి, మన పవిత్రమైన, ఆత్మీయమైన చూపుకు ఎంత ప్రాధాన్యం ఉందో తెలుస్తున్నది. అలాగే, పెద్దలను గౌరవ భావంతో చూడాలని మన ప్రవక్త అన్నారు. పిల్లల పట్ల ప్రేమ, వాత్సల్యంతో కూడిన చూపులను సారించమన్నారు. తోటివాడి కష్టాలు చూసి మన కళ్లు చెమర్చాలనీ అన్నారాయన.

మనం చేసిన పాపాలపట్ల అపరాధభావంతో మన కళ్ల నుండి అశ్రువులు రాలాలని ప్రవక్త పేర్కొన్నారు. అల్లాహ్‌కు ఈ ప్రపంచంలో రెండు బొట్లు అంటే ఎంతో ఇష్టం. వాటిలో ఒకటి మన కళ్లనుండి రాలిన అశ్రువులు. ఎవ్వరూ చూడకుండా రాత్రివేళ చివరి ఘడియల్లో అల్లాహ్ ముందు తలవంచి దైవభీతితో మన కళ్లల్లో నుండి ఎప్పుడైనా కన్నీళ్లు రాలాయా? అని మనల్ని మనమే ప్రశ్నించుకోవాలి. ప్రేమ, వాత్సల్యం ఉట్టి పడేలా ఎప్పుడైనా మన తల్లిదండ్రులకేసి చూశామా? గుర్తు తెచ్చుకొందాం. అంతేకాదు, మన చుట్టూ వున్న సమాజంలో జరుగుతున్న చెడు పనులు, దౌర్జన్యాల పట్ల మన కళ్లు ఎన్నడైనా ఉక్రోశం, పౌరుషంతో ఎర్రబడ్డ సందర్భాలు ఉన్నాయా? ఆలోచించండి.

మనకు తెలియదనుకొంటాం. కానీ, అల్లాహ్ మన చూపుల చౌర్యాన్ని కూడా పసిగట్టగలడు. అందుకే ప్రవక్త మహనీయులు పరస్త్రీపై తొలిచూపు పడగానే వెంటనే దృష్టి మరల్చుకోవాలని తాఖీదు ఇచ్చారు. 'మొదటి చూపు నీదే. కాని రెండో చూపు సైతాన్ చూపు' అన్నారు. ఇలా పడ్డ చెడు చూపు మనిషిని ఎక్కడికో దిగజారుస్తుంది. ఇప్పుడు మనం చేస్తున్న దుర్మార్గాల్లో సగం ఈ చూపుల పర్యవసానమే. ''అతడు తన నెవ్వరూ అదుపు చేయలేరని అనుకుంటున్నాడా? మేం అతనికి రెండు కళ్ళు, ఒక నాలుకా, రెండు పెదవులూ ప్రసాదించలేదా? ఇంకా స్పష్టమైన రెండు (మంచీ చెడుల) మార్గాలనూ అతనికి చూపాం'' (ఖురాన్). ఆ రోజు మన రెండు కళ్ల విషయంలో అల్లాహ్‌కు జవాబు చెప్పుకోవాలన్న సంగతి బోధపడుతుంది.

ఇన్ని పనులు చేస్తేనే అల్లాహ్ మనకు ఆ అనంత స్వర్గలోకాన్ని ప్రసాదిస్తాడు. ఇదే విషయాన్ని ఖురాన్ ఇలా వర్ణించింది. ''ఈ మహాభాగ్యాల మధ్య సిగ్గులొలికే చూపులుగల సుకన్యలు ఉంటారు. ఈ స్వర్గవాసులకు పూర్వం వారిని ఏ మానవుడు గానీ, ఏ జిన్నాతు గానీ తాకి ఉండలేదు.'' అందుకే సిగ్గు, బిడియాలతో జీవితం గడుపుదాం. మన పిల్లలను సిగ్గు, బిడియాలకు ప్రతీకలుగా తీర్చుదిద్దుదాం. నిస్సిగ్గు, నిర్లజ్జకు దగ్గర చేసే దారులన్నింటినీ మూసివేద్దాం.

యూట్యూబ్, సోషల్ మీడియాను పరిమితంగా వాడుకుందాం. సిగ్గు, బిడియాలు ఒక ముస్లిమ్‌కు ఆభరణాల వంటివి. సిగ్గూ ఎగ్గూలేని చూపుల నుంచి మన యువతరాన్ని, మన సంతానాన్ని కాపాడుకుందాం. చెడు ఎంత వేగంగా వైరల్ అవుతుందో అంతే వేగంగా మట్టిలో కొట్టుకుపోతుంది. మంచి చాలా నెమ్మదిగా వైరల్ అయినా అది నిలకడగా నిలిచి పోతుంది. వేగంగా వైరల్ అయ్యే చెడు చూపుల మాయలో పడి కొట్టుకుపోకుండా మన చూపుల్ని నియంత్రించుకుందాం. మరీ ముఖ్యంగా చూపుల చౌర్యం విషయంలో ఓ కన్నేసి ఉంచుదాం. మన చూపుల్ని మనం కాపాడుకుందాం.

**- మహమ్మద్ ముజాహిద్**
సెల్: 96406 22076

### ఆ ఔన్నత్యాన్ని కాపాడుదాం!

ఈ లోకంలో మన కళ్లను మంచివైపే దృష్టి సారిద్దాం. మన చూపులను కిందికి వాల్చి ఉంచుదాం. మన తల్లిదండ్రులవైపు ప్రేమ వాత్సల్యాలతో చూద్దాం. చెడుచూపు నుంచి మనల్ని మనం కాపాడుకుందాం. సృష్టి అందాలను వీక్షించి అల్లాహ్ ఔన్నత్యాన్ని చాటుదాం. మన చుట్టూ సమాజంలో జరుగుతున్న దుర్మార్గాలను అల్లాహ్ ముందు ఏకరువు పెట్టి కన్నీటి పర్యంతమవుదాం. అన్నింటికీ మించి మనకు రెండుకళ్లను, చూసే శక్తిని ప్రసాదించిన అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుందాం. సమాజంలో కళ్లు లేని కబోదులకు మార్గం చూపుదాం. కళ్లుండీ చూడలేని వాళ్ల మనో నేత్రాలు తెరిపించమని అల్లాహ్‌ను వేడుకుందాం.



---

# మానవీయ దైవం!

**సద్గురు షిరిడీ సాయిబాబా 'సమాధి ఉత్సవం' (అక్టోబర్ 15) సందర్భంగా వారి ఆధ్యాత్మిక తత్వాన్ని పరిచయం చేసే చిన్న ప్రస్తావన.**

**జ్ఞానదీపం**



**'మనిషిని** ఉన్నదున్నట్లుగా, అనవసర పటాటోపాలేవీ లేకుండా దైవత్వం వైపు నడిపించే ఆధ్యాత్మిక మార్గం ఏదైనా ఉందా?' అంటే అది సద్గురు షిరిడీ సాయిబాబా వారిదే. 'ప్రశాంతమైన, నిర్మలమైన మనసొకటి చాలు, అదే మనకు శాశ్వతానందాన్ని ప్రసాదిస్తుంది' అన్న అద్భుత దివ్యసందేశాన్ని ఆయన లోకానికి అందించిన తీరు అసాధారణం. ఆ భగవదారాధన ఎంత సులభమంటే మనం మన జీవితాన్ని ప్రేమిస్తున్నంత! ప్రకృతి స్వచ్ఛతలో ఉన్నంత సహజత్వం అందులోనిది. అందుకే, షిరిడీ సాయి కులమతాలు, పేదగొప్పలకు అతీతంగా 'మానవీయ దైవం' అయ్యారు. 'దేవుని కోసం ఉపవాసాలు వద్దు. మిమ్మల్ని మీరు కష్టపెట్టుకోవద్దు. ఒక సామాన్య మానవునిగానే ఉండండి. ఆర్భాటాలకు పోతూ అతి చేయకండి. జీవితంలో నీతిగా, నిజాయితీగా ఉండండి. నిష్కల్మషమైన మనసుతో దైవారాధన చేయండి. అప్పుడు లభించే తృప్తి మనల్ని ఆనందమయం చేస్తుంది. అదే శాశ్వత పరమానందం వైపు నడిపిస్తుంది'. ఈ మార్గమే ఎందరికో నచ్చింది.

మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా అత్యధికంగా ప్రజలను భగవదారాధన వైపు ప్రభావితం చేయగలిగిన అతికొద్దిమంది ఆధునిక భారతీయ యోగుల్లో షిరిడీ సాయి ఒకరు. 'ఏ మతం వారికైనా దేవుడు ఒక్కడే' (సబ్ కా మాలిక్ ఏక్ హై) అన్న ఒకే ఒక్క నినాదం ఆయన ఆధ్యాత్మిక తత్వాన్ని చెప్పకనే చెబుతుంది. షిరిడీ సాయి నిజంగానే ఒక సామాన్య మానవుడుగా ఈ నేలపై నడయాడాడంటే నమ్మశక్యం కానంతగా ప్రజల మనసుల్లో దైవిక భావనను సంపాదించుకొన్నారు. వారిలోని నిరాడంబరత, నిజాయితీ, స్థితప్రజ్ఞత, సహనం, దయాగుణం, దక్షత, దీక్ష వంటివన్నీ ఒక ఎత్తయితే 'మానవీయ మమకారం' ఒక్కటీ మరో ఎత్తు. 'తోటి మనుషులపట్ల ఆయన చూపించిన కారుణ్యం ఒక సాధారణ మానవుడికి ఎలా సాధ్యమో కదా' అనిపిస్తుంది. అందుకే, భక్తులు ఆయనను 'కారణజన్ముడు'గా తలుస్తారు.

మన జాతిపిత బాపూజీ (మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ)వలె షిరిడీ సాయికూడా హిందూ-ముస్లిమ్ ప్రజలలో సమైక్యత కోసం జీవితాంతం తపించారు. ఆయనను ఏ ఒక్క ముస్లిమ్‌గానో లేక హిందువుగానో పరిమితం చేస్తే అది పూర్తిగా ఆయన ఆధ్యాత్మిక తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకోనట్టుగానే భావించవలసి ఉంటుంది. షిరిడీ సాయి పుట్టుక (జయంతి: సెప్టెంబర్ 28, వర్ధంతి: అక్టోబర్ 15, జీవితకాలం: 1835-1918) తో ఏ మతానికి చెందిన వారో, అసలు వారి తల్లిదండ్రులు ఎవరో కూడా ఇప్పటికీ ఎవరికీ తెలియదు. వస్త్రధారణ, నివసించిన ప్రదేశం (మశీదు), పెరిగిన- తిరిగిన వాతావరణం వంటివాటి ఆధారంగా తనను ఫలానా మతం వారిగా నిర్ధారించడమూ భావ్యం కాదు. ఎందుకంటే, షిరిడీలోని వారి మందిరానికి 'ద్వారకామాయి' అనే పేరు పెట్టుకొన్నారు. ఆయనను ముస్లిములు ఎంతగా ఆరాధిస్తారో హిందువులూ అంతే అధిక సంఖ్యలో సాక్షాత్ దైవస్వరూపంగానే భావిస్తారు.

షిరిడీ సాయి అందరి యోగుల్లాంటి వారు కాకపోవడమే అసంఖ్యాక ప్రజలు ఆయనవైపు ఇంతగా ఆకర్షితులు కావడానికి ముఖ్యకారణంగా చెప్పాలి. 15వ శతాబ్దికి చెందిన గొప్ప భక్తకవి కబీరు (సంత్ కబీర్ దాస్) లోని హిందూ ముస్లిమ్ సమైక్యతా ప్రభావం ఆయనపై తీవ్రంగా ఉందనడానికి నిదర్శనంగా వారు 'తన మతం కబీరుదని' ప్రకటించారు. ప్రపంచ ప్రసిద్ధ హైందవ పుణ్యక్షేత్రమైన కాశీ (వారణాసి)లో జన్మించి, ముస్లిమ్‌ల ఇంట పెరిగి, శ్రీరామునికి భక్తునిగా మారిన ఆనాటి భక్తి ఉద్యమ ఆధ్యాత్మిక వేత్త కబీరు ధార్మిక ప్రవృత్తి షిరిడీ సాయిలోనూ సాక్షాత్కరిస్తుంది. 'దేవుడు అంతటా, అందరిలోనూ ఉన్నాడు. ప్రతి ఒక్కరూ నీతి, దయ, సహనం, భక్తి, విశ్వాసం, దీక్ష, ఓర్పు, సాధనలను అలవర్చుకొని ప్రేమపూర్వకమైన జీవితాన్ని గడపాలి' అని ఆయన ప్రబోధించారు.

**- సావధానశర్మ**

**అర్థం పరమార్థం**

మరల నిదేల రామాయణం బన్నచో
నీ ప్రపంచకమెల్ల నెల్లవేళ
తినుచున్న అన్నమే తినుచున్న దిన్నాళ్లు
తన రుచి బ్రదుకులు తనివిగాన
చేసిన సంసారమే చేయుచున్నది
తనదైన అనుభూతి తనదిగాన
తలచిన రామునే తలచెద నేనును
నా భక్తి రచనలు నావిగాన
కవి ప్రతిభలోన నుండును గావ్యగత శ
తాంశముల యందు తొంబదియైన పాళ్లు
ప్రాగ్విపశ్చిన్మతంబున రసము వేయి
రెట్లు గొప్పది నవకథా దృతిని మించి.

**- విశ్వనాథ సత్యనారాయణ** (రామాయణ కల్పవృక్షం)



**'రామాయణాన్ని** ఎందరో రాశారు. తిరిగి అదే రాయాలా?' అన్న ప్రశ్న వచ్చినప్పుడు విశ్వనాథ సత్యనారాయణ వారు చెప్పిన పద్యసమాధానమిది. మనం తిన్న అన్నమే మళ్లీ మళ్లీ తింటుంటాం. తల్లిదండ్రులు చేసిన సంసారాన్నే పిల్లలతోనూ చేయిస్తారు. ఎందుకు? అంటే, ఇదొక కాలచక్రం. సృష్టి నైజం. ఎవరి అనుభూతులు, ఆలోచనలు వారివి. కొత్త దృక్పథాలు, సృజనాత్మక భావనలు అలానే వెలువడతాయి. పాతదే అయినా కొత్తగా చెప్పాలి. అప్పుడే పరమార్థాలు బోధపడతాయి. అలా రాసినందుకే వారి 'రామాయణ కల్పవృక్షాని'కి భారతీయ అత్యున్నత సాహిత్య పురస్కారం జ్ఞానపీఠ్ లభించింది!

---

# నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం —



**ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో నావిక్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

## విశాఖ ఐఐఎంలో

**విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో ఎంబీఏ ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **కోర్సు:** ఎంబీఏ (2019-2021)
- **స్పెషలైజేషన్:** డిజిటల్ గవర్నెన్స్&మేనేజ్‌మెంట్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** నవబర్ 30
- **వెబ్‌సైట్:** http://www.iimv.ac.in

## కోస్ట్‌గార్డ్‌లో పదోతరగతితో కొలువులు

- **పోస్టు:** నావిక్ (డొమెస్టిక్ బ్రాంచి-కుక్&స్టివార్డ్)
- **అర్హతలు:** కనీసం 50 శాతం మార్కులతో పదోతరగతి ఉత్తీర్ణత. ఎస్సీ, ఎస్టీలకు 45 శాతం మార్కులతో ఉత్తీర్ణత సరిపోతుంది.
- **వయస్సు:** 2020, ఏప్రిల్ 1 నాటికి 18-22 ఏండ్ల మధ్య ఉండాలి. అంటే 1998 ఏప్రిల్ 1 నుంచి 2002 మార్చి 31 మధ్య జన్మించి ఉండాలి.
- **శారీరక ప్రమాణాలు:** కనీసం 157 సెం.మీ. ఎత్తు ఉండాలి. ఎత్తుకు తగ్గ బరువు, ఛాతీ ఉండాలి. గాలి పీల్చినప్పుడు 5 సెం.మీలు వ్యాకోచించాలి.
- **జీతభత్యాలు:** ప్రారంభవేతనం నెలకు రూ.21,700/- (లెవల్-3)తోపాటు అదనంగా డీఏ, ఇతర అలవెన్సులు ఇస్తారు.
- **పదోన్నతులు:** నావిక్ నుంచి ప్రధాన అధికారి వరకు పదోన్నతి పొందవచ్చు. ప్రధాన అధికారి పేస్కేల్ నెలకు రూ.47,600 + డీఏ.
- **ఇతర సౌకర్యాలు:** రేషన్, దుస్తులు, కుటుంబంలోని అందరికీ ఉచిత వైద్యం, ఉచిత వసతి సౌకర్యం, 45 ఈఎల్స్, 8 సీఎల్స్, క్యాంటీన్ సౌకర్యం కల్పిస్తారు.
- **ఎంపిక విధానం:** రాతపరీక్ష, పీఎఫ్‌టీ, వైద్యపరీక్షల ద్వారా చేస్తారు.
- **శిక్షణ:** ఎంపికైన అభ్యర్థులకు ఏప్రిల్ 2020 నుంచి ప్రారంభమవుతుంది.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో అక్టోబర్ 30 నుంచి ప్రారంభం
- **చివరితేదీ:** నవంబర్ 8 (సాయంత్రం 5 వరకు)
- **వెబ్‌సైట్:** www.joinindiancoastguard.gov.in

## ఐఐఎస్ఈఆర్‌లో

**తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్‌లో పీహెచ్‌డీ ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **ప్రోగ్రామ్:** పీహెచ్‌డీ జనవరి 2020
- **విభాగాలు:** బయాలజీ, కెమిస్ట్రీ, ఎర్త్&క్లైమెట్ సైన్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- అర్హతలు, ఎంపిక, చివరితేదీ తదితర వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
- **వెబ్‌సైట్:** http://www.iisertirupati.ac.in

## కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో

**కొచ్చిలోని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **పోస్టు:** జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్
- **మొత్తం ఖాళీలు:** 16
- **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సేఫ్టీ.
- **పేస్కేల్:** రూ.23,500-77,000/-
- **అర్హతలు:** సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా (ఇంజినీరింగ్) ఉత్తీర్ణత, అనుభవం.
- **వయస్సు:** నవంబర్ 8 నాటికి 35 ఏండ్లు మించరాదు.
- **ఎంపిక విధానం:** ఆబ్జెక్టివ్ టెస్ట్, డిస్క్రిప్టివ్ టెస్ట్ ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 8
- **వెబ్‌సైట్:** https://www.cochinshipyard.com

epaper.ntnews.com



అప్పుడే చలి మొదలైంది. మధ్యాహ్నం పూట ఎండ చుర్రు మనిపిస్తున్నా.. సాయంత్రం నుంచి వేకువజాము వరకు పొగమంచు కమ్ముకుంటున్నది. జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాంపూర్ శివారులో ఎస్సారెస్పీ పునర్జీవ పథకంలో భాగంగా నిర్మించిన పంప్‌హౌస్‌ను శనివారం వేకువజామున దట్టంగా పొగ మంచు కమ్మేసిన దృశ్యాన్ని నమస్తే 'క్లిక్'మనిపించింది.
-మల్యాల

## టీవీ మీదపడి బాలిక మృతి

నల్లగొండ జిల్లాలో ఘటన



**మాల్:** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం తీదేడులో శనివారం ఉదయం టీవీ మీదపడి మూడేండ్ల బాలిక మృతిచెందింది. తీదేడు (వెంకటంపేట) గ్రామానికి చెందిన మర్ల శ్రీరాములు, సైదమ్మకు ముగ్గురు ఆడపిల్లలు. మూడో కూతురు గౌతమి ఆడుకుంటూ వెళ్లి కేబుల్ వైరును లాగడంతో స్టాండ్ జరిగి టీవీ మీదపడింది. టీవీకి మంచానికి మధ్యలో గౌతమి ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడింది. ఆరుబయట ఉన్న కుటుంబసభ్యులు వచ్చేలోగా ప్రాణాలు కోల్పోయింది.



## నేటినుంచి సహస్ర చండీయాగం

**కల్లూరు:** ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని నారాయణపురంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేపడుతున్న సహస్ర చండీయాగానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం నుంచి ఐదురోజులపాటు జరుగనున్న ఈ యాగంలో దేశంలోని వివిధ రాష్ర్టాల నుంచి పీఠాధిపతులు, 200 మంది ఋత్వికులు పాల్గొననున్నారు. ఈ నెల 16న త్రిదండి చినజీయర్‌స్వామి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే సహస్ర కుంకుమార్చనలో మహిళలు పెద్దఎత్తున పాల్గొననున్నారు. ఇందుకోసం మాజీ ఎంపీ పొంగులేటి శనివారం ఏర్పాట్లను పరిశీలించారు.





మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి యాదవ్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య (ఇన్‌సెట్‌లో) రామ్మూర్తి యాదవ్ ఫైల్

## మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తియాదవ్ కన్నుమూత

- మంత్రి జగదీశ్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తాసహా పలువురి నివాళి

**త్రిపురారం:** నాగార్జునసాగర్ (చలకుర్తి) మాజీ ఎమ్మెల్యే, టీఆర్‌ఎస్ నేత గుండెబోయిన రామ్మూర్తియాదవ్ (72) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నిమ్స్ దవాఖానలో చికిత్సపొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. భౌతికకాయాన్ని ఆయన స్వస్థలమైన నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం పెద్దదేవులపల్లికి తీసుకురాగా.. పెద్దఎత్తున రాజకీయ ప్రముఖులు తరలివచ్చి నివాళులర్పించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. 1994-99 మధ్య చలకుర్తి ఎమ్మెల్యేగా రామ్మూర్తియాదవ్ పనిచేశారు. 1947 అక్టోబర్ 26న జన్మించిన ఆయనకు ఇద్దరు కుమారులు, ఆరుగురు కూతుళ్లు. 1994 అసెంబ్లీ ఎన్నికల్లో రామ్మూర్తియాదవ్ టీడీపీ నుంచి బరిలోకి దిగి జానారెడ్డిపై గెలుపొందారు. 2014లో కేసీఆర్ నేతృత్వంలో టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌కు రామ్మూర్తియాదవ్ స్వయాన మేనమామ.

**ప్రముఖుల నివాళి**

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీలు బడుగుల, బండా, వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే నోముల, జెడ్పీచైర్మ న్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి తదితరులు పెద్దదేవులపల్లిలో రామ్మూర్తియాదవ్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

## నవంబర్ 15 నాటికి

# యాదాద్రి ప్రధానాలయం పూర్తి

సీఎంవో ప్రత్యేక కార్యదర్శి పీ భూపాల్‌రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** యాదాద్రి ప్రధానాలయ పనులను నవంబర్ 15 వరకు పూర్తి చేస్తామని సీఎంవో ప్రత్యేక కార్యదర్శి పీ భూపాల్‌రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు తెలిపారు. శనివారం వారు ఆలయ విస్తరణ పనులను పరిశీలించారు. స్వామివారి ప్రధానాలయంతోపాటు ఆధారశిల నుంచి మహానాసి వరకు కృష్ణ శిలతో తయారు చేస్తున్న ఆలయ రాజగోపురాలు, గర్భగుడి, త్రితల రాజగోపురం (ప్రవేశ మార్గం), పడమర దిశలో ఐదంతస్తుల గోపురం (బయటకు వెళ్లేందుకు), రెండో ప్రాకారానికి పశ్చిమాన ఏడంతస్తుల మహా రాజగోపురం, తూర్పు, ఉత్తర, దక్షిణ దిశల్లో ఐదంతస్తుల రాజగోపురాలను వీక్షించారు. వీటితోపాటు స్వయంభూగా కొలువై ఉన్న గర్భగుడిపై 42 అడుగుల ఎత్తున దివ్య విమానానికి జరిగిన పనులు, గోపురాల నిర్మాణ తీరుతెన్నులు, గోపురాలపై శిల్పకారులు ఆవిష్కరించిన ద్రవిడ, పల్లవ, చోళ, విజయనగరం, కాకతీయుల చిత్ర సంపదను పరిశీలించారు. అనంతరం వైటీడీఏ అధికారులు, ఇంజినీర్లు, స్థపతులు, ఉప స్థపతులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పీ భూపాల్‌రెడ్డి, కిషన్‌రావు మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవ మండపంతో కలిపి 4.35 ఎకరాల్లో నిర్మాణమవుతున్న ప్రధానాలయ పనులు 90 శాతం వరకు పూర్తయినట్టు తెలిపారు. గర్భాలయానికి జరుగుతున్న ఆర్నమెంటల్ పనులతో కలిపి నవంబర్ 15 వరకు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఎన్సీలు గణపతిరెడ్డి, రవీందర్‌రావు, కలెక్టర్ అనితారామచంద్రన్, ఆలయ ఈవో ఎన్ గీత, ఆర్కిటెక్టు ఆనందసాయి, ప్రధాన స్థపతి డాక్టర్ ఆనందాచార్యుల వేలు తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రిలో ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సీఎంవో ప్రత్యేక కార్యదర్శి భూపాల్‌రెడ్డి. చిత్రంలో కలెక్టర్ అనితా రామచంద్రన్



వర్నిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

## వరి సాగులో వర్ని రైతులు రాష్ర్టానికే ఆదర్శం

- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి
- రాష్ట్రంలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వర్ని:** వరి సాగులో నిజామాబాద్ జిల్లా వర్ని రైతులు రాష్ర్టానికే ఆదర్శమని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. వానకాలం(ఖరీఫ్) సీజన్‌కు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని వర్ని మండల కేంద్రంలో ఏర్పాటుచేయగా శనివారం స్పీకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నారు మడుల తయారీ, నాట్లు వేయడం, వరికోతల్లో వర్ని రైతులు రాష్ర్టానికి ఆదర్శంగా నిలిచారని అభినందించారు.

## 14 నుంచి జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ పర్యటన

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ మన్హర్ వల్జిభాయ్ జాలా నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈ నెల 14, 15, 16 తేదీల్లో హైదరాబాద్‌లో పర్యటించనున్నది. 14న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని ప్రభుత్వ అతిథిగృహంలో తెలంగాణ షెడ్యూల్ కులాల ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ, తెలంగాణ గ్రామీణబ్యాంకు, లీడ్ బ్యాంకు, ఎన్‌ఎస్‌కేఎఫ్‌డీసీ అధికారులతో కమిషన్ చైర్మన్ వల్జిభాయ్ జాలా, సభ్యులు జగదీశ్ హీరామణి, కమిషన్ కార్యదర్శి నారాయణదాస్, కన్సల్టెంట్లు పూరన్‌సింగ్, మహేంద్రప్రసాద్ సమీక్షించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు జీహెచ్‌ఎంసీ ప్రధానకార్యాలయంలో సఫాయి కర్మచారి ఉద్యోగ సంక్షేమ సంఘాలు, షెడ్యూల్ కులాలకు చెందిన మాజీ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చిస్తారు. మధ్యాహ్నం 3.30 గంటలకు జీహెచ్‌ఎంసీ కమిషనర్, ఇతర అధికారులు, నగర పోలీస్ కమిషనర్లు, జలమండలి మేనేజింగ్ డైరెక్టర్, జీహెచ్‌ఎంసీ పరిధిలోని జిల్లాల కలెక్టర్లతో సమావేశమవుతారు. 15న ఉదయం 9.30 గంటలకు స్వచ్ఛభారత్‌లో పాల్గొననున్నారు. 10.30 గంటలకు సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహించే వైద్యశిబిరం, వివిధ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమంలో బృందం సభ్యులు పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సఫాయి కర్మచారి ఉద్యోగసంఘాలు, ఎస్సీ వర్గాలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులతో ప్రభుత్వఅతిథిగృహంలో సమావేశమవుతారు. 3.30 గంటలకు మాన్యువల్ స్కావెంజింగ్ నిషేధం, పునరావాసచట్టం 2013 అమలుపై సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో చర్చిస్తారు. 16న శానిటేషన్, సీవరేజ్ పనులు, సెప్టిక్ ట్యాంక్ నిర్వహణపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం విజయవాడకు వెళ్లనున్నారు.

## కశ్మీర్‌లో సెల్‌ఫోన్ సేవలు

- రేపటినుంచి 40 లక్షల పోస్ట్‌పెయిడ్ కనెక్షన్ల పునరుద్ధరణ
- మీడియాకు వెల్లడించిన రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి
- ఒక్కొక్కటిగా తొలగిపోతున్న ఆంక్షలు

**శ్రీనగర్, అక్టోబర్ 12:** ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్‌లో 69 రోజులుగా కొనసాగుతున్న ఆంక్షలు ఒక్కొక్కటిగా తొలగిపోతున్నాయి. మళ్లీ సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి కశ్మీర్‌లోని దాదాపు 40 లక్షల పోస్ట్‌పెయిడ్ మొబైల్ సేవలను పునరుద్ధరించనున్నట్టు అధికారయంత్రాంగం ప్రకటించింది. జమ్ముకశ్మీర్ ప్రత్యేక కార్యదర్శి, అధికార ప్రతినిధి రోహిత్ కన్సల్ శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని పోస్ట్‌పెయిడ్ మొబైల్ సేవలను శనివారమే పునరుద్ధరించాలని భావించినప్పటికీ, చివరి నిమిషంలో తలెత్తిన సాంకేతిక కారణాల వల్ల వీలుకాలేదని చెప్పారు. సోమవారం మధ్యాహ్నం నుంచి ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. కశ్మీర్‌లోని పది జిల్లాల్లో ఈ నిర్ణయం అమలవుతుందని తెలిపారు. ఇంటర్నెట్ సేవలను పొందేందుకు వినియోగదారులు ఇంకొంతకాలం వేచిఉండక తప్పదని స్పష్టంచేశారు. రెండ్రోజుల కిందటే పర్యాటకులను సైతం అనుమతించిన యంత్రాంగం.. ఇప్పటికే విద్యాసంస్థలను పునఃప్రారంభించింది. పోస్ట్‌పెయిడ్ మొబైల్ సేవల పునరుద్ధరణతో రాష్ర్టానికి వచ్చే పర్యాటకులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, విద్యార్థులు పాఠశాలకు వెళ్లాక కూడా ఫోన్‌ల నుంచి తల్లిదండ్రులతో మాట్లాడొచ్చని, వ్యాపారులు తమ కార్యకలాపాలను కొనసాగించుకోవచ్చని కన్సల్ పేర్కొన్నారు. శాంతిని నెలకొల్పేందుకు సహకరించిన రాష్ట్ర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 99 శాతం ప్రాంతాల్లో ఎలాంటి ఆంక్షల్లేవని వివరించారు. గతంలో కంటే ఎక్కువగా రెండునెలల నుంచి సరిహద్దుల్లో ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతూ భయానక పరిస్థితులను నెలకొల్పేందుకు కుట్రలు పన్నారని కన్సల్ అన్నారు. కశ్మీర్‌లోయలోని 50 వేల ల్యాండ్‌లైన్ ఫోన్ సేవలను ఇప్పటికే పునరుద్ధరించిన విషయం తెలిసిందే.

# చరిత్రను వెలికితీయాలి

చరిత్రకెక్కని సమరం పుస్తకావిష్కరణలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దేశంలో తొలి స్వాతంత్ర్య పోరాటాల కంటే ముందే తెలంగాణ నేల నుంచి బ్రిటిష్‌వారిని తరిమికొట్టే ఎన్నో పోరాటాలు జరిగాయని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. చరిత్ర పుటలకెక్కని వీర పోరాటాలను వెలికితీసి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరమున్నదని చరిత్రకారులకు, రచయితలకు సూచించారు. కట్టా శ్రీనివాస్‌రావు రచించిన, బీసీ కమిషన్ సభ్యుడు జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువడిన 'చరిత్రకెక్కని సమరం' (తలవంచని నాగులవంచ) అనే పుస్తకాన్ని వినోద్‌కుమార్ శనివారం హైదరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఖమ్మం జిల్లాలోని నాగులవంచ గ్రామంలో 1687 అక్టోబర్‌లో అక్రమంగా వ్యాపార స్థావరాన్ని ఏర్పాటుచేసిన డచ్ వ్యాపారస్థులను స్థానిక ప్రజలు తమ వీరోచిత పోరాటంతో తరిమికొట్టారని చెప్పారు. విదేశీశక్తుల ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ వలసవాద దోపిడీకి ఎదురునిలిచి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉన్నదని తెలిపారు. వందల ఏండ్ల కిందటే విదేశీ దుష్ట శక్తులను తరిమికొట్టిన విప్లవాత్మక సమరఘట్టాలు తెలంగాణ నేలపై చోటుచేసుకున్నాయని వివరించారు. ఎన్నో కీలక స్వాతంత్ర్య సమర ఘట్టాలు తెలంగాణలో చోటుచేసుకున్నా దురదృష్టవశాత్తు ఆ వీరపోరాటాలు చరిత్రకెక్కలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మరుగునపడిన వీరగాథలను వెలికితీసి చరిత్రను భవిష్యత్‌తరాలకు అందించాల్సిన బాధ్యత రచయితలు, చరిత్రకారులపై ఉన్నదని అన్నారు. నాగులవంచ ప్రజల వీరపోరాటాన్ని పుస్తకరూపంలో వెలికితెచ్చినవారిని వినోద్‌కుమార్ అభినందించారు. బీసీ కమిషన్ సభ్యుడు గౌరీశంకర్ మాట్లాడుతూ.. తొలి స్వాతంత్ర్య పోరు ఘట్టాల్లో సగర్వంగా లిఖించదగ్గ మహోజ్వల పోరుఘట్టం నాగులవంచలో జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు ఆంజనేయ గౌడ్, రామానంద తీర్థ సంస్థల డైరెక్టర్ నారా కిశోర్‌రెడ్డి పాల్గొన్నారు.



హైదరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో 'చరిత్రకెక్కని సమరం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, బీసీ కమిషన్ సభ్యుడు జూలూరు గౌరీశంకర్

## లంచంగా బంగారు నెక్లెస్

దీపావళి గిఫ్ట్ తీసుకొంటూ ఏసీబీకి చిక్కిన హైదరాబాద్ ఇంచార్జి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

దీపావళి పండుగకు బంగారు నెక్లెస్ కావాలని అడిగి మరీ చేయించుకొని బాధితుడి నుంచి తీసుకొంటుండగా హైదరాబాద్ ఇంచార్జి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బొమ్మిశెట్టి లక్ష్మి శనివారం ఏసీబీకి చిక్కారు. మాదాపూర్‌లోని సూర్యా అపార్ట్‌మెంట్‌లో రూ.1.10 లక్షల విలువైన బంగారు నెక్లెస్ తీసుకొంటుండగా ఏసీబీ అధికారులకు దొరికారు. బోయినపల్లికి చెందిన జనని వాలంటరీ బ్లడ్ బ్యాంక్‌పై డ్రగ్ కంట్రోల్ అధికారులను తనిఖీ నివేదిక పంపకుండా ఉండేందుకు ఆ సంస్థ సీఈవో లింగంపల్లి లక్ష్మిరెడ్డిని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బొమ్మిశెట్టి లక్ష్మి లంచం డిమాండ్ చేశారు. తొలివిడుతగా ఈ నెల 5వ తేదీన రూ.50వేలు నగదు తీసుకొన్నది. దీపావళి గిఫ్ట్‌గా బంగారు నెక్లెస్ కావాలంటూ అడిగారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ లంచం డిమాండ్ చేసిన సమాచారం అందడంతో మాటువేసిన ఏసీబీ అధికారులు శనివారం నెక్లెస్ తీసుకొంటుండగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మిని అరెస్టు చేసి ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపర్చారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు.



బంగారు నెక్లెస్ తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బొమ్మిశెట్టి లక్ష్మి

# కర్ణాటకలో 100 కోట్ల మెడికల్ స్కాం!

- కన్వీనర్ కోటా సీట్లు.. మేనేజ్‌మెంట్ సీట్లుగా మార్పు
- అర్హత సాధించిన పూర్వ విద్యార్థులతో పని పూర్తి
- ఒక్కో సీటుకు రూ. 65 లక్షల చొప్పున వసూలు
- మాజీ డిప్యూటీ సీఎం జీ పరమేశ్వర, మాజీ ఎంపీ జాలప్ప కాలేజీల్లో వెలుగుచూసిన కుంభకోణం

**బెంగళూరు, అక్టోబర్ 12:** కర్ణాటకలో రూ. 100 కోట్ల మెడికల్ స్కాం(వైద్యవిద్య ప్రవేశాల కుంభకోణం) వెలుగుచూసింది. ఒక్కో సీటుకు రూ. 60 లక్షలు చొప్పున వసూలు చేస్తూ అక్రమంగా సీట్లను అమ్ముకున్న పలు కాలేజీల గుట్టును ఆదాయపు పన్ను(ఐటీ)శాఖ అధికారులు రట్టు చేశారు. ఈ కుంభకోణంలో పలువురు విద్యార్థులు, ఏజెంట్లు, బ్రోకర్లు ఉన్నట్టు ఐటీ శాఖ వర్గాలు తెలిపాయి. మెడికల్ కాలేజీ ప్రవేశాల్లో అక్రమాలు జరిగాయన్న నిఘా వర్గాల నివేదికలను ఆధారంగా చేసుకొని ఐటీ శాఖ అధికారులు కర్ణాటక, రాజస్థాన్‌లోని 32 ప్రాంతాల్లో బుధవారం సోదాలు నిర్వహించారు. వీటిలో భాగంగా కర్ణాటక మాజీ ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత జి పరమేశ్వరకు చెందిన శ్రీ సిద్ధార్థ మెడికల్ కాలేజీ, శ్రీ సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్‌తో పాటు మరో కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ ఆర్‌ఎల్ జాలప్పకు చెందిన శ్రీ దేవరాజ్ ఉర్స్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, ఆర్‌ఎల్ జాలప్ప దవాఖాన అండ్ రీసెర్చ్ సెంటర్‌పై కూడా దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో ఆయా కాలేజీల్లో అక్రమంగా ప్రవేశాలు జరిగినట్టు గుర్తించామని ఐటీ శాఖ వర్గాలు తెలిపాయి. 'ఎంసీసీ(మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ) మెరిట్ ప్రాతిపదికన కేటాయించిన సీట్లు నిబంధనలకు విరుద్ధంగా మేనేజ్ మెంట్ కోటా(ఇనిస్టిట్యూషనల్ కోటా)కిందకు మారాయి. దీని కోసం డ్రాపవుట్ వ్యవస్థను ఉపయోగించారు' అని ఐటీ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఐటీ సోదాల్లో పాల్గొన్న ఓ సీనియర్ అధికారి స్కాం జరిగిన తీరును ఓ జాతీయ వార్తా ఛానల్‌కు వివరించారు. 'ప్రభుత్వం ఆమోదించిన కాలేజీల్లో ఎంబీబీఎస్, దంత వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్)ను ప్రభుత్వం నిర్వహిస్తుంది. అయితే, అప్పటికే నీట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించి వేరే కళాశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు(డబ్బులకు ఆశ పడి వాళ్లు ఈ పని చేశారు) ఈ స్కాంలో భాగంగా మళ్లీ నీట్ పరీక్షను రాస్తారు. నీట్‌లో తిరిగి అర్హతను సాధించి ఈ కాలేజీల్లో (స్కాం వెలుగు చూసిన కాలేజీల్లో) ప్రవేశం పొందుతారు. కౌన్సిలింగ్ ముగిసే వరకు సీట్లను బ్లాక్(నిలిపి వేయడం) చేయడానికే వాళ్లు ఈ అడ్మిషన్స్ తీసుకొని.. ఆ తర్వాత తమ సీట్లను రద్దు చేసుకుంటారు. దీంతో కన్వీనర్ కోటా కింద ఉన్న సదరు సీట్లు ఆఖరి నిమిషంలో మేనేజ్ మెంట్ కోటా సీట్లుగా మారుతాయి. అప్పుడు సదరు కాలేజీలు తమకు ఇష్టం వచ్చినట్టు ఆయా సీట్లను అమ్ముకుంటాయి. ఇలా ఒక్కో సీటుకు రూ. 50 లక్షల నుంచి రూ. 65 లక్షల చొప్పున ఆయా కాలేజీ యాజమాన్యాలు వసూలు చేస్తాయి. స్కాంకు సంబంధించిన కొన్ని డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నాం. వీటి ఆధారంగా తయారు చేసిన నివేదికను సీబీడీటీ(సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్), ఆ తర్వాత సీబీఐ వంటి ఏజెన్సీలకు తదుపరి దర్యాప్తు కోసం పంపుతాం' అని ఆ అధికారి తెలియజేశారు. సీట్లను అమ్మే ప్రక్రియను ఏజెంట్లు, లావాదేవీలను బ్రోకర్లు చూసేవారని ఐటీ శాఖ పేర్కొంది. స్కాం జరిగిన తీరును వివరిస్తూ సీట్ల మార్పిడిలో సాయపడిన పలువురు విద్యార్థులు తమ వాంగ్మూలాలను కూడా ఇచ్చారని తెలిపింది. దాదాపు 185 సీట్ల కోసం రూ. 100 కోట్లకు పైగా(ఒక్కో సీటుకు రూ. 50 లక్షల నుంచి రూ. 65 లక్షలు) డొనేషన్‌ల రూపంలో వసూలు చేశారని ఐటీ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.




### పరమేశ్వర పీఏ ఆత్మహత్య

కర్ణాటక మాజీ డిప్యూటీ సీఎం జీ పరమేశ్వరకు నమ్మకస్థుడైన అనుచరుడు, ఆయన పీఏ రమేశ్ శనివారం బెంగళూరులో ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మైదానం సమీపంలోని ఓ చెట్టుకు శనివారం ఉదయం ఆయన ఉరేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పరమేశ్వర స్పందిస్తూ రమేశ్ చాలా మంచి వ్యక్తి అని, ఐటీ శాఖ సోదాల గురించి చింతించాల్సిన అవసరం లేదని రమేశ్‌తో చెప్పానని, అయితే, అతను ఇంత పని చేస్తాడని అనుకోలేదని అన్నారు. మెడికల్ కళాశాల సీట్ల విషయంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలతో ఐటీ శాఖ పరమేశ్వర, ఆయన బంధువుల ఇంట్లో సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే.



## సెయింట్ మరియం థ్రెసియా!

వాటికన్‌లో నేడు ప్రకటించనున్న పోప్ ఫ్రాన్సిస్

**కొచ్చి:** కేరళకు చెందిన ప్రఖ్యాత క్రిస్టియన్ సన్యాసిని మరియం థ్రెసియాను సెయింట్‌గా ఆదివారం ప్రకటించనున్నారు. వాటికన్ నగరంలో నిర్వహించనున్న ఒక కార్యక్రమంలో పోప్ ఫ్రాన్సిస్ ఈ ప్రకటన చేయనున్నారు. మరియంతోపాటు ఇంగ్లండ్‌కు చెందిన కార్డినల్ జాన్ హెన్రీ న్యూమన్, స్విట్జర్లాండ్‌కు చెందిన మార్గరైట్ బేస్, బ్రెజిల్‌కు చెందిన సిస్టర్ డుల్స్ లోప్స్, ఇటాలీకి చెందిన సిస్టర్ గియుసెప్పినా వన్నినికి కూడా సెయింట్‌హుడ్‌ను పోప్ ప్రకటించనున్నారు. పుతెన్‌చిరాలో 1876 ఏప్రిల్ 26న జన్మించిన మరియం.. 50 ఏండ్ల వయసులో 1926 జూన్ 8వ తేదీన కన్నుమూశారు. మరియం పూర్తిపేరు మరియం థ్రెసియా చిరమెల్ మంకిడియాన్. మన దేశంలో మదర్ థెరెసా తర్వాత సెయింట్‌హుడ్ పొందిన రెండో వ్యక్తిగా మరియం నిలువనున్నారు.

## ప్రమాదవశాత్తు బావిలోపడి ఇంటర్ విద్యార్థిని మృతి

**నార్నూర్:** నీళ్లు తాగేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి ఇంటర్ విద్యార్థిని మృతి చెందింది. ఈ ఘటన శనివారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం రాజుల్‌గూడ గ్రామంలో చోటుచేసుకున్నది. రాజుల్‌గూడకు చెందిన జాదవ్ గణేశ్-లలిత దంపతుల కుమార్తె పల్లవి(17) నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి తమ పొలంలో పత్తి ఏరేందుకు వెళ్లింది. దాహార్తిని తీర్చుకునేందుకు పొలంలో ఉన్న బావి వద్దకు వెళ్లగా.. ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడిపోయింది. పల్లవి కేకలు వేయడంతో తల్లిదండ్రులతోపాటు చుట్టుపక్కల వారు సంఘటన స్థలానికి చేరుకునేలోపు నీటిలో మునిగిపోయి ప్రాణాలు వదిలింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉట్నూర్ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

## శ్రీనగర్‌లో గ్రెనేడ్ దాడి

**శ్రీనగర్, అక్టోబర్ 12:** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. శనివారం శ్రీనగర్‌లో గ్రెనేడ్ దాడికి పాల్పడ్డారు. లాల్‌చౌక్ సమీపంలో హరిసింగ్ రోడ్డులోని మార్కెట్ వద్ద ఈ పేలుడు జరిగినట్టు పోలీస్ అధికారులు తెలిపారు. ఘటనలో ఏడుగురు పౌరులు గాయపడ్డారని, వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నదని, క్షతగాత్రులను దవాఖానకు తరలించామన్నారు. జమ్ముకశ్మీర్ పోలీస్, సీఆర్పీఎఫ్ జవాన్లు ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్టు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 5న రద్దు చేయడంతోపాటు ఆ రాష్ర్టాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన సంగతి తెలిసిందే. నాటినుంచి భద్రతా బలగాలను భారీగా మోహరించినప్పటికీ ఉగ్రవాదులు గ్రెనేడ్ దాడులకు పాల్పడుతున్నారు.

IV.
నమస్తే తెలంగాణ
చిత్రం
[ కరీంనగర్ ]
ఆదివారం 13 అక్టోబర్ 2019

# మోస్ట్ వాంటెడ్ 'రాధే'


సల్మాన్‌ఖాన్


ప్రభుదేవా

దర్శకుడిగా హిందీ చిత్రసీమలో తనదైన ముద్రవేశారు ప్రభుదేవా. స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌ను తెరకెక్కించడంలో సిద్ధహస్తుడిగా పేరు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఆయన సల్మాన్‌ఖాన్‌తో 'దబాంగ్-3' చిత్రాన్ని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'వాంటెడ్' (తెలుగు 'పోకిరి' రీమేక్) బాలీవుడ్‌లో పెద్ద విజయాన్ని సాధించింది. తాజా చిత్రం 'దబాంగ్-3' డిసెంబర్‌లో విడుదలకు సిద్ధమవుతున్నది. ఇదిలావుండగా సల్మాన్-ప్రభుదేవా కాంబినేషన్‌లో మరో సినిమాకు సన్నాహాలు జరుగుతున్నాయి. 'రాధే'(ఇండియాస్ మోస్ట్‌వాంటెడ్ కాప్) పేరుతో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. సొహైల్‌ఖాన్ నిర్మాత. నవంబర్ 4న లాంఛనంగా ప్రారంభంకానుంది. కొరియన్ చిత్రం 'ది అవుట్‌లాస్' ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారని తెలిసింది. అండర్‌వరల్డ్ మాఫియా అంతుచూసే పోలీస్ అధికారి ఇతివృత్తంతో యాక్షన్ ప్రధానంగా ఈ చిత్రానికి సన్నాహాలు చేస్తున్నారు.

# మీసం మెలేసే పొగరు


నిక్కీ తంబోలి, శ్రీవిష్ణు

'మనుషులకు ఎన్నో వ్యసనాలుంటాయి. అతనికి శత్రువు కూడా ఓ వ్యసనమే. ప్రత్యర్థుల కుట్రలను ఛేదించడానికి ఆ యువకుడు ఎలాంటి ఎత్తుగడలు వేశాడు? ఈ క్రమంలో ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి?' అనే ఆసక్తికర అంశాల సమాహారమే మా చిత్ర ఇతివృత్తం' అంటున్నారు ఎల్. కృష్ణవిజయ్. ఆయన దర్శకత్వంలో శ్రీవిష్ణు కథానాయకుడిగా రూపొందించిన చిత్రం 'తిప్పరా మీసం'. నిక్కీ తంబోలి కథానాయిక. నవంబర్ 8న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమా ఉభయ తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులను ఏషియన్ ఫిల్మ్స్ సునీల్‌నారంగ్ సొంతం చేసుకున్నారు. నిర్మాతలు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'ఇటీవల విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. శ్రీవిష్ణు పాత్ర చిత్రణ గత చిత్రాలకు భిన్నంగా శక్తివంతంగా సాగుతుంది. ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినందిస్తుంది. టైటిల్‌కు తగినట్లుగానే రొమాంచితమైన యాక్షన్ ఘట్టాలతో ఆకట్టుకుంటుంది' అని తెలిపారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సిద్, సంగీతం: సురేష్ బొబ్బిలి, నిర్మాణ సంస్థలు: రిజ్వాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్, కృష్ణ విజయ్ ఎల్ ప్రొడక్షన్స్, శ్రీఓం సినిమా.

# వినోదాల ఊల్లాల ఊల్లాల


గురురాజ్, నటరాజ్, వెంకటేష్, సత్యప్రకాష్

నటరాజ్, నూరిన్, అంకిత నాయకానాయికలుగా నటిస్తున్న చిత్రం 'ఊల్లాల ఊల్లాల'. సత్యప్రకాష్ దర్శకుడు. ఏ.గురురాజ్ నిర్మాత. ఈ చిత్ర మోషన్ పోస్టర్‌ను శనివారం హైదరాబాద్‌లో సీనియర్ హీరో వెంకటేష్ ఆవిష్కరించారు. నిర్మాత చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'నవ్యమైన కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందించాం. మిస్ కేరళ నూరిన్, మిస్ బెంగళూరు అంకిత నాయికలుగా నటిస్తున్నారు. ఆద్యంతం హాస్యప్రధానంగా ఆకట్టుకునే చిత్రమిది. నవంబర్‌లో విడుదలకు సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు. 'మా అబ్బాయి నటరాజ్ ఈచిత్రం ద్వారా కథానాయకుడిగా పరిచయమవుతున్నాడు. యువతరం చేసే హంగామాకు అందమైన దృశ్యరూపంలా అలరిస్తుంది' అని దర్శకుడు సత్యప్రకాష్ తెలిపారు. ఈ సినిమా టీజర్‌ను చిరంజీవిగారు అభినందించారని ప్రతాని రామకష్ణగౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# హృదయాన్ని కదిలిస్తుంది


కోటేశ్వరరావు

అనురాగ్ కొణిదెన కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'మళ్లీ మళ్లీ చూశా'. హేమంత్ కార్తీక్ దర్శకుడు. శ్వేత అవస్థి, కైరవి తక్కర్ కథానాయికలు. ఈ నెల 18న విడుదలకానుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత కె.కోటేశ్వరరావు పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'ఈ సినిమా ద్వారా మా అబ్బాయిని హీరోగా పరిచయం చేస్తున్నా. యువతరం మెచ్చే వైవిధ్యమైన కథ ఇది. ఓ విద్యార్థి జీవితానికి దర్పణంలా ఉంటుంది. తనకు దొరికిన ఓ డైరీ సహాయంతో అమ్మాయి ప్రేమను ఎలా గెలుచుకున్నాడు? ఈ క్రమంలో అతను ఎలాంటి సమస్యల్ని ఎదుర్కొన్నాడు? అనే అంశాల చుట్టూ దర్శకుడు ఆసక్తికరంగా కథను అల్లుకున్నాడు. హృదయాన్ని కదిలించే భావోద్వేగాలుంటాయి. యువతతో పాటు కుటుంబ ప్రేక్షకుల్ని కూడా మెప్పిస్తుంది. శ్రవణ్ భరద్వాజ్ సంగీతం, ఎలేంద్ర మహావీర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రధానాకర్షణగా నిలుస్తాయి. మా సంస్థలో వరుసగా సినిమాలు నిర్మించే ఆలోచనలో ఉన్నాం' అన్నారు.

**'రాజుగారి గది-3' చిత్రం ఆద్యంతం వినోదప్రధానంగా అలరిస్తుంది. నా పాత్ర చిత్రణ కొత్త పంథాలో ఉంటుంది. ఏ తరహా ఇతివృత్తాన్ని ఎంచుకున్నా ప్రేక్షకుల్ని ఎంటర్‌టైన్ చేయడమే నా లక్ష్యం' అన్నారు అశ్విన్‌బాబు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'రాజుగారి గది-3'. ఓంకార్ దర్శకుడు. ఈ నెల 18న ప్రేక్షకులముందుకురానుంది. ఈ సందర్భంగా అశ్విన్‌బాబు పాత్రికేయులతో ముచ్చటించారు.**

# మాస్ ఇమేజ్‌ను తీసుకొస్తుంది!


అశ్విన్‌బాబు

'రాజుగారి గది-2' సినిమాకు నాగార్జున, సమంత వంటి పెద్దస్టార్స్ ఇమేజ్ తోడయింది. నేను ఆ సినిమాలో భాగం కావడం అదృష్టంగా భావించాను. అయితే పార్ట్-2లో ఎంటర్‌టైన్‌మెంట్ తగ్గిందని అన్నారు. ప్రస్తుతం ప్రేక్షకులు ఏ సినిమాలో అయినా వినోదాన్ని కోరుకుంటున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని సంపూర్ణ హాస్యభరితంగా 'రాజుగారి గది-2' చిత్రాన్ని తీర్చిదిద్దాం. ఇందులో కామెడీతో పాటు హారర్ అంశాలుంటాయి. రెండోభాగంలో స్టార్స్ ఉన్నారు కాబట్టి అంచనాలు ఎక్కువగా ఉండేవి. ఇప్పుడు మూడోభాగం విషయంలో పూర్తిగా కథపై విశ్వాసంతో ప్రేక్షకులముందుకొస్తున్నాం. భయంగొలిపే సన్నివేశాలు కూడా ప్రేక్షకులకు నవ్వుల్ని పంచుతాయి. ఈ సినిమాలో నేను మాస్ పాత్రలో కనిపిస్తాను. కెరీర్‌లో తొలిసారి పూర్తిస్థాయి మాస్ క్యారెక్టర్ చేయడం సవాలుగా తీసుకున్నా. ఈ సినిమా నాకు మాస్ ఇమేజ్‌ను తీసుకొస్తుందని నమ్ముతున్నాను.

**ఎలాంటి సందేశాలు ఉండవు..**

తొలి రెండు భాగాల్లో సందేశం ఉంటుంది. కానీ ఈ సినిమాలో ఎలాంటి సందేశాల్ని ఇవ్వలేదు. రెండున్నర గంటల పాటు కడుపుబ్బా నవ్విస్తుంది. తొలిభాగంలో మెడికల్ మాఫియా, రెండో భాగంలో మహిళల మధ్య ఇగో సమస్యల్ని చూపించాం. మూడోభాగంలో మాత్రం పూర్తిగా వినోదం మీదనే దృష్టిపెట్టాం. తొలుత ఈ సినిమాలో తమన్నాను కథానాయికగా తీసుకున్నాం. డేట్స్ సర్దుబాటు కాని కారణంగా ఆమె సినిమా నుంచి తప్పుకుంది. దాంతో అవికాగోర్‌ను నాయికగా తీసుకున్నాం. చాలా రోజుల తర్వాత ఆమె తెలుగులో రీఎంట్రీ ఇస్తూ అభినయప్రధాన పాత్రలో నటించింది.

**నిర్మాత కష్టాలు తెలుసు..**

సినిమాలో నాది మాస్ పాత్ర కాబట్టి క్యారక్టరైజేషన్ విషయంలో చిరంజీవి, రవితేజ వంటి హీరోల్ని ఫాలో అయ్యాను. ప్రొడక్షన్ వ్యవహారాలు చూసుకున్నాను కాబట్టి నాకు నిర్మాతల కష్టాలపై పూర్తి అవగాహన ఉంది. ప్రస్తుతం కొన్ని సబ్జెక్ట్స్ వింటున్నాను. 'గోదా' అనే మళయాల చిత్రం రీమేక్ కథ విన్నాను. కుస్తీ నేపథ్యంలో నడిచే ఆ కథ బాగా నచ్చింది. ఈ సినిమాపై త్వరలో నిర్ణయం తీసుకుంటా. వినోదం మిస్ కాకుండా సినిమాలు చేయాలన్నదే నటుడిగా నేను నమ్మే సిద్ధాంతం.










